కిషన్‌చందర్ రచనలు-1
రూ॥ 200/-
పేజీలు: 220
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★

సంపుటి 08, సంచిక: 220 | గురువారం | 10-07-2025 | మహబూబ్‌నగర్
Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar
పేజీలు: 12+8 | వెల రూ. 5.00

కుప్పకూలిన బ్రిడ్జి



05



గోవాలోని ఆజాద్ మైదాన్‌లో అంగన్‌వాడీల నిరసన

# సార్వత్రిక సమ్మె సక్సెస్

## మోదీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గర్జించిన కార్మికలోకం

● నో టు ఫోర్ లేబర్ కోడ్స్, స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు, ఖాళీ పోస్టుల భర్తీ, ఒపిఎస్ పునరుద్ధరణ చేయాలంటూ నినదించిన శ్రామికులు, రైతులు ● పలు రాష్ట్రాల్లో బంద్, రైల్ రోకో, రాస్తా రోకో, ఆర్‌టిసి, ఆటో, ట్యాక్సీల సమ్మెతో అనేక చోట్ల స్తంభించిన ప్రజా రవాణా ● బ్యాంకింగ్ రంగంపై తీవ్ర ప్రభావం ● నిలిచిన రూ.20లక్షల కోట్ల చెక్కుల క్లియరెన్స్ ● ఢిల్లీ జంతర్‌మంతర్ సభలో ప్రసంగించిన కార్మిక సంఘాల జాతీయ నేతలు ● పట్నాలో సమ్మె సంఘీభావ ర్యాలీలో డి.రాజా, ఎంఎ బేబి ● బెంగాల్‌లో ఘర్షణలు, సమ్మెలో అదానీకి చెందిన సిమెంట్ కంపెనీల కార్మికులు ● ఈశాన్య రాష్ట్రాల్లోనూ సమ్మెకు అపూర్వ ఆదరణ ● గనుల్లో నిలిచిన బొగ్గు, ముడిఖనిజాల వెలికితీత

### సమ్మెలో పాల్గొన్న పాతిక కోట్లకు పైగా కార్మికులు

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా బుధవారం జరిగిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పది కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర్య సంఘాల సమాఖ్యలు ఇచ్చిన పిలుపునకు అన్ని రాష్ట్రాలలో కార్మికులు, రైతులు, ప్రజలు నుంచి మంచి స్పందన లభించింది. ''నో టు ఫోర్ లేబర్ కోడ్స్'', ''కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి'', ''స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి'';''ప్రభుత్వ రంగంలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి'', ''పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి'' అంటూ పెద్ద ఎత్తున నినదిస్తూ సమ్మెను హోరెత్తించారు. పలు చోట్ల బంద్ జరపగా, అనేక చోట్ల రాస్తారోకోలు, రైల్ రోకో కార్యక్రమాలను నిర్వహించారు. బంద్‌తో పారిశ్రామిక వాడలు స్థంబించిపోయాయి. బ్యాంక్, ఇన్సూరెన్స్, పోస్టల్, టెలికాం, అణు విద్యుత్, సిమెంట్, విద్యుత్, ప్రభుత్వ ఉద్యోగులు కూడా సమ్మెకు మద్దతుగా నిలవడంతో ఆయా రంగాలలో సేవలపై తీవ్ర ప్రభావం పడింది. జూట్ మిల్లులు, టీ తోటల కార్మికులు, పోర్టు, డాక్ సిబ్బంది సమ్మెలో భాగస్వాములయ్యారు. ప్రైవేటు రంగంలో పారిశ్రామక వాడలోల ఎంఎన్‌సిలలో పని చేసే కార్మికులు ట్రక్కు, ఆర్‌టిసి , ఆటో డ్రైవర్లు విధులకు దూరంగా ఉండడంతో అనేక చోట్ల వాణిజ్య, ప్రజారవాణా వ్యవస్థలు కుంటుపడ్డాయి. ఎన్‌ఎండిసి, బొగ్గు సహా స్టీల్, అల్యూమినియం, బంగారు తదితర గనుల కార్మిక సంఘాలు కూడా సమ్మెలో పాల్గొనడంతో ఖనిజాల ఉత్పత్తి పెద్ద ఎత్తున నిలిచింది. రక్షణ రంగ ఉద్యోగులు సమ్మెకు మద్దతుగా గంట పాటు నిరసనలు చేపట్టారు. రైల్వే యూనియన్‌లు సైతం సంఘీభావంగా ప్రదర్శనల్లో పాల్గొన్నాయి. ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, మత్స్యరంగ కార్మికులు, హమాలీలు పెద్ద ఎత్తున్న సమ్మె తరువాయి 2లో









ఢిల్లీ జంతర్‌మంతర్‌లో కేంద్ర కార్మిక సంఘాల సభలో ప్రసంగిస్తున్న అమర్‌జీత్ కౌర్

### సమ్మె దిగ్విజయం : కార్మిక సంఘాలు

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రాండ్ సక్సెస్ అయిందని, 25 కోట్ల మందికిపైగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు ఇందులో భాగస్వాములు అయ్యారని సమ్మెకు పిలుపునిచ్చిన పది కేంద్ర కార్మిక సంఘాలు ప్రకటించాయి. సమ్మెలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశాయి. గ్రామీణ భారతంలో, బ్లాక్ సబ్ డివిజన్ స్థాయిలో అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు, ఇతర కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెను దిగ్విజయం చేశాయని పేర్కొన్నాయి. విద్యార్థులు, యువకులు సమ్మెకు మద్దతుగా పాల్గొన్నారని, కిసాన్ మోర్చ, వ్యవసాయ కార్మిక సంఘాల శ్రేణులన్నీ ప్రత్యక్ష భాగస్వాములయ్యాయని తెలిపాయి.





# సమ్మెకు విశేష స్పందన

● కార్మికుల నినాదాలతో దద్దరిల్లిన తెలంగాణ ● పారిశ్రామికవాడల్లో మూతపడ్డ కంపెనీలు ● హైదరాబాద్‌లో భారీ ర్యాలీ ● రాష్ట్రవ్యాప్తంగా వీధులకెక్కిన అన్ని సంఘాల కార్మికులు

ప్రజాపక్షం/హైదరాబాద్

కార్మిక లోకం కదం తొక్కింది... ఎర్రజెండాలతో తెలంగాణ ఎరుపెక్కింది... కార్మికుల నినాదాలతో దద్దరిల్లింది.. కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట వ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మె విజయవంతమైంది. సమ్మెలో భాగంగా ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, బ్యాంకింగ్, ఇన్సురెన్స్, సంఘటిత, అసంఘటిత కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు ఏకమై ఎక్కడికక్కడ సభలు, సమావేశాలు నిరసన ర్యాలీలు నిర్వహించారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా పలు పారిశ్రామిక వాడల్లో కంపెనీలన్ని మూతపడ్డాయి. సమ్మెలో బ్యాకింగ్, ఇన్సురెన్స్ రంగాల ఉద్యోగులు సైతం భాగస్వామ్యం కావడంతో చాల మేరకు బ్యాంకులు, ఇన్సూరెన్సు కార్యాలయాలు తెరుచుకోలేదు.. అదేవిధంగా ఆర్‌టిసి కార్మికులు సైతం సమ్మెకు మద్దతు తెలుపడంతో ఉదయం వేళా బస్సులను చాల మేరకు రోడ్డెక్కలేదు.. ఆటో సంఘాలు సైతం సమ్మెలో పాల్గొన్నడంతో ఆటోలు అక్కడక్కడమాత్రమే ఆటోలు నడిచాయి. కేంద్ర, రాష్ట ప్రభుత్వ సంస్థల్లో అవుట్ సోర్సింగ్, తరువాయి 2లో

# చర్చించేందుకు ఫాంహౌస్‌కైనా వస్తా..

● నదీజలాలపై చర్చకు సిద్ధం ● కెసిఆర్ లేఖ రాస్తే వెంటనే అసెంబ్లీ ● వీలు కాదంటే ఎర్రవెల్లిలో మాక్ అసెంబ్లీకైనా రెడీ ● ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం ● ప్రజాభవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

ప్రజాపక్షం/హైదరాబాద్



కృష్ణ, గోదావరి నది జలాల విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, తొమ్మిదిన్నరేళ్ల బిఆర్‌ఎస్/టిఆర్‌ఎస్ పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ఏడాదిన్నర పాలన నిర్ణయాలపైన శాసనసభ, శాసనమండలిలో చర్చిద్దామని, ఒక తేదీని ఖరారు చేసి స్పీకర్‌కు కెసిఆర్ లేఖ రాస్తే, ఆ రోజు చర్చకు ప్రభుత్వం తరపున తాము సిద్ధమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కెసిఆర్ గౌరవానికి ఎటువంటి భంగం కలిగించబోమని, పల్లెత్తు మాట అననివ్వబోమని, సభలో ఎటువంటి గందరగోళం లేకుండా చూసుకుంటానని భరోసనిచ్చారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఇచ్చే సలహాలను, కెసిఆర్ అనుభవాలను తాము పరిగణలోకి తీసుకుంటామని, మంచి వాతావరణంలో చర్చ జరగడం ద్వారా తెలంగాణ శాసన సభ దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. స్పీకర్ అనుమతితో సభలోకి న్యాయ, నీటిపారుదల రంగ నిపుణులు, రిటైర్డ్ ఇంజనీర్లను, అడ్వకేట్ జనరల్‌ను కూడా ఆహ్వానించి వారి అభిప్రాయాలను కూడా తీసుకుందామని, తద్వారా ప్రజలకు అన్ని విషయాలు తెలుస్తాయన్నారు. ఒక వేళ కెసిఆర్ ఆరోగ్యం బాగా లేకపోతే ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో చర్చకైనా తాము సిద్ధమేనని, అక్కడికి మంత్రులను పంపిస్తామని, కెసిఆర్ కోరుకుంటే తాను కూడా వస్తానని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మాక్ అసెంబ్లీ తరహాలో ఎర్రవెల్లలో కూడా మాక్ అసెంబ్లీ తరహా చర్చ పెడుదామన్నారు. ప్రస్తుత విలువైన సమయంలో తరువాయి 2లో

# ఎరువుల కొరత రానివ్వం

సిఎం రేవంత్ రెడ్డి వినతికి స్పందించిన కేంద్ర మంత్రి జెపి నడ్డా

ప్రజాపక్షం/హైదరాబాద్



తెలంగాణ రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని విధాలా సహకారం అందిస్తామని కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి జెపినడ్డా తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం మంగళవారం కేంద్ర మంత్రి ని కలిసి రాష్ట్రానికి సరిపడా యూరియా , ఎరువులు సరఫరా చేయాలని కోరిన విషయం తెలిసిందే.ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూలై, ఆగస్టు నెలల్లో యూరియాను నిరాటంకంగా సరఫరా చేయాలనిఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తి పై స్పందించిన కేంద్ర మంత్రి నడ్డా రైతుల అవసరాలను తీర్చడానికి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ కు అవసరమైన మేర ఎరువులు సరఫరా ఉండేలా చూసుకోవాలని ఎరువుల శాఖ అధికారులను ఆదేశించారు.యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించకుండా, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సమానంగా ఎరువులు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వ తరువాయి 2లో



# ప్రపంచ నలుమూలల నుంచి హైదరాబాద్‌కు పెట్టుబడులు తరలొస్తున్నాయ్

● ప్రజాప్రభుత్వం రీజినల్ రింగ్‌రోడ్డును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది ● ఫార్మా, ఐటి కంపెనీలతో పాటు అనేక రకాల పారిశ్రామిక క్లస్టర్ల నిర్మాణం ● సిఐఐ సదస్సులో డిప్యూటీ సిఎం భట్టి

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామం, ఆధునికత అభ్యుదయానికి కేంద్రంగా రాష్ట్రం రోజురోజుకు శర వేగంగా అభివృద్ధి చెందుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్స్ (సిఎఫ్ఒ) సదస్సుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఔటర్ రింగ్ రోడ్డు తరువాయి 2లో

సుందిళ్ల, అన్నారం బ్యారేజీలో


# నీళ్లు నింపితే ప్రమాదం

● 44 గ్రామాలు, సమ్మక్క బ్యారేజీ కొట్టుకుపోతాయ్... ● భద్రాచలం ఆలయానికీ ప్రమాదమే : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్

అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను నీటితో నింపితే, 44 గ్రామాలు, సమ్మక్క బ్యారేజీ కొట్టుకుపోతాయని, భద్రాచలం ఆలయం, భద్రాచలం గ్రామం కూడా ప్రమాదంలో పడుతుందని ఎన్‌డిఎస్‌ఎ బృందం స్పష్టం చేసినట్టు నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడించారు. నీళ్లు నింపితే సమస్య మరింత తీవ్రంగా ఉంటుందని ఎన్‌డిఎస్‌ఎ నివేదిక స్పష్టం చేసిందన్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం వల్లనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా మేడిగడ్డ కూలిందని, తద్వారా శాశ్వితంగా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందన్నారు. కూలిపోయిన బ్యారేజీని ఎలా బాగు చేయాలని ఆలోచిస్తున్నామని, ఇందులో ఎటువంటి రాజకీయం లేదన్నారు. ఎన్‌డిఎస్‌ఎ నివేదిక ద్వారానే తాము ముందుకు వెళ్తున్నామని, ఇందులో తమకు ఎటువంటి స్వార్థం లేదన్నారు. అన్నారం, సుందిళ్ల కు డిపిఆర్ రూపొందించక ముందే, సిడబ్ల్యుసికి సమర్పించకముందే టెండర్, పనులు మొదలు పెట్టారని, 2016 పనులు మొదలు పెడితే, 2018లో అనుమతులు వచ్చాయని, డిపిఆర్ ఆమోదం పొందకుండానే తరువాయి 2లో



# ప్రపంచం
WORLD NEWS

## మలేసియా విమానాన్ని కూల్చేసింది రష్యా దేశమే
### యూరప్ హెచ్ఆర్‌కోర్టు వెల్లడి

**దిహేగ్ :** ఉక్రేన్‌లో భీకర దాడులలు చేయడం ద్వారా రష్యా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందని మొదటిసారి యూరప్‌లోని అత్యున్నతమైన మానవహక్కుల న్యాయస్థానం బుధవారంనాడు ప్రకటించింది. 2022 ఫిబ్రవరిలో ఉక్రేన్‌పై దాడులు మొదలైన తర్వాత యూరప్ మానవహక్కుల న్యాయస్థానం ఈ ప్రకటన చేయడం ఇదే మొదటిసారి. అదేవిధంగా 2014లో మలేసియా ఎయిర్‌లలైన్స్ విమానం–17 కుప్పకూలిపోవడం వెనుక కూడా రష్యా హస్తం ఉందని మొదటిసారి ఈ న్యాయస్థానం తప్పుపట్టింది. ఈ విమాన ప్రమాదంలో 298 మంది ప్రయాణికులు మరణించారు. ఉక్రేన్, నెదర్లాండ్స్ దేశాలు రెండూ ఈ న్యాయస్థానంలో రష్యాకు వ్యతిరేకంగా దాఖలు చేసిన నాలుగు కేసులను విచారణ చేసిన తర్వాత స్ట్రాస్‌బర్గ్‌లోని ఈ న్యాయస్థానంలోని న్యాయమూర్తులు రష్యాపై వేలెత్తిచూపించి తప్పుపట్టారు. మలేసియా ఎయిర్‌లైన్స్ విమానాన్ని కూల్చేడమే కాకుండా ఉక్రేన్‌లో పిల్లలను కూడా రష్యా అపహరించుకుపోయిందని, ఇది మానవహక్కుల ఉల్లంఘనేనని పేర్కొంది.

## కొరత రానివ్వం (మొదటి పేజీ తరువాయి)

అధికారులను కోరారు. ఇదే సమయంలో తెలంగాణలో యూరియా వినియోగం పెరుగుతుండటంపై కేంద్ర మంత్రి నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2023–24 యాసంగి తో పోలిస్తే 2024–25 యాసంగిలో యూరియా అమ్మకాలు 21శాతం పెరిగాయన్నారు. రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కేంద్రం ప్రణామ్ పథకంద్వారా రాష్ట్రప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు.

## పెట్టుబడులు తరలొస్తున్నాయ్
(మొదటి పేజీ తరువాయి)

ఫలితాలను మనం చూసాం, సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రీజినల్ రింగ్ రోడ్డును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని వివరించారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో ఫార్మా, ఐటి కంపెనీలతోపాటు హౌసింగ్, అగ్రికల్చర్, హ్యాండ్లూమ్స్ వంటి అనేక రకాల పారిశ్రామిక క్లస్టర్ల నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సిఎం వివరించారు. హైదరాబాద్ కు ప్రపంచం నలుమూలల నుంచి పెట్టుబడులు తరలివస్తున్నాయని తెలిపారు. లండన్ లోనీ థేమ్స్ నది మాదిరిగా హైదరాబాద్ నగరంలో మూసి నదిని పారించేందుకు మూసి పునర్జీవనం ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. పెట్టుబడులకు హైదరాబాద్ పట్టణం, తెలంగాణ రాష్ట్రం స్వర్గ ధామం లాంటిదని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న కార్మికులు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తక్కువ ధరకు లభిస్తారు, చక్కటి వాతావరణం, కాలుష్య రహితం, 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా వంటి అనేక అంశాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులను సృష్టించడమే లక్ష్యంగా రాష్ట్రంలోని 100 ఐటిఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాదులో హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ మూడు సిటీలు ఉన్నాయి త్వరలో ఫ్యూచర్ సిటీ ఫోర్త్ సిటీ గా అందుబాటులోకి రాబోతుందని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని తెలిపా రు. మారుతున్న ప్రపంచంలో ఫైనాన్స్ రంగం కేవలం లెక్కల పరిరక్షణకే పరిమితం కాలేదు, CFOలు ఇప్పుడు సంస్థల దశను నిర్దేశించే మార్గదర్శకులు అని ఇప్పుడు సిఎం తెలిపారు. CFO లు వ్యూహకర్తలుగా, సాంకేతిక నిపుణులుగా ప్రమాదాల నిర్వహణలో శిల్పులుగా మారాలని డిప్యూటీ సిఎం సూచించారు. ఈ సదస్సులో సిఐఐ నిర్వాహకులు శేఖర్ రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి, బి.వి. ఆర్ మోహన్ రెడ్డి, ఎంవి నరసింహం, గౌతమ్ రెడ్డి, సమీయుద్దీన్‌లు పాల్గొన్నారు.

## నీళ్లు నింపితే ప్రమాదం
(మొదటి పేజీ తరువాయి)

రూ. 25,000 కోట్లను ముందుగా కాంట్రాక్టర్లకు చెల్లించిన విషయాన్ని ఉత్తమ్ తెలిపారు. ఉమ్మడి రాష్ట్రం కంటే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే ఎపి ప్రభుత్వం అక్రమంగా ఎక్కువ మొత్తంలో కృష్ణ జలాలను తరలించారని ఉమ్మడి ఎపిలో 2004 నుంచి 201415 సంవత్సరం వరకు శ్రీశైలం రిజర్వాయర్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు 720 టిఎంసిలను తరలిస్తే, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితన తర్వాత బిఆర్ఎస్ అధికారంలో వచ్చిన తర్వాత 2014 నుంచి 2023 సంవత్సరం వరకు 12 వందల టిఎంసి నీటిని తరలించారని వివరించారు. రూ.38వేల కోట్లతో తుమ్మిడిహట్టి ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్ట్‌కు కేంద్రం నుంచి అనుమతి లభించిందని, రూ.11,679 కోట్లతో 32 శాతం వరకు పనులు పూర్తయ్యాయని వివరించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 డిసెంబర్‌లో సిఎంగా ఉన్న కెసిఆర్ డాక్టర్ ప్రాణహిత సృజన స్రవంతి ప్రాజెక్ట్ (తుమ్మిడిహట్టి వద్ద ) అద్భుతమని, ఇది తెలంగాణ రాష్ట్రానికి అవసరమని, పోలవరం తరహా ఈ ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిన విషయాన్ని ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్ట్‌ను యథాతథంగా పూర్తి చేస్తే గత కాంగ్రెస్‌కు క్రెడిట్ వస్తుందని, లేదా ఎక్కువ అంచనాలు పెంచితే కమీషన్లు పెరుగుతాయని, ఈ రెండు కారణాలతోనే మేడిగడ్డకు తరలించారని ఆరోపించారు. కృష్ణానది జలాలలో తెలంగాణ రాష్ట్రానికి 34 శాతం, ఎపికి 66 శాతం వాటా ఇవ్వాలని, బ్రిజేష్ కుమార్ తుది తీర్పు వచ్చే వరకు ఇది అమలులో ఉంటుందని అపెక్స్ కమిషన్ సమావేశంలో పాల్గొన్న అప్పటి సిఎం కెసిఆర్, నీటి పారుదల శాఖ మంత్రిగా హరీశ్‌రావు రాతపూర్వకంగా అంగీకరించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ట్రంప్ ప్రకటన మరునాడే
## ఉక్రేన్ గగనతల ప్రధాన కేంద్రంపై రష్యా భీకరదాడి

### పది ప్రాంతాలపై 728 డ్రోన్లు
### బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం



**కీవ్ :** ఉక్రేన్‌పై రష్యా మరోసారి ఉద్ధృతస్థాయిలో డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఉక్రేన్ వైమానికదళానికి ప్రధాన కేంద్రంగా ఉన్న లుట్స్క్, ఇతర ప్రాంతాలపై 728 షాహద్, డెకోయ్ డ్రోన్లు, 13 బాలిస్టిక్ క్షిపణులతో బుధవారం తెల్లవారకముందుగానే భీకర దాడులు చేసింది. పోలెండ్, బెలారస్ సరిహద్దుల్లో ఉన్న ఉక్రేన్ వాయువ్యప్రాంత నగరం లుట్స్క్ సహా మరో పది ప్రాంతాలపై రష్యా ఈ దాడులు చేసిందని అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రకటించారు. శాంతిని కోరుకునే ప్రతిఒక్కరూ రష్యా యుద్ధ చర్యలను ప్రతిఘటించాలని కోరారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత గడచిన మూడు సంవత్సరాలలో ఎన్నడూలేనివిధంగా నెలరోజులుగా ఉక్రేన్‌పై రష్యా క్రమ క్రమంగా దాడుల తీవ్రతను పెంచుకుంటూ వెళుతోంది. దీంతో అమెరికా సహా యూరప్ దేశాలు రష్యాపై విమర్శలు పెంచాయి. ఉక్రేన్ ఆత్మరక్షణ చేసుకునేవిధంగా కీలక ఆయుధాలు సరఫరా చేస్తామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. రష్యా తీరుపట్ల తాను ఏ మాత్రం సంతోషంగా లేనని కూడా అన్నారు. ఆ మరునాడే రష్యా భీకరస్థాయిలో ఉక్రేన్‌పై విరుచుకుపడింది. ఉక్రేన్‌లోని వైమానిక,గగనతలదళానికి లుట్స్క్ ప్రాంతం వెన్నెముక లాంటి ప్రధానమైనస్థావరం. గగనతల డిపోలన్నీ ఇక్కడే ఉన్నాయి. ప్రధానమైన విదేశీ యుద్ధ సామాగ్రి సహాయాన్ని ఉక్రేన్ ఈ పశ్చిమ ప్రాంతానికే తరలిస్తుంది. ఇక్కడినుండే ఇతర ప్రాంతాలకు యుద్ధ సామాగ్రి రవాణా చేస్తారు. యుద్ధ సామాగ్రి రవాణా విమానాలు, ఫైటర్ జెట్స్‌ను ఇక్కడే ఉంచుతారు. లుట్స్క్‌లో ఈ విమానాలు సర్వసాధారణంగా చక్కెర్లు కొడుతూ ఉంటాయి. ఈ సప్లయ్ కారిడాన్‌ను రష్యా దెబ్బతీసింది. ఇటీవలికాలంలో ఉక్రేన్ కీలకస్థావరాలను రష్యా ధ్వంసం చేయడం ప్రారంభించింది. జులై నాలుగో తేదీన కూడా ఇదేవిధగా మూడేళ్ళలో ఎన్నడూలేనిరీతిలో రష్యా దాడులు చేసింది. రష్యా–ఉక్రేన్ మధ్య ఉన్న 1000 కి.మీ సరిహద్దు ప్రాంతం అంతటా దాడులను రష్యా ఉద్ధృతం చేసింది.

**అమెరికా ఆయుధ సరఫరావల్ల శాంతి రాదు: రష్యా ప్రకటన**

ఉక్రేన్‌కు ఆయుధ సరఫరాను పునరుద్ధరించడంవల్ల యూరప్‌లో శాంతిస్థాపన జరగదని, ఇది యుద్ధ తీవ్రతను ఆపలేదని రష్యా హెచ్చరించింది. రష్యా విదేశాంగమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా బుధవారంనాడు మాస్కోలో పాత్రికేయులతో మాట్లాడుతూ, ఉక్రేన్ సమస్యను దౌత్యమార్గంలో పరిష్కరించడానికి ఆయుధ సరఫరాలు ఎంతమాత్రం దోహదపడవని విమర్శించారు. ఉక్రేన్‌కు ఆయుధ సరఫరాలను ఆపేస్తామని మొదట ప్రకటించిన అమెరికా ప్రభుత్వం ఆకస్మికంగా ఎందుకు తిరిగి ఆయుధాలు సరఫరా చేయాలని నిర్ణయం తీసుకుందని ఆమె ప్రశ్నించారు. 'ఈ విధమైన చర్యలవల్ల వచ్చే తదుపరి పరిణామాలు ఏమిటో, ఎలా ఉంటాయో ఇప్పటికీ ఇంకా విశ్లేషిస్తే మంచిది, అదేపనిగా ఉక్రేన్‌కు ఆయుధాలు అందజేస్తూ యుద్ధానికి ఆజ్యం పోస్తుంటే శాంతిస్థాపనకు ఎంతమాత్రం ప్రయోజనం ఉండదన్నారు. పేట్రియాట్ క్షిపణి వ్యవస్థలు, గైడెడ్ మల్టిపుల్ రాకెట్ లాంఛింగ్ వ్యవస్థలు, హెల్‌ఫైర్ క్షిపణులు, స్టింగర్ మ్యాన్ పోర్టబుల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ వంటి వ్యవస్థలను ఉక్రేన్‌కు సరఫరా చేయకుండా ఆపేశామని న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఈనెల రెండో తేదీన ప్రచురించిన వార్తను మరియా జఖరోవా గుర్తుచేశారు.

## ఒప్పందానికి చేరువలో ఉన్నాగానీ..
## ఇజ్రాయెల్–హమాస్ చర్చల్లో ప్రతిష్ఠంభన



**దోహా:** ఇజ్రాయెల్–హమాస్ మధ్య జరుగుతున్న పరోక్ష చర్చలు ఒక ఒప్పందానికి చేరువలో ఉన్నట్లు తెలుస్తోంది. ఐతే ఒకేఒక్క విషయం గురించి ఈ చర్చల్లో ప్రతిష్ఠంభన ఏర్పడింది. ఇజ్రాయెల్ తరపున చర్చల్లో పాల్గొనేందుకు మూడు రోజులక్రితమే ప్రధానమంత్రి నెతన్యాహూ ఒక బృందాన్ని దోహాకు పంపారు. ఖతార్, ఈజిప్టు దేశాలు ఈ చర్చలకు మధ్యవర్తులుగా ఉన్నాయి. ట్రంప్ చొరవతో ఈనెల ఆరో తేదీ నుండి దోహాలో ఈ చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరోక్ష చర్చల్లో రెండు వర్గాలమధ్య అన్ని ఒప్పందాలూ కుదిరాయనీ, కాకపోతే గాజాలో ఇజ్రాయెల్ సైన్యం ఉండిపోవడంపై ఒక పరిష్కారం రాలేదని స్కై న్యూస్ వార్తాసంస్థ బుధవారంనాడు తెలియజేసింది. ఈ డిమాండ్‌పైనే ప్రస్తుతం ప్రతిష్ఠంభన కొనసాగుతోందని పాలస్తినా వర్గాలను ఉటంకిస్తూ స్కైన్యూస్ తెలిపింది. అదేసమయంలో ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియోన్ సార్ బుధవారం ఒకప్రకటన చేస్తూ, ఈ ఒప్పందం గనుక కుదిరితే హమాస్‌తో శాశ్వత కాల్పుల విరమణ ఒప్పందానికి సంప్రదింపులు చేస్తామన్నారు.

గాజాలో 60 రోజులపాటు కాల్పుల విరమణ పాటించేందుకు ఇప్పటికే పరోక్షంగా ట్రంప్ ద్వారా అటు ఇజ్రాయెల్, ఇటు హమాస్ కూడా అంగీకరించాయి. ఈ విషయంపై మధ్యవర్తుల ద్వారా మిగిలిన సమస్యల పరిష్కారానికి లాంఛనపూర్వక చర్చలు జరుగుతున్నాయి. ఒప్పందం కుదిరితే సజీవులైన 10 మంది ఇజ్రాయెలీ బందీలను విడతల వారీగా విడుదల చేస్తామని, మరో 18 మృత దేహాలను కూడా స్వాధీనం చేస్తామని హమాస్ ప్రతినిధిబృందాలు ఇప్పటికే మధ్యవర్తి దేశాలకు తెలియజేశాయి. అందుకు ప్రతిగా ఇజ్రాయెల్‌జైళ్ళలో అనేక సంవత్సరరాలుగా మగ్గిపోతున్న పాలస్తీనియన్లను ఐడిఎఫ్ విడుదల చేయాలి.

**40 మంది పాలస్తీనియన్లు మృతి**

ఒకవైపు దోహాలో శాంతి చర్చలు జరుగుతుండగా మరోవైపు ఇజ్రాయెల్ బుధవారంనాడు 642వ రోజున గాజాలో గగనతల దాడులు కొనసాగించింది. ఈ దాడుల్లో 40 మంది పాలస్తీనియన్లు మరణించారు. ఖాన్ యూనిస్ నగరంలోని నస్సెర్ ఆసుపత్రి వర్గాల సమాచారం ప్రకారం మృతుల్లో 17 మంది మహిళలు, 10 మంది పిల్లలు ఉన్నారు. ఒకేఒక్కదాడి ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన 10 మది మరణించారు. వీరిలో ముగ్గురు పిల్లలు ఉన్నారు. మరోవైపు పాలస్తీనియన్లు ఆహారం, నీరు సంపాదించుకోవడానికి నానాకష్టాలు పడుతున్నారు. అమెరికా,ఇజ్రాయెల్ సారథ్యంలో నడుస్తున్న సహాయ కేంద్రాలవద్ద ప్రజలు పడిగాపులు పడుతున్నారు. మే నెల నుండి ఇప్పటివరకూ ఈ సహాయ కేంద్రాలవద్ద వేచిఉన్న ప్రజలపై ఐడిఎఫ్ చేసిన కాల్పుల్లో ఇప్పటివరకూ 750 మంది మరణించారు.

# సార్వత్రిక సమ్మె సక్సెస్
(మొదటి పేజీ తరువాయి)

చేశారు. అనేక చోట్ల మార్కెట్‌లు మూత పడ్డాయి. ముంబైలో నావికులు కూడా బ్యానర్‌లు ప్రదర్శించి నిరసన వ్యక్తంచేశారు. అనేక రాష్ట్రాల రాజధానుల్లో సమ్మెను పురస్కరించుకొని భారీ ప్రదర్శనలు నిర్వహించారు. సమ్మెకు వామపక్షాలు, వివిధ రాష్ట్రాలలోని ప్రతిపక్ష పార్టీలు మద్దతుగా నిలిచాయి. బిహార్ రాజధాని పట్నాలో జరిగిన సమ్మె సంఘీభావ ప్రదర్శనలో సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబి తదితరులు హాజరయ్యారు. ఢిల్లీలో కార్మిక సంఘాలు జంతర్ మంతర్ వద్ద ప్రదర్శన నిర్వహించాయి. ఇందులో ట్రేడ్ యూనియన్‌ల జాతీయ నాయకులు ప్రసంగించారు. ఎఐటియుసి, ఎన్‌టియుసి, హెచ్ఎంఎస్, సిఐటియు, ఎఐయుటియుసి, టియుసిసి, సేవా, ఎఐసిసిటియు, ఎల్‌పిఎఫ్, యుటియుసిల ఇచ్చిన సమ్మె పిలుపు దేశవ్యాప్తంగా సక్సెస్ అయింది. విద్యుత్ రంగంలో 27 లక్షల మంది సమ్మెలో పాల్గొన్నట్లు భారత విద్యుత్ ఇంజనీర్ల సమాఖ్య ప్రకటించింది. ఎఐటిబిఎఎ, ఎఐబిఒఎ, బెఫి సమ్మెకు మద్దతు తెలపడంతో అన్ని రాష్ట్రాల్లో బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు. ''సమ్మె కారణంగా జాతీయ గ్రిడ్‌లో దేశ్యాప్తంగా రూ.20 లక్షల కోట్లకు సంబంధించి సుమారు నాలుగు కోట్ల చెక్కుల క్లియెరెన్స్ ఒక రోజు ఆలస్యమైందనట్లు తమకు సమాచారం ఉందని, అనేక బ్యాంకు శాఖల్లో సాధారణ సేవల్లో అంతరాయం కలిగిందని ఎఐబిఇఎ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.వెంకటాచలయ్య తెలిపారు.

**పలు రాష్ట్రాల్లో బంద్ :** పుదుచ్చేరి, అస్సాం, బిహార్, జార్ఖండ్, తమిళనాడు, పంజాబ్, కేరళ, పశ్చిమ బెంగాల్, ఒడిషా, కర్నాటకల, గోవా, మేఘాలయ, మణిపూర్,త్రిపుర తదితర రాష్ట్రాలలో బంద్ వాతావరణం కనిపించింది. రాజస్తాన్, హర్యానా,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకపూట బంద్ వాతావరణం నెలకొంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, గుజరాత్ రాష్ట్రాలలోని పారిశ్రామిక వాడల్లో సమ్మెతో పారిశ్రామిక ఉత్పత్తులపై ప్రభావం పడింది. అస్సాం రాష్ట్ర రాజధాని గౌహతిలో యాప్ ఆధారిత ట్యాక్సీలు కూడా బంద్‌లో పాల్గొనడంతో రోడ్లపై వాహనాలు పెద్దగా కనపడలేదు. అలాగే మేఘాలయలో కూడా చక్కా జామ్ జరిగింది. హర్యానాలో హిస్సార్, బివానీ, కైతాల్, కురుక్షేత్రలో రహదారి రవాణా వ్యవస్థకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. న్యూఢిల్లీ, తిరువనంతపురం, కోల్‌కత్తా, హైదరాబాద్, విజయవాడ, తదితర చోట్ల వామపక్షాలు కూడా ప్రదర్శనల్లో పాల్గొన్నాయి. అదానీకి చెందిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు దాద్రీ, ఫరక్కాలో సమ్మెలో పాల్గొన్నారు. పశ్చిమబెంగాల్‌లో పలు చోట్ల సమ్మె చేస్తున్న కార్మికులు, వామపక్షాల కార్యకర్తలను తృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఇరు పక్షాల మధ్య ఘర్షణలు జరిగాయి. పశ్చిమబెంగాల్‌లో దుర్గాపూర్, లాల్‌గోలా, బారక్‌పూర్ డైమండ్ హార్బర్ , కొన్నాగర్ హూగ్లీ,జాదవ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో రైల్వే పట్టాలపై నిరసనకారులు బైఠాయించారు. పలు చోట్ల పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. కేరళలో కెఎస్ఆర్‌టిసి కార్మికులు సంపూర్ణంగా సమ్మెలో పాల్గొనడంతో బస్సులు నిలిచిపోయా యి. ఒడిషాలోని భువనేశ్వర్‌లో జాతీయ రహదారిపై కార్మిక సంఘాలు రాస్తారోకో చేశాయి. ఆర్‌జెడి విద్యార్థి విభాగం కార్యకర్తలు జెహనాబాద్‌లో రైల్వే ట్రాక్‌లకు అడ్డంగా నిల్చోవడంతో రైళ్ళకు అంతరాయం కలిగింది. పశ్చిమ బెంగాల్,కేరళలో అనేక చోట్ల రోజంతా షాపులు మూసివేశారు. చెన్నైలో అన్నా సలైలో భారీ ప్రదర్శన జరిగింది. బెంగళూరులో ఐటి ఉద్యోగులు సంఘం కెఐటియు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన డార్జిలింగ్‌లో కార్మిక సంఘాలు ప్రదర్శన జరుపుతుండగా టిఎంసి కార్యకర్తలు అడ్డుకోవడంతో ఘర్షణ జరిగింది. అస్సోం తేయాకు కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాజధాని సిమ్లాలో కార్మిక సంఘాలు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించాయి. గోవాలోని ఆజాద్ మైదాన్‌ల అంగన్‌వాడీలు, ఇతర కార్మికులు భారీ సభను నిర్వహించారు. పాండిచ్చేరిలో సైతం సమ్మెజయప్రదమైంది. నాగాల్యాండ్, మెఘాలయలో కూడా పలు ప్రభుత్వ, ప్రైవేటు రంగ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. పంజాబ్,రాజస్థాన్, హర్యానాలో కూడా పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరిగాయి.

**ఢిల్లీలో జంతర్‌మంతర్‌లో సభ:** ఢిల్లీలోని పారిశ్రామక వాడల నుంచి ప్రదర్శన నిర్వహించి, కార్మికులు జంతర్ మంతర్‌కు చేరుకున్నారు. అక్కడ జరిగిన సభలో పది కార్మిక సంఘాల నాయకులు అమర్‌జీత్ కౌర్ (ఎఐటియుసి), అశోక్‌సింగ్ (ఐఎన్‌టియుసి), హర్భజన్ సింగ్ (హెచ్‌ఎంసిఎస్), తపన్‌సేన్(సిఐటియు), రాజీవ్ దిమ్రీ (ఎఐసిసిటియు), లతా బెన్ (సేవా), చౌరాసియా (ఎఐయుటియుసి), జవహర్ (ఎల్‌పిఎఫ్), ధర్మేంద్ర వర్మ (టియుసిసి), ఆర్.ఎస్.దాగర్ (యుటియుసి) తదితరులు ప్రసంగించారు. ఇంకా ఐసిఇయు, ఎంఇసి, ఎఐకెఎస్, వ్యవసాయ కార్మి సంఘాల నాయకులు కూడా మాట్లాడారు.

# ఫాంహౌస్‌కైనా వస్తా.. (మొదటి పేజీ తరువాయి)

తేరుకోకపోతే రైతుల హక్కులకు, తెలంగాణకు నష్టమని, అందుకే చర్చకు కెసిఆర్‌ను ఆహ్వానిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. అసెంబ్లీ లేదా ఎర్రవెల్లి ఫామ్ హౌజ్ రెండింటిలో ఎక్కడైనా తాము చర్చ సిద్ధమన్నారు. ప్రభుత్వ పాలసీని కూడా అందరి ముందు పెడుతామని, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్ర జాప్రతినిధుల సలహాలను, సూచనలను పరిగణలోకి తీసుకుంటామన్నారు.

కృష్ణా నది జల వివాదాలు, కాళేశ్వరం ప్రాజెక్ట్ సమస్యలపైన హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్‌కు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లకు బుధవారం పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

**తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం దేవుడినైనా ఎదురిస్తాం ...**

వ్యక్తుల కోసం తెలంగాణ రాష్ట్ర హక్కులను తాకట్టు పెట్టబోమని, పోరాటం చేస్తామని, అవసరమైతే దేవుడినైనా ఎదిరించి పోరాటం చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజల హక్కుల విషయంలో తాము శాశ్వితంగా చరిత్రలోనిలిచిపోయేలా తమ పోరాటం ఉంటుందన్నారు.తెలంగాణ నీటి హక్కుల అంశంలో తాము ప్రతి క్షణం పర్యవేక్షిస్తన్నామని, తెలంగాణ హక్కులను పరిరక్షించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు.

**పరపతి ఉన్నదని పైకెళ్లి వస్తే ఎలా?**

కేంద్రం వద్ద పరపతి ఉన్నదని పైకెళ్లి వస్తే ఎలా అని సిఎం రేవంత్‌రెడ్డి సిఎం చంద్రబాబును ప్రశ్నించారు. న్యాయపరంగా పోరాటం చేసేందుకు సుప్రీంకోర్ట్ ఉన్నదని తమ ఫిర్యాదు వల్లనే బనకచర్ల ప్రాజెక్ట్ వెనక్కి పంపించామని గుర్తు చేశారు. నీటి వాటాలు, కేటాయింపులను ఎలా దక్కించుకోవాలనే విషయంలో తమ వ్యూహాలు తమకు ఉంటాయని, ఆ మాత్రం వ్యూహం లేకుండానే ఇంత దూరం, ఈ కుర్చీ వరకు వస్తామా అని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతుంటే, ఊరుకుంటామా? అని అన్నారు.

**చికాకు కలిగిస్తే బాగుండదు**

ప్రజాభవన్‌లో పవర పాయింట్ ప్రజంటేషన్ ఏమిటని ఒక మాజీ మంత్రి ఫోన్ చేశారని, ప్రజాభవన్ అంటేే గడీ కాదని, ఇదొక ప్రజా సమస్యల పరిష్కారానికి ఉన్నదని, ఇక్కడ కొద్ది మందికి పరిమితం కాదని, ప్రజలు రావొచ్చని, ధర్మగంట కొట్టవచ్చని తెలిపారు. రాజుల కాలంలో కూడా ధర్మ గంట ఉండేదని, కానీ బిఆర్ఎస్ హయాంలో ఇందిరా పార్క్ ధర్నాచౌక్‌ను కూడా ఎత్తేశారని సిఎం గుర్తు చేశారు. తలాతోక లేకుండా మాట్లాడొద్దని, ఇప్పటికే తోక కత్తిరించామని, తనను చికాకు కలిగిస్తే బాగుండబోదని కెటిఆర్‌ను ఉద్దేశించి సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పబ్బులు, క్లబ్బులకు తాము దూరమన్నారు. ఇప్పటికే తాము గంజాయి నియంత్రణకు చర్యలు తీసుకున్నామని, వాటిని అణచివేసేందుకు బలమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని, మత్తు పదార్థాలు తెలంగాణ సరిహద్దులకు రాకుండా అణచివేస్తామని అన్నారు. కుటుంబ సమస్యలు ఉంటే, కులం, కుటంబ పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని, కానీ అన్నా చెల్లె, బావ బామర్ది, ఇలా వీది బాగోతాలు మంచివి కాదని ఎద్దేవా చేశా రు. పదేళ్ల అధికారంలో చెలాయించారని, ఇప్పుడు ప్రజల తీర్పును కూడా గౌరవించాలని సిఎం సూచించారు.

**తెలంగాణకు మరణ శాసనం రాసిన కెసిఆర్**

కెసిఆర్ నిర్ణయాల వల్లనే కృష్ణా పరివాహక రైతులకు మరణశాసనంగా మారాయని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రాజెక్టుల్లో తెలంగాణకు వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ వచ్చేదని, శ్రీశైలం, సాగర్, పులిచింతలలో విద్యుదుత్పత్తిలో వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ ఉత్పత్తి అయ్యేదని, బారానా, ఆఠానాకు దొరకాల్సిన విద్యుత్‌ను ప్రస్తుతం యూనిట్ రూ.10లకు కొనుగోలుచేసే పరిస్థితి వచేదికాదన్నారు. ఎపి మాజీ సిఎం జగన్‌కు కెసిఆర్ పలు సూచనలు చేయడంతో పాటు ఎపి ప్రాజెక్ట్‌కు సంబంధించిన టెండర్లు, జిఒలు జారీ చేసేలా సహకరించారని, వారి మధ్య అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణ రాష్ట్రానికి మాత్రం తీరని నష్టమని రేవంత్ రెడ్డి విమర్శించారు.

ఉమ్మడి జలాల నుంచే హైదరాబాద్‌కు తాగు నీటి కోటా సాధించి, మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేదని సిఎం అన్నారు. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయని, తెలంగాణలోకి కృష్ణా జలాలు ప్రవేశించిన వెంటనే ఒడిసి పట్టాల్సి ఉండేనని, ఈ నీటిని పాలమూరురంగారెడ్డి, నల్లగొండ ఇతర ప్రాంతాలకు తరలిస్తే, ప్రస్తుతం ఎపి ప్రాజెక్టులకు నీళ్లు తరలించే అవకాశం లేకుండా ఉండేదని సిఎం అభిప్రాయపడ్డారు. జూరా ల నుంచే నీళ్లు తెచ్చుకుంటే ఎపి నీళ్లు కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదన్నారు. గతంలో పాలమూరురంగారెడ్డి సామర్థ్యాన్ని ఒక టిఎంసికి తగ్గించారని, ఎపి 10 టిఎంసిలతో ప్రాజెక్టులు చేపడితే పాలమూరును ఒక టిఎంసికి తగ్గించారని, ఏడాదికి కి.మీ టన్నెల్ పూర్తి చేసి ఉంటే ఎస్ఎల్‌బిసి పూర్తయ్యేదని వివరించారు. గతంలో రూ.వెయ్యి కోట్ల ప్రాజెక్టు అంచనా రూ.3 వేల కోట్లకు పెరిగిందని, 3.64 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చే ఎస్ఎల్‌బిసిని పక్కనపెట్టారని, పాలమూరురంగారెడ్డి అంచనాలు పెంచినా పూర్తి చేయలేదని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనుమతులు పొందిన పెండింగ్ ప్రాజెక్ట్‌లలో కెసిఆర్ ఏ ఒక్కటి పూర్తి చేయలేదని మండిపడ్డారు.

**ఎకరానికి రూ.11 లక్షలు ఖర్చుపెట్టారు..**

తెలంగాణ హక్కులు, జలాలను ఎపికి తాకట్టు పెట్టారని, చేసిన తప్పులకు ప్రజలు శిక్షి స్తే మౌనంగా ఉండకుండా బజారున ఎక్కారని, పైగా తమపై ఎదురుదాడికి పాల్పడుతున్నారని సిఎం రేవంత్‌రెడ్డి మండి పడ్డారు. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ 54 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిందన్నారు. నాడు ప్రతి ఎకరాకు రూ. 93 వేలు ఖర్చు చేస్తే, కెసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఎకరాకు రూ.11 లక్షలు ఖర్చు చేశారని సిఎం తెలిపారు.

బేసిన్లు లేవని, భేషజాలు లేవని కెసిఆర్ గతంలో చెప్పారని, గోదావరిలో 3 వేల టిఎంసిలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారని, గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించుకోవచ్చని , రాయలసీమను రత్నాల సీమగా చేస్తామని కెసిఆర్ చెప్పిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ జాతిపిత అని పదే పదే చెప్పుకేనేందుకు ప్రయత్నించే కెసిఆర్ ,ప్రాణాహితచేవేళ్ల ప్రాజెక్ట్‌లో ఉన్న రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలను కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి ఎందుకు తప్పించారోసమాధానం చెప్పాలని సిఎం డిమాండ్ చేశారు.

ఈ ప్రాజెక్ట్‌లో నల్లగొండకు కోతలు, రంగారెడ్డి జిల్లాను పూర్తిగా తొలగించారన్నారు. రాయలసీమ విషయంలో బేసిన్లు లేవని, భేషజాలు లేవని చెప్పిన కెసిఆర్, తెలంగాణ రాష్ట్రంలని రంగారెడ్డి జిల్లా విషయంలోమాత్రం బేసిన్ పరిధి అని ఎందుకు చెప్పారని అన్నారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో మాక్‌అసెంబ్లీ నిర్వహించిన సందర్భంలో తమను సీనియర్‌జర్నలిస్టు కె.శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించేవారని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి మద్దతుగా నిలబడాలని డిమాండ్ చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

# సమ్మెకు విశేష స్పందన (మొదటి పేజీ తరువాయి)

కాంట్రాక్టు కార్మికులు సైతం సమ్మెలో పాల్గొన్నారు. దీంతో ప్రభుత్వ పౌర సేవలకు విఘాతం కల్గింది. అంగన్ వాడీలు, అశా వర్కర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఆయాలు ఇతర సిబ్బంది సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. సార్వత్రిక సమ్మెకు సంబంధించి అన్ని కార్మిక సంఘా లు గత నాలుగు నెలలుగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించడంతో పాటు పలు దఫాలుగా సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేసి కార్మికులను సమ్మెకు సన్నద్ధం చేశారు. ఈ సమ్మెలో బిజెపి అనుబంధ సంఘమైన బిఎంఎస్ తప్ప అన్ని కార్మిక సంఘాలతో పాటు వామపక్ష పార్టీలు సంపూర్ణంగా పాల్గొన్నడంతో రాష్ట్రంలో సార్వత్రిక సమ్మె పూర్తిగా విజయవంతమైంది.

**సుందరయ్య కేంద్రం నుంచి ఇందిరా పార్క్ వరకు భారీ ర్యాలీ :**

సమ్మెలో భాగంగా కేంద్ర కార్మిక సంఘాలైన ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్, టియుసియు, ఐఎఫ్‌టియు, బిఆర్‌టియు, టిఎన్‌టియుసి, ఎఐయుసిటిసిల, ఎస్‌కెఎం, రిటైర్డ్ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరా పార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కేంద్ర కార్మిక సంఘాలతో పాటు వాటిని అన్ని అనుబంధ సంఘాలు, కిసాన్ సంయుక్త మోర్చ, వ్యవసాయ కార్మిక సంఘాలు, సిపిఐ, సిపిఐ(ఎం)తో పాటు వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ ర్యాలీలో ఎటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్, ప్రధానకార్యదర్శి ఎస్.బాల్‌రాజు, ఉపప్రధానకార్యదర్శి ఎం.నరసింహ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధానకార్యదర్శి పశ్యపద్మ, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కె.కాంతయ్య, సిపిఐ హైదరాబాద్ నగర సమితి సహాయ కార్యదర్శి కపతం యాదగిరి, సిఐయుటి నాయకులు సాయిబాబా, పాలడుగు భాస్కర్, టియుసియు నాయకురాలు ఎస్.ఎల్. పద్మ, బిఆర్‌టియు నాయకులు రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నా రు.

**కార్మికలోకం ఎన్నికల వేళా రాజకీయ పరిణితి చూపితే అధికారం ఎర్ర జెండాలదే : కూనంనేని సాంబశివరావు**

ఈ ర్యాలీని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ యావత్తూ కార్మిక వర్గ వ్యతి రేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో 35 కోట్లమంది భాగస్వామ్యమై విజయవంతం చేశారని తెలిపారు. సమస్యలు వచ్చినప్పుడు కార్మికు లు రోడ్ల పైకి రావడమే కాదు..ఎన్నికలప్పుడు రాజకీయ పరిణితి చూపి రాజకీయ నిర్ణయం చేయాల్సిన సమయంలో మన పాత్ర ఎక్కడ ఉందని ఆలోచన చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సరైన ఆలోచన చేస్తే గద్దే మీద ఎర్రజెండ పార్టీలు ఉంటాయని, బుర్జువా పార్టీలు ఇంటి బాట పడుతాయని సూచించారు. లేకపోతే దేశం మొత్తం ప్రైవేట్‌పరం అవుతుందని హెచ్చరించారు. ఇప్పటికే సగానికి పైగా ప్రైవేట్ రంగ సంస్థలకు అప్పజెప్పగా, ఉన్న వాటిలోను పైకి మాత్రమే ప్రభుత్వరంగ సంస్థలన్న బోర్డు కనిపిస్తుంది తప్ప వాటిలో పనిచేసేవారంతా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులే అధికమని తెలిపారు. మేడే స్ఫూర్తితో బ్రిటిష కాలంలోనే పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానా న్ని ఇప్పుడు బిజెపి ప్రభుత్వం 10 గంటలకు పెంచింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం ప్రధానమంత్రి మోదీ బూట్లలో అడుగులు వేస్తూ 10 గంటల విధానాన్ని అమలు చేస్తూ జిఒ జారీ చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి, ఆర్‌టిసిని, కేంద్ర ప్రభుత్వం రైల్వే, బ్యాకింగ్, ఇన్సురెన్స్ తదితర ప్రభుత్వ రంగ సంస్థలే కాకుండా చివరికి రక్షణ రంగాన్ని సైతం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టి కేవలం పరిపాలన రంగాన్ని మాత్రం వారి చేతుల్లో పెట్టుకున్నరన్నా రు. అమెరికాలో ఇటీవల ట్రంప్‌ను గెలిపించిన ఎలాన్ మాస్క్ అనే వ్యక్తి.. ఇప్పుడు ట్రంప్ పరిపాలనకు పనికి రావు, ఇక తనే పరిపాలన చేస్తానన్ని ప్రకటించడాన్ని గుర్తు చేశారు.

**నల్లా చట్టాలతో శ్రమ దోపిడి : రంగారెడ్డి**

సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకువచ్చి కార్మికుల శ్రమదోపిడీకి పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 8 గంట ల పని విధానాన్ని మార్చి ఇక 12 గంటలు పని చేయాలని బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని కార్మికుల తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. తక్షణమే దీనిని ఉపసంహారించుకోవాలని రంగారెడ్డి డిమాండ్ చేశారు.

**ఈ సమ్మె మోదీకి ఓ హెచ్చరిక : పశ్యపద్మ**

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ మాట్లాడుతూ కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అమలుచేస్తే సహించబోమంటే దేశవ్యాప్తంగా కోట్లాది మంది కార్మికులు, కర్షకులు, నిరుపేద ప్రజలు రోడ్లపైకి వచ్చి ప్రధాని మోదీ హెచ్చరికలు చేశారన్నారు. ఈ హెచ్చరికలను పట్టించుకోకపోతే వచ్చే ఎన్నికల్లో పాలకులకు తగిన గుణపాతం తప్పదని పేర్కొన్నారు. తక్షణమే 4 లేబర్ కోడ్లను రద్దు చేయడం తో పాటు పంటలకు గ్యారంటీ చట్టం, రైతుల రుణమాఫీ చట్టంచేయాలని, విద్యుత్ సవరణ చట్టం వెనక్కి తీసుకోవాలని పశ్యపద్మ డిమాండ్ చేశారు.

**బిఎంఎస్ ఎవరీ పక్షమో స్పష్టం చేయాలి : ఎం. నరసింహ**

ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ మాట్లాడుతూ కార్మికుల కోసమే తాము పనిచేస్తున్నామని చెప్పుకుంటున్న బిఎంఎస్ కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టిన సార్వత్రిక సమ్మెలో ఎందుకు భాగస్వామ్యం కాకుండ కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు మద్దతు ఇచ్చిందో కార్మిక వర్గానికి చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కోడ్ల రూపంలో తీసుకువచ్చిన చట్టాలన్ని యాజమాన్య అనుకూలమైనవి వీటిని ప్రతి ఒక్కరూ పోరాటాలని ఆయన కోరారు.

**కార్మికోద్యమంలో ఈ సమ్మె ఓ మైలు రాయి : సాయిబాబా**

సిఐటియు నాయకులు సాయిబాబా మాట్లాడుతూ భారత కార్మికోద్యమంలో ఈ సార్వత్రిక సమ్మె మరో మైలురాయిగా నిలవబోతోందన్నారు. ఈ సమ్మె ద్వారా కార్మిక వర్గం కేవలం కేంద్ర ప్రభుత్వానినే ఢీకోనడం కాదని, కార్పొరేట్ సంస్థలు, బహుళ జాతి కంపెనీలు. ఫైనాన్స్ సంస్థలను ఢీకొట్టడమన్నారు. అంతర్జాతీయ కార్పొరేట్ శక్తులకు లొంగిపోయిన కేంద్ర ప్రభుత్వం భారత కార్మిక వర్గానిక ఆ వర్గాలకు బానిసలుగా మార్చాలని చూస్తుందోన్నారు. అయితే కార్మిక లోకం దానిని ఎదురించి నిలబడిందని, ఈ పోరాటం కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్‌లో తమ సత్తా చూపుతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. టి.ఎస్.ఎల్. పద్మ, రాంబాబు యాదవ్, వెంకన్న, టి.సాగర్ తదితరులు మాటాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను ఉపసంహరించుకునేంత వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## వరల్డ్ ఎక్స్‌పో–2025లో ఆకర్షణగా భారత్ రైల్వే

**ప్రజాపక్షం/హైదరాబాద్:** జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పో 2025లో వందే భారత్, చీనాబ్ వంతెనలు ప్రముఖ ఆకర్షణగా నిలిచాయి. వందే భారత్ అద్భుతమైన ప్రయాణానికి జపనీస్ సందర్శకుల నుండి ప్రశంసలు అందుతున్నాయి. ఒసాకా తీరప్రాంతంలోని ఒక కృత్రిమ ద్వీపమైన యుమేషిమాలో జరిగిన వరల్డ్ ఎక్స్‌పో–2025 ఏప్రిల్ 13న ప్రారంభమైంది ఇది అక్టోబర్ 13 వరకు కొనసాగుతుంది, ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది సందర్శకులు వస్తున్నారు. ఉత్సాహభరితమైన అంతర్జాతీయ ప్రదర్శనల మధ్య ఇండియన్ పెవిలియన్, ముఖ్యంగా భారతీయ రైల్వేలకు అంకితమైన విభాగం, ప్రశంసల కేంద్ర బిందువుగా మారింది. ప్రదర్శనలో, జమ్మూ, కాశ్మీర్‌లోని చీనాబ్ నదిపై ఎగురుతున్న ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చీనాబ్ వంతెన, ఐకానిక్ అంజి ఖాద్ వంతెన, సవాలుతో కూడిన హిమాలయ భూభాగంలో భారతదేశపు మొట్టమొదటి కేబుల్ స్టేట్ రైలు వంతెన, భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌లలో మరిన్ని తాజా పురోగతులు స్థిరమైన చలనశీలతకు భారత రైల్వే ఘనతను చాటుతున్నాయి.






# యాభైయేళ్ళ మఖ్దూంభవన్‌కు నూతన శోభ

## నేడు నవీకరించిన భవన ప్రారంభం

బొమ్మగాని కిరణ్‌కుమార్

నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నేటి తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌ను నిర్మించి యాభై ఏళ్ళు కావొస్తుంది. సాంకేతికంగా వచ్చే ఏడాది ఆగస్టు నాటికి స్వర్ణోత్సవం. అయితే, తొలుత ఆరు నెలలలోగా మూడంతస్తుల భవనాన్ని పూర్తి చేయాలని భావించినప్పటికీ, ఆ ప్రణాళికను విస్తరించి ఐదంతస్తుల భవనాన్ని శంకుస్థాపన చేసిన రెండేళ్ళకు(1976లో) ప్రారంభించారు. దీంతో రెండేళ్ళ నిర్మాణ పనులను కలుపుకుంటే మఖ్దూంభవన్ నిర్మించి అర్ధ శతాబ్దం గడిచినట్లుగా భావించవచ్చు. కష్టజీవులు, కార్మికుల చెమట చుక్కలతో నిర్మితమైన మఖ్దూంభవన్ భవిష్యత్తులో అనేక దశాబ్దాల పాటు ఉద్యమ కేంద్రంగా భాసిల్లేందుకు నూతన జవసత్వాలు సంతరించుకున్నది. గత ఏడాది కాలంగా చేపట్టిన నవీకరణ పనులు పూర్తయ్యి, గురువారం నాడు ప్రారంభానికి సిద్ధమైంది. ఈ చారిత్రక సందర్భంగా మఖ్దూం భవన్ నిర్మాణ ఘట్టాన్ని ఒకసారి గుర్తు చేసుకుందాం.

### చిరకాల వాంఛ

ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు ముందు హైదరాబాద్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ హైదరాబాద్ కేంద్రంగా, ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ విజయవాడ కేంద్రంగా పనిచేసేవి. 1956లో ఉభయ తెలుగు రాష్ట్రాలు విలీనమై ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత సిపిఐ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్‌లో అద్దె భవనాలలో కొనసాగేది. పార్టీ విస్తృతి, ప్రజానీకంపై ప్రభావం పెరగడంతో, ప్రజోద్యమాలకు దన్నుగా స్వంత రాష్ట్ర కార్యాలయం అవసరమని 1970ల్లో నాయకత్వం నిర్ణయానికి వచ్చింది. వెన్వెంటనే హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో మఖ్దూంభవన్‌కు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ సంస్థానంలో ట్రేడ్ యూనియన్‌ల నిర్మాత, ప్రముఖ కవి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చి త్రిమూర్తులలో ఒకరైన కీర్తి శేషులు కామ్రేడ్ మఖ్దూం మొహియొద్దీన్ పేరును రాష్ట్ర పార్టీ కార్యాలయానికి పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట సేనాని రావి నారాయణరెడ్డి చేతుల మీదుగా ఈ భవనానికి 1974 ఫిబ్రవరి 17వ తేదీన శంకుస్థాపన చేయబడింది. ఆ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ "ఈ భవనానికి మఖ్దూం పేరు పెట్టడం సముచితంగా ఉన్నదని, పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో ట్రేడ్ యూనియన్‌లు ఏర్పాటు చేసిన మొట్టమొదటి వ్యక్తి ఆయనేనని" కొనియాడారు. నాటి కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు నీలం రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన శంకుస్థాపన సభలో సుమారు 300ల మంది పార్టీ ముఖ్యులు, మద్దతుదారులు హాజరయ్యారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న తమ్మారెడ్డి సత్యనారాయణ సభకు స్వాగతం పలుకుతూ చిరకాల వాంఛ ఈనాటికి నిర్దిష్ట రూపం తీసుకుంటున్నదని, ఈ సంవత్సరం ఆఖరుకే భవన నిర్మాణం పూర్తవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

### దన్నుగా నిలిచిన కార్మికులు, సామాన్యులు

శంకుస్థాపన సభకు అధ్యక్షత వహించిన నీలం రాజశేఖరరెడ్డి ప్రసంగిస్తూ




"చిత్రమైన విషయమేమిటంటే కమ్యూనిస్టు పార్టీకి బ్యాంకు బ్యాలెన్సు ఎప్పుడూ లేదు. అయితే తన కార్యక్రమాల నిర్వాహణకు అది ప్రజల నుంచి ఎప్పుడవసరం ఉందంటే అప్పుడు డబ్బులు సేకరించగలదని, అలా సేకరించగలగడానికి ప్రధాన కారణం పార్టీ ప్రజల మధ్య ఒకరుగా మెలగడం, వారి సంక్షేమం కోసం పోరాడడమే " అని పేర్కొన్నారు. ఆయన అన్నట్లుగానే శంకుస్థాపన చేసిన కార్యక్రమంలోనే భూరి విరాళాల హామీలు వెల్లువెత్తాయి. అప్పటికప్పుడు విరాళాలుగా సానుభూతిపరులు, ప్రజలు, ప్రజాసంఘాలు రూ.57 వేలు ప్రకటించగా, సింగరేణి బొగ్గు గని కార్మికులు రూ.2 లక్షల వాగ్దానం చేసి అగ్రభాగాన నిలిచారు. అదీ ప్రజల్లో కమ్యూనిస్టు పార్టీపై ఉన్న అంచంచల ప్రేమాభిమానాలకు నిదర్శనం. అదే బాటలో ఇతర కార్మిక సంఘాలూ నడిచాయి. జిల్లాల్లో పార్టీ ఒక్క రూపాయి కూపన్ల ద్వారా విరాళాలను సేకరించారు. ఒకవైపు ఆర్థిక సాయం అందిస్తూనే, మరోవైపు శ్రమదానానికీ పోటీ పడ్డారు. యలమంచిలి చంద్రశేఖరరావు (చంద్రం) నిర్మాణ బాధ్యత నిర్వహించారు. విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలు, ఒక్కో రోజు చొప్పున వంతులవారీగా మఖ్దూంభవన్ నిర్మాణంలో ఉత్సాహంగా ఇటుకలు, కంకర మోసి తామూ భాగస్వాములైనందుకు సంతోషించారు.


### ఐదంతస్తుల అరుణశోభిత భవనం


రెండేళ్ళలో ఐదంతస్తుల అరుణశోభిత మఖ్దూంభవన్ సిద్ధమైంది. మొదటి అంతస్తులో పార్టీ రాష్ట్ర కార్యాలయం, రెండు, మూడు అంతస్తులలో గదులు, నాలుగవ అంతస్తులో సుమారు 300 మందికి సరిపడ సమావేశ మందిరం పూర్తయింది. అప్పట్లోనే లిఫ్ట్ ఏర్పాటైంది. బహుశా ఆరోజుల్లో హైదరాబాద్ నగరంలో లిఫ్ట్ కలిగిన అతి కొద్ది భవనాలలో మఖ్దూంభవన్ ఒకటి. 1976 ఆగస్టు 4వ తేదీన మఖ్దూంభవన్‌ను నాటి భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు ప్రారంభించారు. మఖ్దూం భవన్ ప్రారంభం రోజునే రాష్ట్ర పార్టీ సిపిఐ జాతీయ సమితి సమావేశాలకు ఆతిథ్యం ఇచ్చింది.

గడిచిన ఐదు దశాబ్దాలలో మఖ్దూంభవన్ అనేక చారిత్రాత్మక పోరాటాల రూపకల్పనకు, రాజకీయ ఘట్టాలకు కేంద్రంగా నిలిచింది. బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమానికి దన్నుగా నిలిచింది. నిరసన ఉద్యమాల కార్యస్థానం ధర్నా చౌక్‌లో ధర్నాలపై విధించిన నిషేధ వ్యతిరేక పోరాటాలకు వేదికైంది. పాత భవనాన్ని నవీకరించుకొని, భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలకు కేంద్రంగా నిలిచేందుకు మఖ్దూం భవన్ కొత్తరూపం సంతరించుకుంది.

*'హయాత్ లే కే చలో,*
*కాయనాత్ లే కే చలో,*
*చలో తో సారే జమానే*
*కో సాథ్ లే కే చలో'*
*("జీవితాన్ని తీసుకువెళ్ళు,*
*విశ్వాన్ని తీసుకువెళ్ళు,*
*ముందుకు వెళ్ళు, ప్రపంచాన్ని*
*వెంటబెట్టుకుని ముందుకు వెళ్ళు')*
*అనే మఖ్దూం కవిత స్ఫూర్తితో...*

మఖ్దూంభవన్‌కు శంకుస్థాపన చేసిన 17-2-1974 నాటి వార్త





1976 ఆగస్టు 4న మఖ్దూంభవన్ ప్రారంభిస్తున్న నాటి సిపిఐ ప్రధాన కార్యదర్శి చండ్ర రాజేశ్వరరావు, అనంతరం సభలో ప్రసంగిస్తున్న తమ్మారెడ్డి సత్యనారాయణ. వేదికపై సిపిఐ నాయకులు రావి నారాయణరెడ్డి, శ్రీపాద అమృత్ డాంగే, ఎస్.కె.కృష్ణన్, ఎం.ఎస్.గోవిందన్ నాయర్, ఎస్.కుమారన్

## నేడు మఖ్దూంభవన్ పునర్ నిర్మాణ భవన ప్రారంభోత్సవం

### ప్రారంభించనున్న సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి

### ముఖ్య అతిథిగా జాతీయ కార్యదర్శి డి.రాజా

**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన పునర్ నిర్మాణ భవన ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఉదయం 11 గంటలకు జరగనుంది. సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి సురవరం సుధాకర్ రెడ్డి భవనాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్‌పాషా, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు హాజరు కానున్నారు .



## ఎరువుల కేటాయింపులో కేంద్రం వివక్ష

### రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రానికి ఎరువుల కేటాయింపుల్లో కేంద్రం వివక్ష చూపుతోందని తెలంగాణ వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఏ పంటలు పడుతున్నాయో, ఏ రకమైన ఎరువులు కావాలో కేంద్రానికి తెలియదా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఈ సమయంలో ఇబ్బందిపెట్టడం సరికాదని హితవు పలికారు. హైదరాబాద్‌లోని బిఆర్‌కె భవన్‌లోని రైతు కమిషన్ కార్యాలయంలో కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి, గడుగు గంగాధర్, భవనీరెడ్డిలతో కలిసి చైర్మన్ కోదండరెడ్డి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా, ఎరువుల పరిశ్రమలు.. కేంద్రం చేతుల్లో ఉంటాయని గుర్తుచేశారు. ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణం గా కేటాయించిన ఎరువులను సకాలంలో పంపించాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఎరువుల కోసం ఢిల్లీకి వెళ్లారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వడమే కాదు, దానికి తగ్గట్టుగా ఆర్థిక సాయం చేసి ప్రోత్సహించాలన్నారు. ఇక పంటల్లో జన్యు మార్పిడి అనేది ప్రపంచానికే ప్రమాదమని హెచ్చరించారు. గత 10 ఏళ్ల కాలంలో విత్తనోత్పత్తి చేసే రైతులు అనేక ఇబ్బందులకు గురికాగా, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే రైతు కమిషన్ ఏర్పాటు చేయడం ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి బాటలు వేసిందన్నారు. విత్తనోత్పత్తికి రైతులను మల్టీనేషనల్ కంపెనీలు మోసంచేస్తే నష్టపోయిన 671మంది రైతులకు నష్టపరిహారం కింద ఈ నెల 7న ములుగు జిల్లా వాజేడు మండలం నాగారం గ్రామంలో రూ.4 కోట్ల చెక్కుల పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో మళ్లీ ఆదర్శరైతు వ్యవస్థను తీసుకురానున్నామని, ప్రతి గ్రామానికి ఒక ఆదర్శరైతు ఉండేలా ప్లాన్ చేస్తున్నామని కోదండరెడ్డి వెల్లడించారు. రైతు కమిషన్ సభ్యులు కెవిఎన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు యూరియా వాడకం తగ్గించుకుంటే మంచిదన్నా రు. మరో సభ్యురాలు భవానీరెడ్డి మాట్లాడుతూ ములుగు జిల్లాలో నష్టపరిహా రం ఇప్పించడంలో రైతు కమిషన్ కృషి ఎంతగానో ఉందన్నారు. దేశ చరిత్ర లోనే ఇది మొదటిసారి అని చెప్పుకొచ్చారు.

## ఘనంగా ఎఎంవిఐల పాసింగ్ ఔట్‌పరేడ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** కాలుష్య నివారణ కోసం హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్, సిఎన్‌జి, ఎల్‌పిజి వాహనాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాజ్ బహదూర్ వెంకటరామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీ లో శిక్షణ పొందిన 96మంది ఎఎంవిఐల పాసింగ్ ఔట్ పెరేడ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఎఎంవిఐ ల నుండి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. దేశంలో రవాణా శాఖలో నియామకం అవుతున్న వారందరికీ మీరు రోల్ మోడల్ గా ఉండాలని అన్నారు. జిల్లా అధికారుల తో సమన్వయం చేసుకుని మంచి పేరు తెచ్చుకుంటూ పని చేయాలని సూచించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి రవాణా శాఖ లో పలు కీలక పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఇప్పటికే 113 ఎఎంవిఐ పోస్టులు, 54 రవాణా కానిస్టేబుల్ పోస్టులు,10 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ప్రక్రియ పూర్తయిందన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘన చేస్తున్న వారిపై ఎన్ ఫోర్స్‌మెంట్ చేస్తూ కఠినంగా వ్యవహరించాలని అన్నారు. రవాణా శాఖ లో అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రజల కు సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఎఐ తీసుకొచ్చి వెహికిల్ ఫిట్‌నెస్ చేస్తున్నామని, మీరు రవాణా శాఖ డిపార్ట్‌మెంట్‌లోకి రావడం వల్ల శాఖ మరింత పటిష్టం అయిందని అన్నారు. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలలో గాయపడితే క్యాష్ లెస్ ట్రీట్‌మెంట్ తీసుకురావడం మంచి పరిణామమన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించేలా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. నాలుగు నెలల శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎఎంవిఐలకు అవార్డులను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్తి, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, జెటిసిలు, రవాణా శాఖ అధికారులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రానున్న జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. బిఆర్‌ఎస్ గ్రేటర్ హైదరాబాద్ మైనార్టీ సమావేశం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ కెసి ఆర్ ఉన్నప్పుడు మైనార్టీలు సంతోషంగా ఉన్నారని, వారికి షాదీ ముబారక్, కెసిఆర్ కిట్, మైనార్టీ విద్యా సంస్థలు, అందరికీ ఇంగ్లీష్ మీడియం విద్య అందించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోనికి వస్తే మైనార్టీ సబ్ ప్లాన్ తీసుకొస్తా మన్న హామీని విస్మరించిందని ఆరోపించారు. సెక్యులర్ ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రభుత్వం 20నెలలు గడుస్తున్నప్పటికీ ఒక్క మైనార్టీ నాయకునికి కూడా మంత్రిగా అవకాశం ఇవ్వలేకపోయిందని ఆరోపించారు. మాజీ మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో మైనార్టీలకు గురుకులాల్లో మంచి విద్య లభించిందన్నారు. ఎంఎల్‌ఎ తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడు తూ మైనార్టీలకు కెసిఆర్ చేసినంత మేలు ఎవ్వరు చేయలేదన్నారు.



## ప్రభుత్వ బడి విద్యార్థులకు 'మోదీ కిట్స్'

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమాజానికి సేవ చేయాల నే తనను ఎప్పటికప్పుడు స్ఫూర్తి నింపిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని, వారి బాటలో నడుస్తూ చేతనైన సాయం చేస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో టెన్త్ చదివే విద్యార్థులకు మోదీ కానుకగా 20వేల సైకిళ్లను స్వయం గా కొనుగోలు చేసిన బండి సంజ య్ వాటిని దశలవారీగా పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకిళ్ల పంపిణీ మోదీ గిఫ్ట్ అని, అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మోదీ కిట్స్ ను అందజేస్తామని స్పష్టం చేశారు.

సైకిళ్ల పంపిణీ ఆలోచన ఇచ్చిందే జిల్లా కలెక్టర్ అని తెలిపారు. కార్పొరేట్ కంపెనీల యజమానుల సొమ్ముతో సిఎస్సార్ ఫండ్ కింద ఇచ్చిన నిధులతో సైకిళ్లను కొనుగోలు చేసి పంపిణీ చేస్తున్నానని పేర్కొన్నారు. కష్టాలు తెలిసిన వ్యక్తిని కాబట్టే విధ్యార్థుల ఇబ్బందులను తెలుసుకుని సైకిళ్లను పంపిణీ చేస్తున్నానని తెలిపారు.



## ఎరువుల కొరత అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఎరువుల కొరతను అధిగమించేందుకు జిల్లాల వారీగా పంట సాగు, ఎరువుల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలకు సిద్ధం చేసుకుని ఉన్న యూరియా నిల్వలను వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా కేంద్రం కేటాయించిన ఎరువులు సకాలంలో వచ్చేలా నిరంతరం కేంద్ర అధికారులతో సంప్రదింపులు జరపాలని సూచించారు. యూరియా కొరత పేరుతో ఏ డీలరైనా అధిక ధరలకు అమ్మి నా, ఇతర ఉత్పత్తులకు లింకు పెట్టినా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జెపి నడ్డాను కలిసి రాష్ట్రానికి నెలవారీగా కేటాయించిన యూరియాను, ప్రణాళిక ప్రకారం ఇవ్వాల్సిందిగా కోరిన నేపథ్యంలో కేంద్రం నుంచి ఎరువులు సరఫరాలు జరుగుతాయని ఆశిస్తున్నామని, ఇందుకు అనుగుణంగా జిల్లాల వారీగా ప్రణాళిక సిద్ధం చేసుకుకోవాలని తెలిపా రు. దిగుమతి యూరియా కొరత ఉన్ననేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల కంపెనీ నుంచి కేటాయించిన 30 వేల మెట్రిక్ టన్నులను 60వేల టన్నులకు పెంచాల్సిందిగా విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం రైతుల అవసరాల మేరకు నిల్వలున్నాయని, రైతులు అవసరమున్న లేకపోయిన యూరియాను కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో కొంత ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అంతకు ముందు జిల్లాలవారీగా యూరియా లభ్యత, రోజువారీ కొనుగోళ్ల వివరాలను అధికారులు మంత్రికి వివరించారు.


**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం**
మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా.

Lr.No.F1/PMC/78/2025-26, ఆసక్తి వ్యక్తీకరణ నోటీసు తేది: 09.07.2025

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 26 వార్డుల నుండి **చికెన్, మటన్ మరియు చేపల వ్యర్థాలను సేకరించడానికి** ఆసక్తిగల ఏజెన్సీలు / వ్యక్తుల నుండి సీల్డ్ కొటేషన్లను ఆహ్వానించడమైనవి. అమలులో ఉన్న నిబంధనల ప్రకారం **రూ.5.00 లక్షలకు** తక్కువ కాకుండా ప్రాథమిక ధరతో వ్యర్థాలను శాస్త్రీయంగా పారవేయడం కోసం కొటేషన్లు, కమిషనర్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పేరు మీద **రూ.10,000.00** తిరిగి ఇవ్వబడనివి మొత్తం డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు కొటేషన్లను సమర్పించండి. **గమనిక:** ఆసక్తిగల ఏజెన్సీలు/వ్యక్తులు ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ నుండి అధికార పత్రం / అవగాహన ఒప్పందంతో పాటు కొటేషన్లను సమర్పించాలి. **కొటేషన్ల దాఖలుకు ప్రారంభ తేది:** 09.07.2025న ఉ.11.00గం.లకు, **కొటేషన్ల దాఖలుకు ఆఖరి తేది:** 18.07.2025న మ.03.00గం.ల వరకు, **కొటేషన్ల ప్రారంభం:** 18.07.2025న సా.04.00గం.లకు, మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన నెం. 7331164038 & 7331164056 లేదా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, పీర్జాదిగూడ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా.

**సం/- కమిషనర్,**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

DIPR R.O. No. : 4764-PP/CL/ADVT/1/2025-26, Date: 09-07-2025

**శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానము**
వెలిమినేడు గ్రామం, చిట్యాల మండలము, నల్లగొండ జిల్లా.

లేఖ నెం.యస్.యస్.టి/2025, టెండర్ - కం - బహిరంగ వేలముల ప్రకటన తేది: 09.07.2025

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! సదరు దేవస్థానమునకు సంబంధించిన బహిరంగ వేలము ది:15.07.2025 మంగళవారము రోజున ఉ.11.00 గం.లకు దేవాలయ ప్రాంగణం నందు దేవాదాయ శాఖ అధికారుల సమక్షములో నిర్వహించబడును.

| క్ర.సం. | వేలము వివరము | డిపాజిట్ డి.డి / నగదు | కాలపరిమితి |
|---|---|---|---|
| 1. | కొబ్బరికాయలు, పూజాసామాగ్రి, లడ్డూ, పులిహోర ప్రసాదములు & కొబ్బరి చిప్పలు సేకరించుకొను హక్కు | 2,00,000/- | 16.07.2025 నుండి 15.07.2026 వరకు (1 సం॥) |

కావున పైన తెలిపిన టెండర్ - కం - బహిరంగ వేలం నిర్వహించుటకు ఒక గంట ముందు ఆసక్తిగలవారు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనగలరని కోరనైనది. ఇతర వివరములకు మొబైల్ నెంబర్ **9703662667** సంప్రదించగలరు.

ఇట్లు, సిరికొండ నవీన్
కార్యనిర్వహణాధికారి

DIPR R.O. No. : 4777-PP/CL/ADVT/1/2025-26, Date: 09-07-2025

ప్రజాపక్షం
గురువారం, 10 జులై

# మోదీ ప్రభుత్వానికి హెచ్చరిక

జులై 9, 2025 దేశంలో శ్రమజీవుల ఐక్య పోరాటాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్‌డిఎ ముసుగులోని బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక, కార్పొరేట్ శక్తులకు దాసోహ విధానాలకు వ్యతిరేకంగా 30 నుంచి 40 కోట్ల మంది పారిశ్రామిక కార్మికులు, కర్షకులు, వివిధ జీవన రంగాలకు చెందిన శ్రమజీవులు "నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయ్–హా హక్కులు మాకివ్వు; కనీస వేతనాలు అమలు చెయ్; వ్యవసాయోత్పత్తుల గిట్టుబాటు ధరకు లీగల్‌గా గ్యారంటీ ఇవ్వు..." అని మోదీ ప్రభుత్వాన్ని నడిబజారులో నిలదీశారు. 2020 నవంబర్ 26న సార్వత్రిక సమ్మెలో సుమారు 25 కోట్ల మంది పాల్గొన్నట్లు అంచనా. కార్మికవర్గం త్యాగభరితమైన ఎన్నో పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు దోచిపెట్టేందుకై వడపోసి 4 కోడ్‌లుగా చట్టాలు తెచ్చిన ఈ కార్మిక, ప్రజా వ్యతిరేక ప్రభుత్వం గత ఐదారు సంవత్సరాల్లో ఎన్నిసార్లు కార్మికులు దేశవ్యాప్త ఆందోళనలు చేసినా, సమ్మెలు చేసినా తన మూర్ఖపు పట్టుదల వదలటం లేదు. వాటిని నోటిఫై చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఒత్తిడి పెడుతోంది, బుజ్జగిస్తున్నది, బెదిరిస్తున్నది. ఆ కోడ్‌లకు వ్యతిరేకంగా ఐక్య పోరాటం చేస్తున్న 10 కేంద్ర ట్రేడ్ యూనియన్‌లు, బ్యాంకింగ్, బీమా, డిఫెన్స్ (సివిల్), తపాలా వంటి స్వతంత్ర యూనియన్‌లతో ఏదో మొక్కుబడి చర్చలు మినహా శ్రమజీవుల సాధక బాధకాలను లోతుగా, సానుభూతితో చర్చించిన పాపాన పోలేదు. ప్రభుత్వంలో, ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, అనేక పథకాల అమలుకు స్కీం వర్కర్ల పద్ధతులు అమలు చేస్తూ సమాన పనికి సమాన వేతన చట్టాన్ని స్వయానా ఉల్లంఘిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నది. ఉద్యోగుల పెన్షన్‌తో జూదమాడుతున్నది. సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు తిలోదకాలిస్తున్నది.

ఇదేవిధంగా, దేశానికి అన్నం పెట్టే రైతులను మోదీ ప్రభుత్వం మోసగించింది. దేశంలో అతిపెద్ద ఉపాధి కల్పన రంగమైన వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తుల అజమాయిషీలోకి తెచ్చేందుకు తెచ్చిన మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను దేశ రైతాంగం ముక్త కంఠంతో వ్యతిరేకించారు. రెండేళ్లకుపైగా చరిత్రాత్మక ప్రతిఘటన పోరాటం చేశారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రైతుల ఓట్ల కోసం మోదీ 2023లో దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి ఆ చట్టాలను ఉపసంహరించుకున్నారు. ఏరు దాటినాక బోడి మల్లయ్య అన్నట్లు, వ్యవసాయోత్పత్తుల ఎంఎస్‌పికి లీగల్ గ్యారంటీ హామీని తుంగలో తొక్కాడు. దానికోసం రైతుల పోరాటం సాగుతోంది. బుధవారం సార్వత్రిక సమ్మెలో రైతులు కూడా పాల్గొని ఈ పోరాటానికి విస్తృతి కల్పించారు. వారితో పాటు వ్యవసాయ కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. సమ్మెలో పాల్గొనలేని రైల్వే, రవాణా, ప్రభుత్వ ఉద్యోగుల వంటివారు ప్రదర్శనల్లో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. సమ్మెలో పాల్గొనని బిజెపి యూనియన్ బిఎంఎస్‌కు చెందిన కార్మికులు తాము సమ్మెలో పాల్గొనలేకపోయినా వ్యతిరేకించటం లేదని ప్రకటించారు. ప్రభుత్వ రికార్డు ప్రకారం 16 వేలకు పైగా వర్కర్స్ యూనియన్లుండగా, 213 యూనియన్‌లు తాము సమ్మెలో పాల్గొనడం లేదని కార్మిక మంత్రిత్వ శాఖకు చెప్పారని ప్రభుత్వం, దాని అనుకూల మీడియా టముకులు మోగించుకుంటున్నది. అవి ఎన్ని? సముద్రంలో కాకిరెట్ట!

10 కేంద్ర ట్రేడ్ యూనియన్లు 2025 మార్చి 18న ఢిల్లీలో జరిగిన సదస్సులో 17 కోర్కెలపై మే 20న సార్వత్రిక సమ్మె జరపాలని పిలుపు ఇచ్చాయి. అయితే 'ఆపరేషన్ సిందూర్' కారణంగా సమ్మెను జులై 9కి వాయిదా వేశాయి. మార్చి నుంచి కార్మిక సంఘాలు వివిధ రూపాల్లో తమ కోర్కెలను విస్తృత ప్రచారం ఇచ్చాయి. ప్రతిపక్ష రాజకీయ పార్టీలన్నీ బలపరిచాయి. సమ్మె ప్రభావం ఆర్థిక వ్యవస్థ ప్రధాన రంగాలపై కనిపించింది. బ్యాంకింగ్, బీమా రంగాలు స్తంభించిపోగా, రవాణా, విద్యుత్ రంగాలకు అంతరాయం ఏర్పడింది. తపాలా, బొగ్గు గనుల రంగాలు కూడా ప్రభావానికి గురైనాయి. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం వంటి స్కీం వర్కర్స్, నరేగా శ్రామికులు కూడా సమ్మెలో పాల్గొన్నారు. నగరాలు, పట్టణాల్లో కార్మిక ప్రదర్శనలు హోరెత్తాయి.

బిజెపి మిత్రపక్షాల పాలనలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో కూడా సమ్మె విజయవంతంగా జరిగింది. మరో మిత్రపక్షం జెడియుతో కలిసి పాలన సాగిస్తున్న బీహార్‌లో ఎన్నికల సంఘం 'ముమ్మర ఓటర్ల రివిజన్'కు వ్యతిరేకంగా ఎన్‌డిఎ పార్టీలు ఈరోజు బంద్ పాటించాయి. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు. రాష్ట్రమంతటా ప్రజాజీవనం స్తంభించింది.

అన్ని రంగాల కార్మికులు, శ్రామికులు పాల్గొనడం, ప్రతిపక్షాలన్నీ బలపరచడం మోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై విస్తృతంగా ఉన్న అసంతృప్తిని తెలియజేస్తున్నది. ప్రభుత్వం ఇప్పటికైనా మొండితనం విడనాడి ట్రేడ్ యూనియన్‌లతో, స్వతంత్ర ఫెడరేషన్లతో, అసోసియేషన్‌లతో చర్చలు జరపాలి. పారిశ్రామిక రంగంలో సామరస్యం ఎంతైనా అవసరం. రైతాంగం కోర్కెలపై మాట నిలబెట్టుకోవాలి. 2015 నుంచీ ఈ ప్రభుత్వం సమావేశపరచని ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ త్రైపాక్షిక సమావేశాన్ని పిలవాలి. ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ హెచ్చరించినట్లుగా ఈ సమ్మె భవిష్యత్తులో మరింత తీవ్రమైన పోరాటాలకు నిస్సందేహంగా నాంది అవుతుంది.

# సమానత్వంపై బ్యాంక్ నివేదిక మోసపూరితం

గ్యాన్ పాఠక్

జులై 5, 2025 నాడు భారత ప్రభుత్వం ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వెబ్‌సైట్‌పై ''అసమానతను తగ్గించడంలో భారత్ గాథ''ను ప్రచురించింది. అందులో మూడు అంశాలున్నాయి–భారత్ 25.5 గినీ స్కోరుతో ఆదాయ సమానత్వంలో ప్రపంచంలో నాలుగవ స్థానంలో ఉంది; 2.దుర్భర దారిద్ర్యం 2022–23లో 2.3 శాతానికి తగ్గినట్లు ప్రపంచ బ్యాంక్ చెబుతోంది; 3. 2011–23 మధ్య 17.1 కోట్ల భారతీయులు దుర్భర దారిద్ర్యం నుంచి బయటపడ్డారు.

తమ ప్రభుత్వ సాఫల్యాలపై గొప్పలు చెప్పుకునేందుకై నిర్వచనాలు మార్చి, అంకెలు తారుమారు చేసి తప్పుడు సమాచారం సృష్టించడంలో ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం దిట్ట అనే అనుమానాలు ఎప్పుడూ ఉన్నాయి. తమ పనితీరుకు విశ్వసనీయత చేకూర్చేందుకు ఇతర సంస్థలను ఉట్టంకించడానికి నరేంద్రమోదీ ఆయన అధికారులు ఎంతో ఇష్టపడ

> *ఆ విధంగా వచ్చిన సగటు నెలసరి తలసరి వ్యయం అంచనా గ్రామీణ జనాభాలో కింది 5శాతం మందికి నెలకు రూ.1373, ఉన్నత స్థాయి 5 శాతం మందికి రూ.10,501. పట్టణ ప్రాంతాల్లో ఆ సంఖ్యలు వరుసగా రూ.2001; రూ.20,824. గణాం–కాలను తారుమారు చేసినాక కూడా అసమానత స్పష్టం. ఉచిత ఆహారం విలువను, లాప్‌టాప్, పిసిలు, మొబైల్ ఫోన్లు, సైకిళ్లు , చెప్పులు, ఆర్థిక సహాయం వంటి ఆహారయే–తర ఐటమ్‌లను కూడా డేటాలో చేర్చాక వచ్చిన పరిస్థితి అది.*

తారు. భారత్ ప్రపంచ బ్యాంకు డేటాను ఉట్టంకించడం తాజా ఉదాహరణ. ప్రపంచ బ్యాంకు తమ ''దారిద్ర్యం, అసమానత'' ప్లాట్ ఫాంపై ''ప్రభుత్వ గణాంక ఏజెన్సీల నుంచి పొందిన ప్రాథమిక గృహ సర్వేపై మా డేటా ఆధారపడింది'' అని పేర్కొన్నది. భారత ప్రభుత్వం, దాని సంస్థల తప్పుడు సమాచారాన్ని ప్రపంచ బ్యాంక్ కాపీ చేసి, పేస్ట్ చేసి, ఫార్వర్డ్ చేసినట్లయితే దాని అంచనా తప్పు అవుతుంది. దారిద్ర్యం, అసమానత, ఉపాధి భారతదేశాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, వాటికి అంతర్ సంబంధం ఉంది. వీటిపై భారత ప్రభుత్వ సమాచారాన్ని ఇప్పుడు చూద్దాం. ఈ అంశాలకు రాజకీయ ప్రాధాన్యత ఉండటంతో అవి ఎన్నికల్లో లేవనెత్తబడుతుంటాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మోదీ, ఇతర అధికారులు ఈ తప్పుడు గొప్పలే చెప్పుకున్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు కేంద్ర కార్మిక శాఖ కార్యదర్శి, కార్మిక మంత్రి, ప్రధానమంత్రి చెప్పుకున్నారు. ప్రభుత్వానికి సొంత డేటా లేనందున రిజర్వ్‌బ్యాంక్ కెఎల్ఇఎంఎస్ డేటా ఉట్టంకించారు. 2020–21, 2021–22 సంవత్సరాలు కోవిడ్–19తో ఆర్థిక వ్యవస్థ మూలన పడిన సంవత్సరాలు. ఆ రెండు సంవత్సరాల్లో ఉపాధి కల్పనపై రిజర్వు బ్యాంకు ఇచ్చిన సమాచారమే అదెంత తప్పుల తడకో తెలియజేస్తున్నది. ఉపాధిలో 2020–21లో 31.2 శాతం పెరుగుదల, 2021–22లో 11.9 శాతం పెరుగుదల ఉన్నట్లు ఆర్బిఐ తెలిపింది. జిడిపి వృద్ధి(–) 5.8గా తిరోగమనంలో ఉన్న 2020–21 లో ఉపాధి పెరగటం ఎంతో ఆశ్చర్యకరం.

ఉపాధి ప్రజలకు ఆదాయం ఇస్తుంది. అది బదులుగా దారిద్ర్యం, అసమానత తగ్గిస్తుంది. ఉపాధి కల్పనపై తప్పుడు సమాచారం దారిద్ర్యం అసమానతతో తగ్గుదలపై తప్పుడు సమాచారం ఇస్తాయి. ప్రభుత్వం ఉపాధి కల్పన డేటాలో 19 శాతం వేతనం చెల్లింపు లేని వ్యక్తులున్నారు. ఎవరు వీరు. ఇంట్లో పనులకు ఏదో కొంత సహాయపడే వారు!

ఇప్పుడు ప్రపంచ బ్యాంకు గినీ స్కోరు (25.5) తీసుకుందాం. తమ సమాచారం ప్రభుత్వం ఇచ్చిన డేటాపై ఆధారపడిందని బ్యాంకు చెప్పినందున ప్రభుత్వ డేటాలో తప్పులు బ్యాంక్ అంచనాను తప్పు చేస్తాయి. గినీ స్కోరు ఆధారంగా అసమానత లెక్కిస్తారు. భారత ప్రభుత్వం కొద్ది కాలం క్రితమే 'నిలకడైన అభివృద్ధి గమ్యం జాతీయ సూచిక చట్రం ప్రగతి నివేదిక, 2005'ను విడుదల చేసింది. 2024లోక్‌సభ ఎన్నికల తరుణంలో నీతి ఆయోగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ బివిఆర్ సుబ్రహ్మణ్యం దేశంలో దారిద్ర్యం 5 శాతం దిగువకు తగ్గిందని చెప్పారు. కాగా దుర్భర దారిద్ర్యం 2022–23లో 2.3 శాతానికి తగ్గినట్లు ప్రపంచ బ్యాంకును ఉట్టంకించిన ప్రభుత్వ ప్రకటన చెబుతున్నది. 2011–12లో దారిద్ర్యరేఖకు నిర్ధారించిన తలసరి వినిమయం రోజుకు రూ.32/–. దాన్ని ఆ రోజుల్లో మెజారిటీ ప్రజలు తిరస్కరించారు. తలసరి వినిమయానికి సంబంధించి భారత ప్రభుత్వ 2022–23 డేటాను గుణకార పద్ధతిలో హెచ్చించి నీతి ఆయోగ్ ఆ నిర్ధారణకు వచ్చింది. అపసవ్యమైన ఆ డేటాను భారతదేశానికి గిర్నీ స్కోర్ నిమిత్తం ప్రపంచం బ్యాంకు తీసుకుంది. తలసరి వినిమయ వ్యయం లెక్కింపునకు 2022–23 పద్ధతి మార్పు చేయబడింది. 2022–23 తలసరి వినిమయ వ్యయ సర్వే ఫలితాలను పోల్చి చూసేటప్పుడు ఈ మార్పులను పరిగణలోకి తీసుకోవాలని ఆ సర్వే హెచ్చరించింది కూడా. అయితే ఈ హెచ్చరికను ప్రపంచ బ్యాంకు ఏమాత్రం పాటించినట్లు లేదు.

తలసరి వినిమయ వ్యయ సర్వే 2022–23, పరిగణనలోకి తీసుకున్న వస్తువులను 2011–12లోని 307 నుంచి 405కు పెంచింది: పాత జాబితా నుంచి అనేక వస్తువులను తొలగించింది. సర్వే ఒక ప్రశ్నపత్రం బదులు మూడు ప్రవేశపెట్టింది . ఆహార వస్తువులపై, వినిమయ పదార్థాలు, సేవా ఐటమ్స్‌పై, మన్నిక గల వస్తువులపై వేర్వేరు ప్రశ్నాపత్రాలు ఉపయోగించింది. కుటుంబ ప్రత్యేకతలు, కుటుంబ సభ్యుల వయో వివరాలపై సమష్టి సమాచారం కోసం మరో ప్రశ్నపత్రం కూడా ఉంది. ఆ విధంగా డేటా సేకరించడం డేటా ఫలితాలను గుణాత్మకంగా మార్పు చేసింది. వినిమయం, దారిద్ర్యంపై మెరుగైన దృశ్యం చూపేందుకు అది ప్రభుత్వానికి ఉపకరించింది. క్షేత్రస్థాయిలో పరిస్థితులు క్షీణించినప్పటికీ అది దేశ గిర్నీ స్కోరుని మార్చింది. ఆ విధంగా వచ్చిన సగటు నెలసరి తలసరి వ్యయం అంచనా గ్రామీణ జనాభాలో కింది 5శాతం మందికి నెలకు రూ.1373, ఉన్నత స్థాయి 5 శాతం మందికి రూ.10,501. పట్టణ ప్రాంతాల్లో ఆ సంఖ్యలు వరుసగా రూ.2001; రూ.20,824. గణాంకాలను తారుమారు చేసినాక కూడా అసమానత స్పష్టం. ఉచిత ఆహారం విలువను, లాప్‌టాప్, పిసిలు, మొబైల్ ఫోన్లు, సైకిళ్లు , చెప్పులు, ఆర్థిక సహాయం వంటి ఆహారయేతర ఐటమ్‌లను కూడా డేటాలో చేర్చాక వచ్చిన పరిస్థితి అది. వస్తువు లేదా నగదు రూపంలో పేదలకిచ్చే సహాయం దారిద్ర్యాన్ని ఒకింత భరింపశక్యం చేస్తుంది గాని నిర్మూలించదని మనం అర్థం చేసుకోవాలి. అందువల్ల సహాయం విలువను దారిద్ర్య నిర్మూలనపై డేటా సృష్టించడానికి జత చేయడం తప్పు. ఒక మనిషి తన అస్తిత్వానికి సరిపడా సంపాదించడం మొదలుపెట్టినప్పుడే దారిద్ర్యం నిర్మూలన అవుతుంది. ప్రభుత్వ సహాయం, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన ఈ సందర్భంగా ప్రస్తావనార్హం.

ఆహార భద్రత చట్టం కింద అంచనా ప్రకారం 2012 –2013లో పేద ప్రజలు సుమారు 81 కోట్లు. పిఎంజికెవై ఉచిత ఆహార ధాన్యాలు ఇవ్వడం 2020–21లో ప్రారంభించింది. అది ఈరోజుకూ కొనసాగుతున్నది. 2029 వరకు కొనసాగుతుంది. పిఎంజికెవై కింద పేదల సంఖ్య ఎందుకు తగ్గటం లేదు. పైనివేదికలోని మూడవ

> *వస్తువు లేదా నగదు రూపంలో పేదలకిచ్చే సహాయం దారిద్ర్యాన్ని ఒకింత భరింపశక్యం చేస్తుంది గాని నిర్మూలించదని మనం అర్థం చేసుకోవాలి. అందువల్ల సహాయం విలువను దారిద్ర్య నిర్మూలనపై డేటా సృష్టించడానికి జత చేయడం తప్పు. ఒక మనిషి తన అస్తిత్వానికి సరిపడా సంపాదించడం మొదలు–పెట్టినప్పుడే దారిద్ర్యం నిర్మూలన అవుతుంది. ప్రభుత్వ సహాయం, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన ఈ సందర్భంగా ప్రస్తావ–నార్హం.*

అంశం 2011–2023 మధ్య 17.1 కోట్ల మంది భారతీయులు దుర్భర దారిద్ర్యం నుంచి బయటకు వచ్చారు. అదే నిజమైతే పిఎంజికెవై కింద పేదలు ఎందుకు తగ్గలేదు. జనాభా లెక్కల సేకరణలో జాప్యాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లయితే, జాతీయ ఆహార భద్రత చట్టం కింద మరో 14 కోట్ల మంది ఉచిత ఆహార ధాన్యాలకు అర్హులవుతారు. ఆహార ధాన్యాల ఉచిత సరఫరా వల్ల పేదలు దారిద్ర్యం నుంచి బయటకు వచ్చారనే మోదీ ప్రభుత్వ, ప్రపంచ బ్యాంకు ఊహ గణాంకాల తారుమారు మాత్రమే. అందువల్ల మోదీ ప్రభుత్వ ప్రస్తుత కథనం తప్పు. భారతదేశం సృష్టించిన తారుమారు డేటా ఆధారంగా ప్రపంచ బ్యాంకు తయారుచేసిన గినీ స్కోరు వాస్తవానికి మోసపూరితమైనది.

– (ఐపిఎ సర్వీస్)



## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు
# ఆరోగ్య భద్రత ఇవ్వండి

లేఖ

పవిత్ర గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉద్భవించినది సింగరేణి బొగ్గు గనుల సిరుల తల్లి. గోదావరి తెలంగాణకు సాగు త్రాగునీరు, పరిశ్రమలకు ఇతరత్రా ఉపయోగపడుతున్న విధముగా సింగరేణి కూడా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతున్నది. ప్రతి సంవత్సరం నిర్ణయించిన విధంగా టన్నుల కొద్దీ బొగ్గును ఉత్పత్తి చేసి గణనీయమైన లాభాలు గడిస్తున్నది. కానీ బొగ్గును ఉత్పత్తి చేసి లాభాలు గడించుటకు సర్వశక్తులు ధార పోసిన రిటైర్డ్ ఉద్యోగుల పట్ల సింగరేణి తల్లి కనికరం చూపడం లేదు. ఫలితంగా సరియైన వైద్య సౌకర్యాలు అందక అచేతన స్థితిలో బతుకుతున్నారు. దాదాపు పది సంవత్సరాల క్రితం కోల్ ఇండియా నిర్దేశించిన ఎనిమిది లక్షల బీమా పథకం ఈనాటికి కూడా కొనసాగిస్తున్నా దినదినం పెరుగుతున్న వైద్య ఖర్చులకు సరిపోవడం లేదు. సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్నది కోల్ ఇండియాతో సంబంధం లేకుండా మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని వివిధ వేదికల పైన సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేయడం జరిగినది ఆరోగ్య బిక్షపెట్టమని ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇతర మంత్రులకు అదేవిధంగా గత ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు కూడా పలుమార్లు విజ్ఞప్తి చేసినా సమస్యను పరిష్కరించలేదు. రాష్ట్ర గనులు, కార్మిక, ఫ్యాక్టరీలు ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించుటకు తప్పకుండా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినారు. మా ఈ బాధలను దృష్టిలో ఉంచుకొని సింగరేణి యాజమాన్యం సత్వరమే మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పిస్తుందని ఆశతో ఎదురుచూస్తుంటాం!

**– దండంరాజు రాంచందర్ రావు**
**సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు,**
**కాప్రా, హైదరాబాద్, 9849592958**

# ఎక్స్‌టార్షన్‌కు ఇక జైలే గతి!

## 'సివిల్' అంటూ గతంలో తప్పించుకున్న పోలీసులు

'సార్ మా భూమిని గూండాలు కబ్జా చేశారు. నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మేం పేదోళ్లం. మాకు న్యాయం చేయండి' అంటూ గతంలో ఎవరైనా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే.. 'ఇది సివిల్ కేసు. కోర్టుకు వెళ్లి తేల్చుకోండి. ఇందులో మేమేం చేయలేం' అంటూ పోలీసులు తప్పించుకునేవాళ్లు. కొందరు తమను బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బుల కోసం బెదిరిస్తున్నారని కంప్లయింట్ ఇస్తే.. 'మమ్మల్నేం చేయమంటారు' అని జవాబిచ్చేవారు. రౌడీల బెదిరింపులపై సమాచారమిచ్చినా లైట్ తీసుకునేవారు. కానీ ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహాజన్ వచ్చాక పరిస్థితి మారింది. ఆయన ఆదేశాలతో పోలీసులు యాక్టివ్ అయ్యారు. సివిల్ కేసులు అని తప్పించుకోకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అన్నీ పరిశీలించి.. అక్రమార్కులపై కేసులు నమోదు చేసి కటకటాల వెనక్కి పంపుతున్నారు. దీంతో సామాన్య ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

### 'రియల్'.. గుభేల్!

మొన్నటి వరకు కబ్జాల పర్వం కొనసాగించిన 'రియల్' అక్రమార్కుల ఇష్టారాజ్యానికి అఖిల్ మహాజన్ వచ్చాక బ్రేక్ పడింది. ప్రభుత్వ, ప్రైవేటు భూముల కబ్జా చేస్తున్న, అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్న కొంత మందిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడంతో రియల్ ఎస్టేట్‌లో అక్రమాలు చేసి కోట్లు సంపాదించిన వారి గుండెలు ఇప్పుడు గుభేల్ మంటున్నాయి. 2010లో ఖానాపూర్ శివారులో అటవీ భూమిని ప్లాట్లుగా చేసి విక్రయించిన కేసులో బీజేపీకి చెందిన ఓ కీలక నేతపై ఇటీవల పోలీసులు కేసు నమోదు చేసి కటకటాల వెనక్కి పంపారు. అంతేకాకుండా 'రియల్' మోసం కేసులో ఓ బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతను సైతం అరెస్ట్ చేశారు. మున్సిపాలిటీ ల్యాండ్‌ను ఫేక్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసి అమ్మేందుకు ప్రయత్నించిన వ్యక్తిపై సైతం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రభుత్వ స్థలాలు ఇప్పిస్తానని, ప్లాట్లు అమ్ముతానని చెబుతూ మోసం చేస్తున్న నిర్మల్ జిల్లా ఖానాపూర్ కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఓవ్యక్తిపై సైతం కేసు నమోదు చేశారు. అంతేకాకుండా ఓ దుకాణాన్ని అద్దెకు తీసుకొని.. మున్సిపాలిటీ నుంచి నంబర్ తీసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారిని సైతం జైలు ఊచలు లెక్కబెట్టేలా చేశారు. దీంతో ఇన్నాళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించిన రియల్ ఎస్టేట్ అక్రమార్కులు ఇప్పుడు సైలెంట్ అయ్యారు.

### 'ఎక్స్‌టార్షన్' చేస్తే అంతే సంగతులు..

వివిధ కారణాలు చూపెట్టి, బెదిరింపులకు గురి చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్న వ్యక్తులపైనా ఎస్పీ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఫిర్యాదులు రాగానే.. అన్ని పరిశీలించి నిజమని తేలితే వెంటనే ఎక్స్‌టార్షన్ చేసిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఓ స్కూల్ యాజమాన్యాన్ని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన కొందరు యువకులపై కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా తమను డబ్బుల కోసం బెదిరిస్తున్నారని వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఇప్పటి వరకు ఏడెనిమిది మంది విలేకరులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. పలువురిని రిమాండ్‌కు తరలించారు. పశువుల వాహనాలను ఆపి చంపుతానని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసిన ఆదిలాబాద్ పట్టణానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేశారు. వడ్డీల పేరుతో ప్రజల నడ్డి విరుస్తున్న వారిని సైతం గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు.

### రౌడీయిజంపై ఉక్కుపాదం

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అఖిల్ మహాజన్ ప్రత్యేక దృష్టి




సారించారు. ఇందుకోసం ముందుగా రౌడీయిజంపై ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగా సోషల్ మీడియాపై స్పెషల్ నజర్ పెట్టారు. కత్తులు, కటార్లు, తల్వార్లతో రీల్స్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిని గుర్తించి కటకటాల వెనక్కి పంపారు. అంతేకాకుండా జిల్లా కేంద్రంలో రౌడీషీటర్లతో రౌడీ మేళా సమావేశం నిర్వహించి వార్నింగ్ ఇచ్చారు. జనాలను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఎక్స్‌ట్రాలు చేస్తే ఊరుకునేది లేదని, ప్రవర్తన మార్చుకోకపోతే పీడీ యాక్టులు సైతం నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.

### వివిధ కేసులు సైతం..


ఎస్పీ నేతృత్వంలో జిల్లా పోలీసులు అనేక కేసులను ఛేదించారు. ఇచ్చోడ మండలంలో జరిగిన ఫేక్ సర్టిఫికెట్ స్కామ్‌ను సైతం వెలుగులోకి తీసుకొచ్చారు. పదివేలకు ఓ బాలికను విక్రయించిన కేసును సైతం ఛేదించారు. రేషన్ బియ్యాన్ని 25 కిలోల బ్యాగుల్లో ప్యాక్ చేసి ప్రైవేట్ దుకాణాల్లో విక్రయిస్తుండగా, దాడి చేసి పట్టుకున్నారు. వాహనాలకు మోడిఫైడ్ సైలెన్సర్లు బిగించి శబ్ద కాలుష్యం చేస్తుండగా.. అలాంటి సైలెన్సర్లను తొలగించి వాటిని నాశనం చేశారు. అంతర్రాష్ట్ర ఆటోల దొంగల ముఠాను సైతం అదుపులోకి తీసుకున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు ఎస్పీ అన్ని అంశాలపైనా దృష్టి పెడుతున్నారు. సైబర్ క్రైమ్స్‌ను నియంత్రించేలా అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి సోమవారం ఎస్పీ ఆఫీసులో ప్రజాఫిర్యాదుల విభాగం నిర్వహించి వందలాది మంది నుంచి కంప్లయింట్స్ స్వీకరిస్తున్నారు. వాటికి పరిష్కారం చూపేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ప్రతి చిన్నారి పాఠశాలకు వెళ్లేలా కృషి చేస్తున్నారు. మత్తు వల్ల జరిగే దుష్పరిణామాలపై అవగాహన కలిగేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 5కే రన్ సైతం నిర్వహించారు. వర్షాకాలంలో ఆదిలాబాద్ జిల్లాలో వరదలు వస్తే ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్తగా 20 మందితో డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసి వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. యువతులు, మహిళలు, చిన్నారుల భద్రత కోసం 'అభయ మై ట్యాక్సీ ఇన్ సేఫ్' అనే కార్యక్రమాన్ని చేపట్టి.. డ్రైవర్ల వివరాలు ఈజీగా తెలిసేలా మూడువేలకు పైగా ఆటోలను ఇందులో రిజిస్ట్రేషన్ చేయించారు. గిరిజన, మారుమూల గ్రామాల్లో 'పోలీసులు మీ కోసం' పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**– ఫిరోజ్‌ఖాన్**
**9640466464**


# లంబాడీల ప్రకృతి పండుగ సీత్లా

లంబాడీ గిరిజనులు ఎంతో పవిత్రతో జరుపుకునే పండుగే సీత్లా భవాని వేడుక. గిరిజన సంప్రదాయంలో లంబాడీలు జరుపుకునే తొలి పండుగ కూడా ఇదే. ప్రకృతిని ఆరాధిస్తూ.. కొలుస్తూ పంటలను, పశు సంపదను, తమకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని వేడుకుంటూ నిర్వహిస్తుంటారు. ఈ పండుగకు బోనాల వేడుకలకు సామీప్యత ఉండటం గమనార్హం. కలరా వంటి మహమ్మారులు ప్రబలకుండా కాపాడుతుందని బంజారాల నమ్మకం. తండాలో ఉన్న పశువులు, గొర్లు, మేకలు, కోళ్లు, పశుసంపద పెరగాలని, దూళ్ళకు పాలు సరిపోను ఉండాలని గడ్డి బాగా దొరకాలని క్రూర మృగాల బారిన పడకుండా ఉండాలని అటవీ సంపద తరగకూడదని, సీత్ల తల్లికి మొక్కులు తీర్చుకుంటారు. సీత్ల భవాని పండుగ ప్రపంచం మొత్తంలో నివసిస్తున్న లంబాడీలు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ. ఇలాంటి పండుగ తెలుగు పండుగల్లో ఎక్కడ చూసినా కనిపించదు. ఇది బంజారా ఔన్నత్యాన్ని చాటి చెబుతుంది. పంట పొలాలు సాగుచేసే క్రమంలో తొలిసారిగా వారి పండుగ ఆరంభమవుతాయి. హిందూ పండుగల్లో ఉగాది తొలి పండుగ ఎలా ఉందో అలాగే సీత్ల భవాని పండుగ బంజారాలకు తొలి పండుగ. ఈ పండుగను



వివిధ తండాల్లో ఆ తండా ప్రజలు పెద్ద మనుషులంతా కలిసి ఆషాఢమాసంలో ఒక మంగళవారం ఎంచుకొని సీత్ల పండుగను జరుపుతారు. ఇలా ప్రతి సంవత్సరం కేవలం మంగళవారం రోజు మాత్రమే జరపడం ఈ పండుగ ప్రత్యేకత, ఆనవాయితీ. లంబాడీల పండుగలో మొదటిది, ప్రధానమైనది దాటుడు, సీత్ల పండుగ. తండాల సరిహద్దుల్లోని పొలిమేర, కూడలి వద్ద సీత్ల భవానిని ప్రతిష్ఠిస్తారు. పురుషులంతా డప్పు వాయిద్యాలు వాయిస్తూ కోళ్ల మేకలతో, మహిళలు, యువతులు బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేసుకుంటూ అమ్మవారిని ప్రతిష్ఠించిన ప్రదేశానికి వెళ్తారు.. ఈ క్రమంలో అందరు కలిసి పాటలు పాడుతారు. సీత్ల భవాని దగ్గరకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. అమ్మవారికి నైవేద్యంగా గుగ్గిళ్లు, లాప్సి పాయసం సమర్పిస్తారు. కోళ్ల మేకలను బలి ఇచ్చి వాటిని పైనుంచి పశువులను దాటిస్తారు. అలా చేయడం వల్ల పిల్లాజెల్లా ఆరోగ్యంగా ఉండాలని, పాడి పంటలు బాగా పండుతాయని బంజారా నమ్మకం. దేవతను పూజించే క్రమంలో పెద్ద మనిషిని పూజారిగా ఉంచి అతని చేతుల మీదగా కార్యక్రమం నిర్వహించడం బంజారాల ఆచారం. ఎక్కువ పశు సంపద వృద్ధి చెందాలనీ, తండా ప్రజలందరినీ దేవత సల్లగా ఉండేలా దీవించాలనీ, పశువులకు ఎటువంటి రోగాలు రాకూడదనీ, ఎలాంటి దుష్ట శక్తులు రాకుండా ఉండాలనీ తండావాసులు వారి పశువులను ఒకేచోట చేర్చి అందరూ కలిసి భవాని దేవతను పూజిస్తారు. పశు సంపద కోసం, పశువుల ఆరోగ్యం కోసం తండా సౌభాగ్యం కోసం సీత్ల భవాని పూజ చేయడం ఆనవాయితీ. కలరా వంటి మహమ్మారులు ప్రబలకుండా కాపాడుతుందని బంజారాల నమ్మకం.

**– నరేష్ జాటోత్,**
**నల్గొండ, 8247887267**



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## టెక్సాస్ విలయంలో ఇంకా జాడ తెలియని 161 మంది

**111కు పెరిగిన మృతులసంఖ్య**

**ఆస్టిన్ :** గడచిన గురువారం టెక్సాస్ కెర్ కౌంటీలో భారీవర్షాలు, చరిత్రాత్మక వరద విలయంలో కౌంటీలవారీగా తేల్చిన గణాంకాల ప్రకారం, మృతులసంఖ్య బుధవారంనాటికి 111కు చేరుకుంది. ఒక్క కెర్‌విల్లే కౌంటీలోనే 90 మంది పౌరులు మరణించారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన 161 మంది పౌరుల జాడ ఇప్పటికీ తెలియరాలేదు. వారికోసం ఎన్నాళ్ళైనా చివరివరకూ గాలింపు చర్యలు కొనసాగిస్తామని అధికారులు ప్రకటించారు. గ్వాడలుపే నది ఒడ్డున సమ్మర్ క్యాంప్‌లో ఉన్న బాలికలు 27 మంది, వారి శిక్షకులు, టీచర్లు కూడా వరదలో కొట్టుకుపోయి మరణించారు. ఒక్క టెక్సాస్‌లోనే కాకుండా పొరుగున న్యూ మెక్సికోలో కూడా మంగళవారం సంభవించిన వరదల్లో ముగ్గురు మరణించారు. న్యూమెక్సికోలో 8.8 సెంటీమీటర్ల వర్షం కురిసింది. మొత్తం 250మంది సిబ్బంది గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. హెలికాప్టర్లను, బోట్లను ఉపయోగిస్తున్నారు. గడచిన 100 సంవత్సరాల చరిత్రలో ఇలాంటి ఘోరమైన వరద విలయం ఎన్నడూ సంభవించలేదు. కాగా ముందస్తు వరద హెచ్చరికల ఆధునిక వ్యవస్థ వైఫల్యం, అధికారుల లోపాలున్నాయన్న ఆరోపణలను ప్రభుత్వం ఖండించింది.

# పాక్-చైనా-బంగ్లాదేశ్ కుటిలత్వం..

### భారతదేశ స్థిరత్వం, భద్రతా అంశాలకు తీవ్రస్థాయి ముప్పు
### రక్షణ సిబ్బంది చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్
### రెండు అణ్వాయుధ దేశాలు నేరుగా ఘర్షణకు దిగడం ఇదే మొదటిసారి అని వెల్లడి

న్యూఢిల్లీ : చైనా–పాకిస్థాన్–బంగ్లాదేశ్ కుటిలత్వం భారతదేశ స్థిరత్వం, భద్రతా అంశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని మంగళవారం చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు. మే 7నుంచి 10 తేదీలలో భారతదేశంపాకిస్థాన్ దేశాల మధ్య జరిగిన సైనిక సంఘర్షణను లోతుగా విశ్లేషిస్తూ ఇక్కడ జరిగిన ఒక థింక్ ట్యాంక్‌లో జనరల్ చౌహాన్ మాట్లాడారు. రెండు అణ్వాయుధ దేశాలు నేరుగా శతృత్వాలలో పాల్గొనడం బహుశా ఇదే మొదటిసారి అన్నారు. ముఖ్యంగా బీజింగ్–ఇస్లామాబాద్ కుటిలత్వం గురించి ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. గత 5 సంవత్సరాలలో పాకిస్థాన్ తన ఆయుధాలు, సామగ్రిలో దాదాపు 70శాతం నుండి 80శాతం వరకు చైనా నుంచి కొనుగోలు చేసిందేనన్నారు. చైనా సైనిక సంస్థలు పాకిస్థాన్‌లో వాణిజ్య బాధ్యతలు కలిగి ఉన్నాయని తెలియజేశారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని దేశాలలో ఆర్థిక సంక్షోభం బయటి శక్తులు తమ ప్రభావాన్ని సృష్టించుకునేలా చేసిందని, ఇది భారతదేశానికి దుర్భలత్వాన్ని సృష్టించగలదని అత్యున్నత సైనికాధికారి చౌహాన్ వెల్లడించారు. 'చైనాపాకిస్థాన్‌బంగ్లాదేశ్ మధ్య ఆసక్తి కలయిక భారతదేశ స్థిరత్వం, భద్రతా అంశాలకు చిక్కులు కలిగించే అవకాశం ఉంది' అని జనరల్ చౌహాన్ అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన ఒక కార్యక్రమంలో చెప్పారు. పదవీచ్యుతులైన ప్రధానమంత్రి షేక్ హసీనా ఢాకా నుంచి పారిపోయి గత ఏడాది ఆగస్టులో భారతదేశంలో ఆశ్రయం పొందిన తర్వాత బంగ్లాదేశ్‌తో భారత్ సంబంధాలు బాగా క్షీణించాయన్నారు. అదే సమయంలో ఆయన ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడుతూ 'మనం సైబర్, విద్యుదయస్కాంత గోళాల వంటి యుద్ధానికి సంబంధించిన కొత్త టెక్నిక్‌లు, యుద్ధరీతులను నూతనంగా స్వీకరించాల్సిన అవసరం ఉంది. తద్వారా సంప్రదాయ కార్యకలాపాలలో 'స్థల విస్తరణ సాధ్యమవుతుంది' అని అనిల్ చౌహాన్ చెప్పారు. భారతదేశంపాకిస్థాన్‌ల మధ్య నాలుగురోజులపాటు చోటుచేసుకున్న సంఘర్షణలో ఉత్తర సరిహద్దు వెంబడి చైనా వైపు ఎలాంటి అసాధారణ కార్యకలాపాలు జరుగలేదని జనరల్ చౌహాన్ స్పష్టంచేశారు. 'అది చిన్న సంఘర్షణే కావచ్చు. అది నేను చేయగల ఊహ. కానీ ఉత్తర సరిహద్దు వెంబడి (చైనా సైన్యాలు) ఎలాంటి కార్యకలాపాలు జరగలేదనేది వాస్తవం' అని ఆయన చెప్పారు. పాకిస్థాన్‌చైనా మధ్య వ్యూహాత్మక స్నేహాన్ని కూడా ఈ సందర్భంగా సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు.' న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్‌కు మేం భయపడబోమని భారతదేశం కూడా చెప్పింది.రెండు అణ్వాయుధ దేశాల మధ్య ఘర్షణకు ఆపరేషన్ సిందూర్ ఒక్కటే సమాధానం ఇచ్చిందని నేను అనుకుంటున్నాను. అణ్వాయుధాలు కనిపెట్టినప్పటి నుంచి ప్రపంచంలో వందలాది ఘర్షణలు చోటుచేసుకున్నాయి. అయితే రెండు అణ్వాయుధ దేశాలు నేరుగా ఘర్షణకు దిగడం ఇదే మొదటిసారి' అని జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు.'అయితే ఆపరేషన్ సిందూర్ కొంచెం విలక్షణమైనది ఇది ఉపఖండానికి మాత్రమే కాకుండా యావత్ ప్రపంచానికి కూడా పాఠాలు నేర్పుతోంది' అని చౌహాన్ వివరించారు. మారుతున్న యుద్ధ గతిశీలత గురించి ప్రస్తావించాల్సి వచ్చినప్పుడు పాత, కొత్త రకాల యుద్ధాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆర్మీ,నేవీ, ఎయిర్‌ఫోర్స్ మధ్య పూర్తి సమన్వయం ఉందని ఆయన వివరించారు.

# మహారాష్ట్రతరహా రిగ్గింగ్‌ను బీహార్‌లో ఎన్నికల్లో సాగనివ్వం

### రాహుల్‌గాంధీ




**పాట్నా:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన రిగ్గింగ్‌ను మళ్ళీ బీహార్‌లో జరగనివ్వబోమని కాంగ్రెస్‌పార్టీ నాయకుడు రాహుల్‌గాంధీ చెప్పారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ప్రయోజనాలకు అనుగుణంగా రిగ్గింగ్ జరిగిందని, కేంద్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్‌డిఎ పాలకులు బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా దీనిని పునరావృతం చేయాలని కోరుకుంటున్నారని, ఆ ఆటలు సాగనివ్వబోమని హెచ్చరిక చేశారు. ఈ ఏడాది చివరిలో నిర్ణీత ప్రకారం బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా ''సర్'' పేరుతో నిర్వహించే ఓటర్ల జాబితాల ప్రత్యేక తనిఖీ సవరణలు అణగారిన వర్గాల ఓటర్లను తొలగించడంకోసమే జరుగుతోందని సర్వత్రా విమర్శలు చెలరేగుతున్నాయి. ఈ విషయంపై ప్రతిపక్షాలు సుప్రీంకోర్టుకు కూడా వెళ్ళాయి. ఓటర్ల జాబితాలలో అక్రమంగా చేపట్టిన సవరణలను వ్యతిరేకిస్తూ పాట్నాలో ఎన్నికల సంఘం కార్యాలయం వరకూ బుధవారం జరిగిన నిరసన ప్రదర్శనలో రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శకులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికలసంఘంలో ఉన్న బిజెపి ఎంపిక చేసిన వ్యక్తులు, అధికారపార్టీ ప్రయోజనాలు నెరవేర్చడంకోసం బీహార్ ఓటర్ల జాబితాలలో చాలా సునిశితంగా ప్రత్యేక సవరణలు చేపట్టారని రాహుల్ గాంధీ బుధవారంనాడు విమర్శించారు. కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రికసమ్మెలో భాగంగా రాహుల్‌గాంధీ పాట్నాలో జరిగిన నిరసన ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. సమ్మె చేస్తున్న కార్మికుల డిమాండ్లతోపాటు బీహార్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ సమస్యను కూడా రాహుల్ గాంధీ ఈ నిరసన కార్యక్రమాల్లో ముందుకు తెచ్చారు. ఎప్పుడూ లాగానే రాజ్యాంగ ప్రతిని తన చేతుల్లో పట్టుకుని రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ, ''ఎన్నికల సంఘం ఇటీవల బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ భాషలో మాట్లాడుతోంది, ఎన్నికల సంఘం సభ్యులను ఎంపిక చేసే కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తితోపాటు లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు కూడా సభ్యులుగా ఉండాలి, కానీ ఇప్పుడు ఆ ప్రక్రియకు స్వస్తిచెప్పారు. వారిద్దరినీ ఆ కమిటీలోంచి బయటకు పంపేశారు, బిజెపియే సొంతంగా ఎన్నికల కమీషనర్ల పేర్లను ఒక కాగితంమీద రాసి ఇచ్చేస్తోంది'' అని విమర్శించారు.

''మేం ఇప్పటికే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి చేసిన రిగ్గింగ్ అక్రమాల నమూనాని ప్రజలముందుకు తీసుకువచ్చాం'' అని రాహుల్‌గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పరాజయం పొందిన మహారాష్ట్రలో కేవలం ఆరునెలల వ్యవధిలోనే బిజెపి నాయకత్వంలోని కూటమి బ్రహ్మాండమైన విసయం అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిందని, ఈ రాష్ట్రంలో బోగస్ ఓటర్లను అక్రమంగా ఎన్నికల జాబితాల్లో చేర్చడంవల్లనే ఈ విజయం సాధించగలిగారని, ఈ రిగ్గింగ్‌ను ప్రజలకు తాము ఇప్పటికే తెలియజెప్పామని రాహుల్‌గాంధీ అన్నారు. ''మహారాష్ట్రలో వేలాదిమంది ఓటర్లు ఒకే ఇంట్లో ఉన్నట్టుగా ఓటర్ల జాబితాల్లో చూపించారు, ఈ విషయాలన్నీ మేం ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువచ్చి చూపించినప్పుడు వాటన్నింటినీ ఎన్నికల సంఘం తిరస్కరించింది, బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ భాషలో మాట్లాడింది, వారు దేశ ప్రజలకు సేవ చేసేందుకే ఎన్నికల సంఘంలో అధికారులుగా ఉన్నారుతప్ప బిజెపి ప్రయోజనాలు నెరవేర్చడానికి ఎన్నికల సంఘంలో లేరన్న విషయాన్ని వారు గుర్తుంచుకోవాలి'' అని రాహుల్‌గాంధీ హెచ్చరించారు. ''మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్ల జాబితాలను రిగ్గింగ్ చేసిన నమూనానే ఇతర చోట్ల కూడా అమలు చేయాలని వారు ప్రయత్నిస్తున్నారు,ఈసారి మాత్రం అనేకమంది ఓటర్ల పేర్లను జాబితాల నుండి తొలగించేందుకు ప్రయత్నం చేస్తున్నారు, కానీ వాళ్ళు గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే ఇది బీహార్ రాష్ట్రం, ఈ విధమైన కుట్రలను బీహార్ ప్రజలు తిరస్కరిస్తారు'' అన్నారు.

## గగనయాన్ చోదకశక్తి యంత్రంలో రెండు అగ్ని పరీక్షలు విజయవంతం

**బెంగళూరు :** గగనయాన్ చోదకశక్తి వ్యవస్థలో రెండు అగ్ని పరీక్షలను ఇస్రో విజయవంతంగా నిర్వహించింది. రోదసీలోకి మానవసహిత అంతరిక్ష నౌకను ప్రయోగించేందు ఇస్రో చేస్తున్న సన్నాహాలలో భాగంగా నౌక యంత్రాన్ని శరవేగంగా ముందుకు నడిపించే చోదకశక్తిని ప్రేరేపించేందుకు వీలుగా అగ్నిని రాజేసే పరీక్షలు చేశారు. గగనయాన్ సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్ (ఎస్‌ఎంపిఎస్)లో 30 సెకన్లపాటు ఒకసారి, 100 సెకన్లపాటు ఒకసారి అగ్నిని రాజేసే స్వల్పకాలిక పరీక్షలను బుధవారంనాడు విజయవంతంగా నిర్వహించినట్లు ఇస్రో ఒక ప్రకటనలో తెలియజేసింది.ఈ పరీక్షలు చేయడం ద్వారా ఇస్రోకు విశ్వాసం వచ్చిందని, దీని ఆధారంగా తదుపరి పూర్తిస్థాయి అగ్ని పరీక్షలను త్వరలో నిర్వహిస్తుందని పేర్కొంది. 'ఈ రెండు అగ్ని పరీక్షల సందర్భంగా ప్రొపల్షన్ వ్యవస్థలో మొత్తంగా పనితీరు సర్వసాధారణంగానే ఉంది, ఎలాంటి తేడాలూ లేవు అని ముందస్తు పరీక్షల అంచనాల్లో తేలింది. ఈ రెండు పరీక్షల్లోనూ వాహకనౌక వేగంగా ప్రయాణించడానికి ఒకదాని తర్వాత ఒకటిగా అగ్నిని వివిధ పద్ధతుల్లో రాజేసే రియాక్షన్ కంట్రోల సిస్టమ్, దానితోపాటు అత్యున్నతస్థాయికి చేరుకున్న తర్వాత అంతరిక్ష నౌక కోడిగుడ్డు ఆకారంలో భూమిచుట్టూ పరిభ్రమించేదశ మొదలయ్యేటప్పుడు నౌకలో ఉన్న ఎల్ఎఎంఇ (లిక్విడ్ ఎపోజీ మోటార్ ఇంజిన్)కూడా అనుకున్నవిధంగానే అగ్ని రాజుకుని వేగాన్ని అందుకుంటుందని అంచనాల్లో తెలిసిందని పేర్కొంది. గగనయాన్‌లో ఎస్‌ఎంపిఎస్ కోసం సాంకేతిక అభివృద్ధి కార్యకలాపాలకు ఇస్రోకు చెందిన లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్ (ఎల్‌పిఎస్‌సి) సారథ్యం వహిస్తోంది. గగనయాన్ యాత్రలో వాహకనౌక ద్వారా కక్ష్యలోకి ప్రవేశించిన అంతరిక్షనౌక పనితీరు అన్నింటికంటే అత్యంత కీలకమైనది. దీనిని చాలా జాగ్రత్తగా పరిశీలించాల్సి ఉంటుంది, గగన్‌యాన్‌లో వ్యోమగాములుండే కంపార్ట్‌మెంటులో ఊహించని పరిణామాలు సంభవించకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంటుంది'' అని ఇస్రో పేర్కొంది. గగనయాన్‌లో మొత్తం ఐదు లిక్విడ్ ఎపోజీ మోటారు యంత్రాలు ఉంటాయి. ఈ ఐదింటిలో ఒక్కొక్కటీ 440 న్యూటన్ల శక్తిని సృష్టిస్తుంది. అదేవిధంగా ఒక్కొక్కటీ 100 న్యూటన్ శక్తిని ఉత్పత్తిచేసే 16 రియాక్షన్ కంట్రోల్ వ్యవస్థలు కూడా ఉంటాయి.



## 12 మంది నక్సలైట్ల లొంగుబాటు

**దంతేవాడ :** ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో పన్నెండు మంది నక్సలైట్లు లొంగిపోయినట్లు పోలీసు అధికారి తెలిపారు. 2020 జూన్‌లో ప్రారంభించిన 'లోన్ వర్రాటు' (గోండి మాండలికంలో 'మీ ఇంటికి/గ్రామానికి తిరిగి వెళ్ళు' అని అర్థం) ప్రచారం కింద జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 1,005 మంది నక్సలైట్లు లొంగిపోయారని దంతేవాడ పోలీసు సూపరింటెండెంట్ గౌరవ్ రాయ్ తెలిపారు. లొంగిపోయిన కార్యకర్తలలో, మావోయిస్టుల పశ్చిమ బస్తర్ డివిజన్‌లో డివిజనల్ కమిటీ సభ్యుడిగా చురుగ్గా పనిచేసిన చంద్రన్న అలియాస్ బుర్సు పూనెం (52), గడ్చిరోలి డివిజన్‌లో అదే హోదాలో చురుగ్గా పనిచేసిన అమిత్ అలియాస్ హింగా బార్సా (26)లకు ఒక్కొక్కరికి రూ.8 లక్షల రివార్డు ప్రకటించారని ఆయన అన్నారు. ఈ ఇద్దరు గతంలో భద్రతా దళాలపై పలు దాడుల్లో పాల్గొన్నారని ఆయన చెప్పారు. ఏరియా కమిటీ సభ్యురాలు అరుణ లేకం (25), సెక్షన్ కమాండర్ దేవా కవాసి (22)లకు వరుసగా రూ.5 లక్షలు, రూ.3 లక్షలు రివార్డు ప్రకటించారని ఆయన చెప్పారు. ఒక కేడర్‌కు రూ.2 లక్షలు, ఒక మహిళా కేడర్‌కు రూ.1 లక్ష, మరో ముగ్గురికి రూ.50,000 రివార్డు ప్రకటించారని ఆయన చెప్పారు. లోన్ వర్రాటు డ్రైవ్‌లో లొంగిపోయిన కార్యకర్తలు దంతేవాడ కాకుండా సుక్మా, బీజాపూర్, నారాయణపూర్ జిల్లాలకు చెందినవారని ఆయన చెప్పారు. 2024లో, దంతెవాడతో సహా ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతంలో మొత్తం 792 మంది నక్సలైట్లు లొంగిపోయారని పోలీసులు తెలిపారు.

## రాజస్థాన్‌లో కూలిన యుద్ధ విమానం

### ఇద్దరు పైలట్లు మృతి

**జైపూర్/ న్యూఢిల్లీ :** భారత వాయుసేన (ఐఎఫ్)కు చెందిన ఓ యుద్ధ విమానం కూలిపోయింది. బుధవారం ఉదయం రాజస్థాన్‌లోని చురు సమీపంలో జాగ్వార్ శిక్షణ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో భారత వైమానిక దళానికి చెందిన ఇద్దరు పైలట్లు మరణించారు. ప్రమాదానికి గల కారణాన్ని తెలుసుకోవడానికి విచారణకు ఆదేశించినట్లు ఐఎఫ్ తెలిపింది. సాధారణ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఐఎఫ్ జాగ్వార్ శిక్షణ విమానం ప్రమాదానికి గురై రాజస్థాన్‌లోని చురు సమీపంలో కూలిపోయిందని ఐఎఫ్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లు తీవ్ర గాయాలతో ప్రాణాలు కోల్పోగా, ఎటువంటి ఆస్తి నష్టం జరిగినట్లు నివేదికలు అందలేదని తెలిపింది. ఘటన పట్ల ఐఎఫ్ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తామని వెల్లడించింది. కాగా, రాజస్థాన్ పోలీసు అధికారులు మధ్యాహ్నం 1.25 గంటల ప్రాంతంలో జెట్ కూలిపోయిందని చెప్పారు. భనోడా గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో విమానం కూలిపోయిందని రాజల్‌దేశర్‌లోని ఎస్‌హెచ్ఓ కమలేష్ తెలిపారు. ప్రమాద స్థలం సమీపంలో మానవ శరీర భాగాలు కనిపించాయని ఆయన చెప్పారు. ప్రమాదం జరిగిన కొద్దిసేపటికే స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని కాలిపోతున్న శిథిలాలను గుర్తించారు. రాజల్‌దేశర్, రతన్‌గఢ్ నుండి పోలీసులు, అగ్నిమాపక దళ అధికారులు, అంబులెన్స్‌లు అక్కడికి చేరుకుని, ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టారు. రాజస్థాన్ గవర్నర్ హరిభావు బగాడే, ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ ఈ సంఘటనపై విచారం వ్యక్తం చేశారు. 'చురు జిల్లాలోని రతన్‌గఢ్ ప్రాంతంలో భారత వైమానిక దళ విమానం కూలిపోవడం విచారకర వార్త అందింది. ఘటన జరిగిన వెంటనే, అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. సహాయ, రక్షణ చర్యల కోసం అధికారులకు సూచనలు ఇచ్చామని శర్మ ఎక్స్‌లో పోస్ట్ చేసి మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## తహవ్వూర్ రాణా జ్యుడీషియల్ కస్టడీ మరోసారి పొడిగింపు

**న్యూఢిల్లీ :** ముంబయి 26/11 పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడైన తహవ్వూర్ హుస్సేన్ రాణా జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు మరోసారి పొడిగించింది. ఇప్పటికే ఆయనకు విధించిన కస్టడీ నేటితో ముగియడంతో రాణాను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 13 వరకు కస్టడీని పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ఉగ్రదాడి కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) పాటియాలా హౌస్ కోర్టులో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో తహవ్వూర్ రాణా పేరును ఛార్జిషీట్‌లో పొందుపరిచింది. ఎన్ఐఎ దాఖలు చేసిన ఈ ఛార్జిషీట్‌ను ఆగస్టు 13న కోర్టు పరిశీలించనుంది. అప్పటి వరకూ రాణా ఎన్ఐఎ కస్టడీలోనే ఉండనున్నారు.

**పాక్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌ను..!**

ముంబయి 26/11 పేలుళ్ల కేసులో రాణా నేరాన్ని అంగీకరించినట్లు ఇటీవలే వార్తలు వచ్చాయి. ముంబై ఉగ్రదాడి వెనుక తన పాత్ర ఉందన్న సంగతిని ఎన్ఐఎ విచారణలో అతడు అంగీకరించినట్టు జాతీయ మీడియా పేర్కొంది. పాక్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌గా ఉన్నాననే సంగతిని ఎన్ఐఎ అధికారులకు అతడు తెలిపినట్టు సమాచారం. అంతేకాదు తాను, తన స్నేహితుడైన డేవిడ్ హెడ్లీకి పాక్‌కు చెందిన లష్కరే తాయిబాతో సంబంధాలు ఉన్నట్టు కూడా రాణా అంగీకరించినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

## కుప్పకూలిన బ్రిడ్జి

### నదిలో పడి కొట్టుకుపోయిన వాహనాలు
### 10 మంది మృతి, మరో 9 మందిని రక్షించిన అధికారులు



**వడోదర :** గుజరాత్‌లో ఘోర ప్రమాదం సంభవించింది. బుధవారం ఉదయం వడోదర జిల్లాలో నాలుగు దశాబ్దాల నాటి వంతెన ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో 10మంది మృతి చెందారు. మృతుల్లో ఓ చిన్నారి కూడా ఉన్నారు. మరో తొమ్మిది మందిని రక్షించినట్లు అధికారులు తెలిపారు. మధ్య గుజరాత్‌ను రాష్ట్రంలోని సౌరాష్ట్ర ప్రాంతంతో కలిపే మహిసాగర్ నదిపై ఉన్న గంభీర వంతెన స్లాబ్ కూలిపోవడంతో 10మంది మరణించినట్లు పోలీసు సూపరింటెండెంట్ (వడోదర గ్రామీణ) రోహన్ ఆనంద్ తెలిపారు. ఈ వంతెన జిల్లాలోని పద్రా పట్టణానికి సమీపంలో ఉంది. ఘటనకు సంబంధించి అందుబాటులో ఉన్న వివరాల మేరకు ఇప్పటి వరకు 10 మంది మరణించగా, మరో తొమ్మిది మందిని రక్షించారు. వీరిలో ఐదుగురిని వడోదరలోని ఎస్ఎస్‌జి ఆసుపత్రికి తరలించారు. రక్షించబడిన వారి పరిస్థితి సాధారణంగానే ఉందని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఆనంద్ చెప్పారు. ఉదయం 7.30 గంటల ప్రాంతంలో వంతెన కూలిపోయినట్లు ఆయన చెప్పారు. వంతెన ఒక్కసారిగా కూలిపోవడంతో బ్రిడ్జిపై వెళ్తున్న రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు, ఒక ఆటోరిక్షా నదిలో పడిపోయాయని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు. అయితే నదిలో పడిపోతున్న మరో రెండు వాహనాలను బయటకు లాగేసి సురక్షిత ప్రదేశానికి తీసుకెళ్లారని కలెక్టర్ తెలిపారు. కాగా, నదిలో పడిపోయిన ద్విచక్ర వాహనంపై ఉన్న ముగ్గురు వ్యక్తులు సురక్షితంగా ఈదుకుంటూ బయటపడ్డారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ పటేల్ ఈ విషాదం పట్ల విచారం వ్యక్తం చేశారు. వంతెన కూలిపోవడంపై దర్యాప్తు నిర్వహించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల విభాగానికి ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. రాష్ట్ర రోడ్లు, భవనాల విభాగం, వంతెన నిర్మాణంలో ప్రత్యేకత కలిగిన ప్రైవేట్ ఇంజనీర్లు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బ్రిడ్జి కూలిపోవడానికి గల కారణాలు, ఇతర సాంకేతిక విషయాలపై ప్రాథమిక దర్యాప్తు నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. స్థానిక మునిసిపాలిటీ, వడోదర మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన అగ్నిమాపక దళ బృందం ప్రమాద స్థలంలో పడవలు, ఈతగాళ్లతో కలిసి సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయని, ఎన్‌డిఆర్ఎఫ్ బృందం కూడా ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొన్నట్లు సిఎం పేర్కొన్నారు. గుజరాత్ మంత్రి రుషికేష్ పటేల్ మాట్లాడుతూ ఈ వంతెనను 1985లో నిర్మించామని, అవసరమైనప్పుడు మరమ్మతులను ఎప్పటికప్పుడు చేపడుతున్నామన్నారు. ఘటన వెనుక ఉన్న కచ్చితమైన కారణాన్ని పరిశీలిస్తామని చెప్పారు. రెండు స్తంభాల మధ్య ఉన్న వంతెన మొత్తం స్లాబ్ కూలిపోయినట్లు వీడియోలు వైరల్ అయ్యాయి. స్లాబ్ కూలిపోవడం వల్ల దాని పైనుంచి వెళుతున్న వాహనాలు నదిలో పడిపోయాయి. వడోదర అగ్నిమాపక శాఖ, స్థానికుల బృందాలు సహాయక చర్యలో పాల్గొన్నాయని ఒక అధికారి తెలిపారు. దాదాపు 900 మీటర్ల పొడవైన గంభీర వంతెన 23 స్తంభాలను కలిగి ఉంది. గుజరాత్‌లోని వడోదర, ఆనంద్ జిల్లాలను కలుపుతుంది. దీనిని 1985లో ప్రారంభించారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి**

గుజరాత్ రాష్ట్రంలో బ్రిడ్జి కూలిన ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి కింద బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతి చెందిన ఒక్కో బాధిత కుటుంబానికి రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## యెమెన్‌లో కేరళ నర్సు ప్రియకు 16న ఉరిశిక్ష

### రక్షించేందుకు ఇంకా ప్రయత్నాలు



**సనా:** యెమెన్‌లో భారతీయ నర్సు నిమిషా ప్రియ (36)కు నిర్ణీత ప్రకారం ఈనెల 16వ తేదీన ఉరిశిక్ష అమలు చేస్తారు. ఆమెను రక్షించేందుకు భారత ప్రభుత్వం సహా పలువురు ముమ్మర ప్రయత్నాలు చేశారు. కానీ గత ఏడాది డిసెంబరులో యెమెన్ అధ్యక్షుడు రషాద్ అల్ అలిమి ఆమెను ఉరితీసేందుకు ఉత్తర్వులపై సంతకం చేశారు. ఎలాగైనా ఆమెశిక్ష తగ్గించేందుకు,రక్షించేందుకు చివరి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ కేసులో కోర్టు విచారణ అంతా ప్రియకు ఎంతమాత్రం అర్థంకాని అరబిక్ భాషలోనే జరిగింది. దీంతో తనను తాను రక్షించుకునేందుకు బలమైన వాదనలు వినిపించే అవకాశం ఆమెకు లేకపోయింది. యెమెన్ జాతీయుణ్ణి 2017లో హత్యచేసిందన్న ఆరోపణలపై 2018 నుండి ఆమె యెమెన్ సెంట్రల్ ప్రిజన్‌లో మగ్గుతున్నారు. బంధువుల విజ్ఞప్తి మేరకు అప్పటినుండి ఆమెను రక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. చివరకు ఈనెల 16వ తేదీన ఆమెను ఉరితీసేందుకు తేదీని ఖరారు చేశారు. ప్రియను రక్షించేందుకు ఆమె బంధువులు, ఇతరులు ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసి ప్రయత్నం చేశారు. మరణించిన యెమెన్ జాతీయుడి కుటుంబీకులకు ఆర్థిక సహాయం చేసి ప్రియను విడిపించేందుకు యత్నించారు. కొంత సొమ్ము విరాళాలుగా పోగుజేసి ఇచ్చారు కూడా. ప్రత్యేక అనుమతి తీసుకుని ప్రియ తల్లి, కుటుంబీకులు ఆమెను కలిసేందుకు యెమెన్ వెళ్ళారు.

కేరళ రాష్ట్రం పాలక్కాడ్ జిల్లా కొల్లెంగోడ్‌లో 1989 జనవరిలో జన్మించిన నిమిషా ప్రియ స్థానిక చర్చ్ ఆర్థిక సహాయంతో నర్సింగ్ కోర్సు చదువు పూర్తిచేసింది. కానీ ఆమె కేరళలో నర్సుగా పనిచేయలేకపోయింది. ఎందుకంటే ఆమె స్కూలు చదువుల్లో కొన్ని సబ్జెక్టులను పూర్తి చేయలేదు. తర్వాత ప్రియ యెమెన్ వెళ్ళింది. రాజధాని సనాలో ప్రభుత్వం నిర్వహించే ఆసుపత్రిలో నర్సుగా చేరింది. 2014లో ప్రియ ఆ ఉద్యోగాన్ని వదిలేసి సొంతంగా క్లినిక్ నడిపేందుకు సిద్ధపడింది. ఐతే యెమెన్ చట్టాల ప్రకారం విదేశీయులు అక్కడ సొంతంగా ఏ వ్యాపారం చేయాలన్నాగానీ స్థానిక వ్యాపారి ఒకరు భాగస్వామిగా ఉండాలి. దాంతో ప్రియ స్థానికంగా ఒక టెక్స్‌టైల్ వ్యాపారం చేస్తున్న తలాల్ అబ్దో మహ్దీని భాగస్వామిగా చేర్చుకుంది. 2015లో 14 పడకలతో కృత్రిమ మేధ సహాయంతో ఒక క్లినిక్‌ను ప్రియ ప్రారంభించింది. ఆమె ఆమె భర్త ఇద్దరూ రుణాలు తెచ్చి క్లినిక్ నడిపేవారు. తర్వాత యెమెన్‌లో అంతర్యుద్ధం ప్రారంభం కావడంతో ప్రియకు సమస్యలు మొదలయ్యాయి. మరోవైపు ఆమె వ్యాపార భాగస్వామి నుండి కూడా లైంగిక వేధింపులు మొదలయ్యాయి. ఆమె ధనాన్ని వ్యాపారి మహ్ది దోచుకున్నాడు. ప్రియా ఈ ఆరోపణలు చేసింది. యుద్ధం కారణంగా ఇక అక్కడే ఉండిపోవాలని కూడా ఆమె ముందే నిర్ణయించుకుంది. తనను భర్తగా అంగీకరించమని మహ్ది ఆమెపై ఒత్తిడిని బాగా పెంచాడు. ఆమె పాస్‌పోర్టును, ఇతర డాక్యుమెంట్లను కూడా అతడే కాజేసి భారత్‌లో ఉన్న బంధువులతో కూడా మాట్లాడనివ్వకుండా మెహ్ది అడ్డుకుంటూ వచ్చాడు. అతడు పెడుతున్న హింస గురించి 2016లో ప్రియ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఐనాగానీ పోలీసులు ఆ విషయంలో జోక్యం చేసుకోవడానికి ఇష్టపడలేదు. పోలీసులు ఆమెకు ఎలాంటి సహాయం చేయలేదు. దీంతో అతడి హింస నుండి బయట పడేందుకు, తన పాస్‌పోర్టును, ఇతర డాక్యుమెంట్లను తిరిగి లాక్కునేందుకు , నిద్రలేవకుండా చేసేందుకు జనరల్ అనెస్తీటిక్‌కు చెందిన సైక్లో హెగ్జాన్‌కు చెందిన కెటామైన్‌ను మెహ్దికి ఓవర్ డోస్ ఇచ్చింది. మెహ్ది చనిపోవడంతో మరో నర్సు సాయంతో అతడి శరీరాన్ని ముక్కలుగా నరికి వాటర్ ట్యాంకులో పడేసింది. తర్వాత ప్రియా పరారయ్యేందుకు ప్రయత్నించగా 2017 ఆగస్టులో సౌదీఅరేబియాతో యెమెన్‌కు ఉన్న సరిహద్దుల్లో పోలీసులు ఆమెను, తోటి నర్సును అరెస్టు చేశారు. తోటి నర్సుకు యావజ్జీవశిక్ష విధించారు. ప్రియకు ఉరిశిక్ష విధించారు. అప్పట్లో యెమెన్ మీడియా తప్పుగా అర్థం చేసుకుని యెమెన్‌కు జాతీయుడు మెహ్ది–ప్రియ ఇద్దరూ వివాహబంధంలో ఉన్నారని వార్తలు రాసింది.

## నిమిషాప్రియను కాపాడండి

### జైశంకర్‌కు సిపిఐ(ఎం) ఎంపి విజ్ఞప్తి

న్యూఢిల్లీ: యెమెన్‌దేశం సనాలో ఉరిశిక్ష అమలుకు సిద్ధంగా ఉన్న కేరళ నర్సు నిమిషా ప్రియ (36) ప్రాణాలు కాపాడాలని విదేశీ వ్యవహారాలమంత్రి ఎస్.జైశంకర్‌కు సిపిఐ(ఎం) రాజ్యసభ ఎంపి జాన్ బ్రిట్టస్ బుధవారంనాడు విజ్ఞప్తి చేశారు. తక్షణం దౌత్య జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. తొలుత కేంద్ర ప్రభుత్వం ప్రియను కాపాడతామని హామీ ఇచ్చిందని, కానీ తర్వాత ఆమె ఆర్థిక పరిస్థితే కారణమంటూ ప్రియ కుటుంబంపై కేంద్రం నిందలు వేస్తోందని బ్రిట్టస్ విమర్శించారు. ఆమెను కాపాడేందుకు అన్ని విధాలుగా సహకరించాని కోరారు. కేరళ పాలక్కాడ్ జిల్లాకు చెందిన నిమిషాప్రియ నర్సుగా చేసేందుకు యెమెన్ రాజధాని సనా వెళ్ళారు. 2018లో ఆమెపై హత్యకేసు ఆరోపణ చేశారు. ఇన్నాళ్ళుగా ఆమె జైలులో మగ్గుతున్నారు. హతుడి కుటుంబంతో మాట్లాడి వారికి పరిహారం చెల్లించి ఒక ఒప్పందం చేసుకుని ప్రియను కాపాడేందుకు అంతర్జాతీయస్థాయిలో సహాయం తీసుకున్నఆమె కుటుంబసభ్యులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. విరాళాలు సేకరించి కొంత మొత్తాన్ని కూడా హతుడి కుటుంబానికి చెల్లించారు. కానీ యెమెన్‌కు వెళ్ళేందుకు అంతర్జాతీయంగా రాకపోకల ఆటంకాలు ఎదురయ్యాయి. 2023 నవంబరులో యెమెన్ అత్యున్నత న్యాయస్థానం ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. దీంతో గత ఏడాది డిసెంబరులో యెమెన్ అధ్యక్షుడు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఈనెల 16వ తేదీన ఆమెకు మరణ శిక్ష విధించేందుకు తేదీని ఖరారు చేశారు.

## మాలీలో కిడ్నాపైన భారత కార్మికులు క్షేమమేనా?

### కుటుంబాల్లో తీవ్ర ఆందోళన

**న్యూఢిల్లీ:** మాలీలో కర్మాగారంపై దాడిచేసి ఉగ్రవాదులు ముగ్గురు భారతీయులను అపహరించి తీసుకువెళ్ళిపోయిన వారం రోజుల తర్వాత కూడా ఎలాంటి సమాచారం అందకపోవడంతో భారత్‌లోని వారి కుటుంబాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. మూడు నెలల వ్యవధిలో ఆఫ్రికాలో భారతీయులను అపహరించడం ఇది రెండోసారి. ఈ రెండు ఘటనల్లోనూ ఇప్పటివకూ ఎలాంటి సమాచారం లేదు. మాలీలో జరిగిన కిడ్నాప్‌లపై అక్కడి ప్రభుత్వ వర్గాలు ఇంతవరకూ స్పందించలేదు. వారు క్షేమంగా ఉన్నారా? ఎక్కడ ఉన్నారు? అనే విషయాలపై ఎలాంటి సమాచారం తెలియకపోవడంతో కుటుంబీకులు ఆందోళన పడుతున్నారు. గడచిన గురువారంనాడు ఉగ్రవాదులు మాలీదేశంలో అనేక ప్రాంతాలలో దాడులు చేసి హింసాకాండ సృష్టించారు. అందులోభాగంగానే మాలీలోని సిమెంటు ఫ్యాక్టరీపై దాడిచేసి ముగ్గురు కార్మికులను అపహరించి తీసుకువెళ్ళారు. ఆ ముగ్గురూ భారతీయులే. కాయే నగరంలో ఉన్న డైమెండ్ సిమెంట్ కర్మాగారాన్ని భారత్‌కు చెందిన ప్రసాదిత్యాగ్రూపు నడుపుతోంది. ఈ కర్మాగారంపై ఉగ్రవాదులు దాడిచేశారు. దీనిపై ఈ కర్మాగారం కూడా ఇంతవరకూ ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఈ ఘటన జరిగినప్పుడు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆఫ్రికాఖండంలో ఆ సమీపంలోనే ఘనా దేశ పర్యటనలో ఉన్నారు. అల్ ఖైదా ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా ఉన్న జమాత్ నస్రత్ అల్ ఇస్లామ్ వాల్ ముస్లిమీన్ (జెఎన్ఐఎం) సంస్థ మాలీలో అనేకచోట్ల తామే దాడి చేసి హింసాకాండ సృష్టించినట్లు ప్రకటించింది. కానీ భారతీయ కార్మికుల అపహరణ గురించి ఈ ఉగ్రవాదసంస్థ నుండి ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం మాలీలో 400 మంది భారతీయులు నివసిస్తున్నారు. 1990వ దశకం నుండి ఆ దేశంతో భారత్‌కు వాణిజ్య సంబంధాలు కొనసాగుతున్నాయి. అంతకుముందు ఏప్రిల్ నెలలో కూడా మరో ఆఫ్రికా దేశం నైజీరియాలో ఐదుగురు భారత పౌరులను సాయుధ దుండగులు అపహరించుకు తీసుకుపోయారు. అదేసమయంలో ఈ సాయుధ దుండగులు దాదాపు 12 మందినైజీరియా సైనికులను కూడా హతమార్చారు. ఈ భారతీయుల గురించి కూడా ఇప్పటివరకూ ఎలాంటి సమాచారం తెలియలేదు. విధంగా ఇప్పటివరకూ ఎనిమిదిమంది భారతీయులు రెండు ఆఫ్రికాదేశాల్లో అపహరణకు గురయ్యారు. వారి జాడ తెలయలేదు. ఇస్లామిక్ రాజ్యస్థాపనకోసం మాలీలో అల్‌ఖైదా ఉగ్రవాదులు 2012లో పోరాటం ప్రారంభించారు. ఈ పోరాటం ఇప్పుడు ఆ చుట్టుపక్కల దేశాలకు పాకింది.



# జనరల్
STATE & REGIONAL NEWS

## నాలా పనులు పూర్తిచేయాలి
జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ముషీరాబాద్ సర్కిల్ నాగమయ్య కుంట నుండి పద్మారావు నగర్ వరకు ఉన్న నాలాను జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ పరిశీలించారు. గతంలో ఎస్‌ఎన్‌డిపి ద్వారా చేపట్టిన నాలా అభివృద్ధి పనులను ఇతర కారణాలతో చివరి భాగంలో పూర్తి కాలేదు. మిగిలిపోయిన అసంపూర్తిగా ఉన్న నాలా పనులు సత్వరమే పూర్తి చేయాలని కమిషనర్ కర్ణన్ అధికారులను ఆదేశించారు. అందుకు కావాల్సిన నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వరద సందర్భంగా నాలాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాలా భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓపెన్ నాలాపై స్లాబ్ పనులు, సరిహద్దు వాల్ నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ ఎన్. రవి కిరణ్, డిప్యూటీ కమిషనర్, జోనల్, సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఎల్‌సి గేట్ భద్రతపై కేంద్ర రైల్వే మంత్రి సమీక్ష
### 11 కీలక సూచనలు జారీ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** లేవల్ క్రాసింగ్ (ఎల్‌సి)గేట్ భద్రతపై కేంద్ర రైల్వే మంత్రి హాశ్విని వైష్ణవ్ దక్షిణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చెన్నైలో ఎల్‌సి గేట్ వద్ద స్కూల్ వ్యాన్‌ను రైలు ఢీ కొన్న సంఘటనపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తండ్రి చనిపోయి 24 గంటలు గడవకముందే హాశ్విని వైష్ణవ్ రైల్వే అధికారులతో ఎల్‌సి గేట్‌ల భద్రతపై తగిన సూచనలు జారీ చేయడం గమనార్హం. దేశ వ్యాప్తంగా 15 రోజుల పాటు ఎల్‌సి గేట్ల వద్ద భద్రతపై అధికారులు స్వయంగా వెళ్లి తనిఖీలు చేయాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. దీంతో పాటు 11 కీలక సూచనలను జారీ చేశారు. అన్ని ఎల్‌సి గేట్ల వద్ద సిసిటివి వ్యవస్థను అవసరమైన రికార్డింగ్ వ్యవస్థలతో పాటు అందించాలి. సిసిటివి కోసం విద్యుత్ సరఫరాను ఎల్‌సి గేట్ వద్ద కూడా అందుబాటులో ఉంచాలి. వాణిజ్య సరఫరాతో పాటు విద్యుత్ సరఫరాను సోలార్ ప్యానెల్‌లు, బ్యాటరీ బ్యాకప్, UPS మొదలైన వాటిపై ఆధారపడి ఉండాలని, రోడ్ ట్రాఫిక్‌కు దగ్గరగా' గేట్లను 'ఓపెన్ టు రోడ్ ట్రాఫిక్' గేట్లుగా మార్చడానికి విధాన సమీక్ష జరపాలి, మిషన్ మోడ్‌లో ఎల్‌సి గేట్ల ఫాస్ట్‌ట్రాకింగ్ ఇంటర్‌లాకింగ్ చేపట్టాలి, ఇంటర్‌లాకింగ్ పనులు,నిర్మాణం కోసం రైల్వే పిఎస్‌యులు పాల్గొనాలి,టివియు థ్రెషోల్డ్ తగ్గింపు, నాన్‌ఇంటర్‌లాక్డ్ ఎల్‌సి గేట్ల నుండి వాయిస్ రికార్డింగ్‌ల రోజువారీ యాదృచ్ఛిక తనిఖీలు చేపట్టాలి ఇలా ప్రధాన సూచనలు జారీ చేశారు.

## భూదాన్ భూముల్లో అక్రమాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారంలో భూదాన్ భూములను ఉన్నతాధికారులు అన్యాక్రాంతం చేశారంటూ దాఖలైన పిటిషన్‌లో కలెక్టర్ వేసిన కౌంటర్‌లో వాస్తవాలు లేవని పిటిషనర్ రిప్లెయ్ కౌంటర్ పిటిషన్ దాఖలు చేశారు. రికార్డుల తారుమారు చేశారని పిటిషనర్ బిర్ల మల్లేశ్ బుధవారం రిప్లయ్ కౌంటర్ వేశారు. నాగారంలో సర్వే నెం.181, 182, 194, 195ల్లో భూదాన భూముల అన్యాక్రాంతంపై దర్యాప్తు జరిపించాలనే పిటిషన్‌లో కలెక్టర్ వాస్తవాలు దాచిపెట్టారన్నారు. సర్వే నెం.181/1, 2, 3ల్లో 50 ఎకరాలను భూదాన్ భూములని 2006 ప్రభుత్వం మెమో జారీ చేసింది. అయినప్పటికీ చట్ట వ్యతిరేకంగా ఉన్నతాధికారులు చేతులు కలిపి ప్రైవేట్ వ్యక్తుల పేరిట పట్టాదార్ పాస్ పుస్తకాలను జారీ చేశారు. అప్పటి కలెక్టర్ అమోయ్‌కుమార్, అప్పటి ఎమ్మార్వో ఆర్.పి.జ్యోతి, ఆర్డీవోల సిఫారసులతో అప్పటి రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్ డీనోటిఫై చేశారన్నారు. ఇది చట్ట వ్యతిరేకం. డీనోటిఫై చేయడానికి ఏడాది ముందే పట్టాదార్ పాస్‌పుస్తకాలు జారీ చేసేశారు. అక్రమ పట్టాపాస్‌బుక్‌ల ఆధారంగా ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, వారి కుటుంబ సభ్యులు, ఇతరులు ఆ భూముల్ని కొనుగోలు చేశారు. వీటిని రద్దు చేయాలి. రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శిగా, భూదాన్ యజ్ఞబోర్డు అధికారిగా నవీన్ మిత్తల్ విచారణ తప్పుల తడకగా సాగించింది.. అని రిప్లైయ్ కౌంటర్‌లో పేర్కొన్నారు.

## హోర్డింగ్‌లపై వివరణ ఇవ్వండి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో మున్సిపల్ హోర్డింగ్‌ల ఏర్పాటుకు అమలు చేసే విధానం ఏమిటో చెప్పాలని మున్సిపల్ శాఖను హైకోర్టు ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను ఆగస్టు 6కు వాయిదా వేసింది. 15 అడుగులకంటే ఎక్కువ ఎత్తు ఉన్న ఎల్‌ఈడీ హోర్డింగ్‌లను తొలగించాలంటూ ప్రభుత్వం జారీ చసిన జీవో 68 ను రద్దు చేయాలని తామిచ్చిన సుమారు 20 వినతిపత్రాలపై అధికారులు చర్యలు తీసుకోలేదంటూ తెలంగాణ ఔట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్‌తో సహా 53 ప్రకటన సంస్థలు వేసిన పిటిషన్లను జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారించారు.

## జగన్ ఆస్తుల కేసును కొట్టేయాలన్న దాల్మియా

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఏపీ మాజీ సీఎం, వైసీపీ చీఫ్ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆస్తులకు చెందిన కేసును కొట్టేయాలని కోరుతూ దాల్మియా సిమెంట్స్ హైకోర్టులో పిటిషన్ వేసింది. దీనిని జస్టిస్ కె.లక్ష్మణ్ బుధవారం విచారించి సీబీఐకి నోటీసులు జారీ చేశారు. దాల్మియాకు లీజులు మంజూరు చేసినందుకు ప్రతిఫలంగా క్విడ్ ప్రోకో కింద జగన్‌కు చెందిన భారతి సిమెంట్స్‌లో పెట్టుబడులు పెట్టిందంటూ సీబీఐ అభియోగం. ఈకేసును కొట్టేయాలన్న దాల్మియా పిటిషన్‌పై విచారణను ఈనెల 23వ తేదీకి వాయిదా పడింది.

## సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యమెందుకు?

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సివిల్ వివాదాల్లో పోలీసులు ఎందుకు జోక్యం చేసుకుంటున్నారని హైకోర్టు ప్రశ్నించింది. నటి శిల్పా చక్రవర్తికి చెందిన 32 ఎకరాల భూవివాదంపై సివిల్ కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ సెటిల్‌మెంట్ పేరుతో పోలీసులు జోక్యం చేసుకుని వేధింపులకు గురి చేస్తున్నారనే వ్యాజ్యాన్ని జస్టిస్ వినోద్ కుమార్ విచారించారు. నల్గొండ జిల్లా చింతపల్లి ఎస్సై రామ్మూర్తికి వ్యక్తిగత హోదాలో నోటీసు జారీ చేశారు. నల్గొండ జిల్లా కుర్మేడ్ గ్రామంలో కొనుగోలు చేసిన 32 ఎకరాల భూమికి సంబంధించిన వివాదంలో పోలీసుల జోక్యాన్ని జడ కళ్యాణ్ యాకయ్య, అతని భార్య టీవీ నటి శిల్పాచక్రవర్తి హైకోర్టులో సవాల్ చేసిన పిటిషన్‌పై విచారణ ఆగస్టు 5వ తేదీకి వాయిదా పడింది

## లాయర్లకు ఇన్సూరెన్స్ పెంపు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** న్యాయవాదులకు ఇన్సూరెన్స్ పాలసీని రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపుదల జరిగింది. ఇది అక్టోబర్ నుంచి అమల్లోకి వస్తుంది. ఈ మేరకు బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఎ.నరసింహారెడ్డి బుధవారం మీడియాకు వెల్లడించారు. న్యాయవాదుల వినతుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కోర్టు స్టాంపు ఫీజు ద్వారా వచ్చిన సొమ్ము నుంచి ఈ చెల్లింపులు ఉంటాయన్నారు. సభ్యుడు మరణిస్తే అంత్యక్రియలకు ఇచ్చే రూ.15 వేలను రూ.20 వేలకు, వైద్య ఖర్చులకు రూ.లక్ష, జూనియర్లకు లైబ్రరీ రుణంగా రూ.10 నుంచి రూ.15 వేలకు పెంచామనానరు. బార్ కౌన్సిల్ వైస్‌ఛైర్మన్ సునీల్‌గౌడ బీసీఐ సభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

### ప్రాజెక్టులపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌కు
## బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఎందుకు ఆహ్వానించలేదు?
మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం అధికారిక భవన్‌లో నీటిపారుదల ప్రాజెక్టులపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌కు కేవలం కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను, పార్టీ ఫిరాయించిన ప్రజా ప్రతినిధులను మాత్రమే ఆహ్వానించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ప్రధాన ప్రతిపక్ష బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలను ఎందుకు ఆహ్వానించలేదని, ఇది ఎంఎల్‌ఎల ప్రివిలేజ్ కు భంగం కల్పించడమేనని, దీనిపై తాము శాసనసభ స్పీకర్,శాసన మండలి చైర్మన్‌కు ప్రివిలేజ్ మోషన్ ఇస్తామన్నారు. పంపులు ఆన్ చేసి రైతాంగానికి నీళ్లు సరఫరా చేయాలని బిఆర్‌ఎస్ డిమాండ్ చేస్తే అది పక్కన బెట్టి అబద్ధాలతో నిండిన పిపిటిల కంపు పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని హరీశ్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కల్తీ కల్లుకు ఐదుగురు మృతి
### బాధ్యులెంతటి వారైనా వదలం
మంత్రి జూపల్లి



**హైదరాబాద్ :** నగరంలోని కూకట్‌పల్లి పరిధిలో కలకలం రేపిన కల్తీ కల్లు ఘటనలో ఐదుగురు మృతి చెందారు. మృతులను సిహెచ్. బొజ్జయ్య, కలగళ్ల సీతారాం, చౌదరిమెట్టు స్వరూప, నారాయణ, మౌనికగా నిర్ధరించారు. మరోవైపు ఈ ఘటనలో బాధితుల సంఖ్య మంగళవారం సాయంత్రానికి 15 మంది కాగా.. బుధవారానికి 31కి చేరింది. తొలుత కల్తీ కల్లు ప్రభావం సాధారణంగానే భావించినా అనూహ్యంగా మృతులు, బాధితుల సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తోంది. బాధితులంతా నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. మరికొందరికి వెంటిలేటర్‌పై చికిత్స అందించడంతో పాటు డయాలసిస్ చేస్తున్నారు. కాగా, కల్తీ కల్లుని అరికట్టేందుకు కల్లు దుకాణాలపై నిరంతర నిఘాతో పాటు పర్యవేక్షణ ఉంటుందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బాలానగర్ స్టేషన్ పరిధిలో కల్తీ కల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన సంఘటన అత్యంత బాధకరమని, దురదృష్టకరమని జూపల్లి కృష్ణారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కల్తీ కల్లు ఘటనలో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మంత్రి బుధవారం పరామర్శించారు. వారితో మాట్లాడి ధైర్యం చెప్పారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ... సంఘటన జరిగిన వెంటనే ఎక్సైజ్, పోలీసు అధికారులు వెంటనే స్పందించి హుటాహుటిన వారిని హాస్పిటల్స్‌కు తరలించారని అన్నారు. సకాలంలో వైద్యం అందడంతో బాధితులందరూ కోలుకుంటున్నారని, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. అందరూ ఒకే రకమైన లక్షణాలతో బాధపడుతున్నారని, ప్రాథమికంగా ఇది కల్తీ కల్లు వల్లే జరిగిందని భావిస్తున్నామని చెప్పారు. ఈ ఘటనపై పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే.. బాధ్యులెంతటి వారైనా వదలమని స్పష్టం చేశారు. బాధ్యులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారని వెల్లడించారు. కల్లు డిపోలను కూడా సీజ్ చేశారని, కల్లు శాంపిల్స్ ను సేకరించి ఎక్సైజ్ కెమికల్ ల్యాబోరేటరీకి.. చికిత్స పొందుతున్న వారి శ్యాంపిల్స్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారని, నివేదిక ఆధారంగా బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతో పాటు కల్లు డిపోల లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

భవిష్యత్ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి కల్లు డిపోలపై నిరంతర నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. మంత్రి వెంట ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, నెఫ్రాలజీ విభాగాధిపతి డా. గంగాధర్, డ్యూటీ డాక్టర్లు ఉన్నారు.

# సంక్షేమంతో పాటు సమపాళ్లలో అభివృద్ధి



మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రోడ్ల అనుసంధానం కీలకం
హ్యామ్ విధానంతో తెలంగాణలో 50శాతం రోడ్లు పూర్తి : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమపాళ్లలో ప్రాధాన్యతనిస్తున్నామని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం తెలిపారు. డా.బిఆర్.అంబేద్కర్ సచివాలయంలో బుధవారం ఆర్అండ్ బి శాఖ అధికారులు, ఎన్‌హెచ్‌ఎఐ అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. 5గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో మంత్రి కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి కనెక్టివిటీలో హ్యామ్ రోడ్లు కీలకం కానున్నాయని తెలిపారు.

అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ఏరియాలుగా రోడ్ల నిర్మాణాన్ని ప్రాధాన్యత క్రమంలో చేపడతామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హ్యామ్ రోడ్ల ప్యాకేజీల ఆమోదంతో టెండర్ ప్రక్రియ వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 10ఏళ్ల వరకు కూడా చెక్కు చెదరకుండా ఉండే విధంగా ఎన్‌హెచ్‌ఎఐ నిబంధనల ప్రకారం పూర్తి స్థాయిలో నాణ్యత పాటిస్తూ హ్యామ్ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. పూర్తి నాణ్యతా ప్రమాణాలను చేపట్టేలా వర్క్ ఏజెన్సీలకు ముందుగానే తెలియజెప్పాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.

అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించడంతో పాటు లో లెవెల్ బ్రిడ్జి, హై లెవల్ బ్రిడ్జ్ లాంటివి ముందే గుర్తించి భవిష్యత్‌లో ప్రమాదాలు జరగకుండా.. రవాణాకు అసౌకర్యం లేకుండా కన్సల్టెంట్ టీంలతో సంప్రదించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. హ్యామ్ విధానంలో ఆర్ అండ్ బి పరిధిలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 50శాతం రోడ్లు కవర్ అవుతాయనీ, దీన్ని సీరియస్‌గా తీసుకొని అధికారులు రేయింబవళ్ళు కష్టపడాలన్నారు . రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం పనుల ప్రారంభంతో పాటు సదరన్ పార్ట్ ఆమోదం కోసం సిఎంతో కలిసి ప్రధాని మోదీ, కేంద్రమంత్రి గడ్కరీని త్వరలో కలుస్తామని మంత్రి చెప్పారు. ఎన్‌హెచ్ 65 రోడ్డు పనుల పురోగతిపై అధికారులను ఆరా తీసిన మంత్రి మదీనాగూడ నుండి సంగారెడ్డి వరకు 6లేన్ల రహదారి విస్తరణ పనుల పురోగతిపై చర్చించి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.

టిమ్స్ హాస్పిటల్స్, వరంగల్ హాస్పిటల్, మెడికల్ కాలేజీలు, కలెక్టరేట్లు, పలు ఆర్వోబిలు నిర్మాణ చివరి దశలో ఉన్నవాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో ఎంఎల్ఎ మదన్ మోహన్‌రావు, ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఎన్‌హెచ్‌ఎఐ రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, అధికారులు, ఆర్అండ్‌బి ఇఎన్‌సి జయ భారతి, సిఇలు రాజేశ్వర్ రెడ్డి, మోహన్ నాయక్, ఎస్ఇ ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మూతపడిన కంపెనీలను పునరుద్ధరించండి
కేంద్రం మంత్రి కుమారస్వామితో రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుగారు బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామితో వారి నివాసంలో సమావేశమయ్యారు . గత పర్యటనలో కేంద్రమంత్రి కుమారస్వామిని కలిసిన సమయంలో సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ), భద్రాద్రి కొత్తగూడెంలోని స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్(ఎస్ఐఐఎల్) పునరుద్ధరణ పై చర్చించేందుకు త్వరలోనే సమావేశమవుదామని కేంద్రమంత్రి కుమారస్వామి హామీ ఇచ్చిన నేడు ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కుమారస్వామి ఆధ్వర్యంలో సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిఎండి సంజయ్ బంగా, ఇతర సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖల అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ), స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ్ (ఎస్ఐఐఎల్) పునరుద్ధరణ అవసరాన్ని, ప్రాధాన్యతను మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రికి వివరించారు. గతంలో పెద్దపల్లి జిల్లాలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ కెమికల్స్ లిమిటెడ పునరుద్ధరణను రూ. 5000 కోట్లతో చేపట్టిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆదిలాబాద్ లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ), స్పాంజ్ ఐరన్ ఇండియా లిమిటెడ (ఎస్ఐఐఎల్) మూతపడడానికి దారితీసిన పరిస్థితులను, ఈ పరిశ్రమల పునరుద్ధరణతో యువతకు ఉపాధి అవకాశాల మెరుగుదల, ఆర్థికాభివృద్ధి తదితర అంశాలను మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రికి వివరించారు. వెనుకబడిన, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈ పరిశ్రమల పునరుద్ధరణతో ప్రాంతీయాభివృద్ధిలో సమతుల్యత సాధ్యమై రాష్ట్రం, దేశం ప్రగతి బాటలో పయనిస్తాయని మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రికి వివరించారు. ఆర్థిక, సామాజిక పురోగతికి దన్నుగా నిలిచే ఈ పరిశ్రమలను పునరుద్ధరించాల్సిందిగా కోరారు. సమగ్ర వివరాలతో కూడిన లేఖను మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రికి అందించారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఈ నెలాఖరులో తెలంగాణ రాష్ట్రానికి వచ్చి, తెలంగాణలో నెలకొని వున్న కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల పనితీరుతో పాటు, సంబంధిత పరిశ్రమల పునరుద్ధరణకు చర్యలు చేపట్టే దిశగా సమీక్షను నిర్వహిస్తానని కేంద్రమంత్రి మంత్రి శ్రీధర్ బాబుకు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాల మేరకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి పాల్గొన్నారు.

## ఐపిఎల్ టికెట్ల వివాదంలో సిఐడి అదుపులో హెచ్‌సిఎ అధ్యక్షుడు?

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఐపిఎల్ 2020 క్రికెట్ మ్యాచ్ టికెట్లపై సన్‌రైజర్స్ (ఎస్ఆర్‌హెచ్), హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ)ల మధ్య నెలకొన్న వివాదంలో సిఐడి పోలీసులు హెసిఎ అధ్యక్షుడు జగన్మోహన్ రావును అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. గత ఐపెల్ మ్యాచ్‌ల సందర్భంగా ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సిఎ మధ్య టికెట్ల వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో విజిలెన్స్ అధికారులు దర్యాప్తు చేసి ఇటీవలే నివేధిక అందజేశారు. ఈ నివేధిక ఆధారంగా సిఐడి పోలీసులు రంగంలోకి దిగినట్లు సమాచారం. ఈ క్రమంలోనే హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావును అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యజమాన్యని ఇబ్బందులకు గురిచేసినట్లు విజిలెన్స్ నివేధిక పేర్కొంది. 10 శాతం టికెట్లను హెచ్‌సిఎకు ఫ్రీగా ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం ఇస్తుంది. మరో 10 శాతం టికెట్లు కావాలని యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చినట్టు విజిలెన్స్ నివేదికలో బట్టబయలైంది. ఫ్రీగా 10శాతం టికెట్లు ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ తేల్చి చెప్పింది. ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్‌రావు డిమాండ్ చేశారని, వ్యక్తిగతంగా టికెట్లు ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ తేల్చి చెప్పింది. ఎస్ఆర్‌హెచ్ టికెట్లు ఇవ్వకపోవడంతో మ్యాచ్ల సందర్భంగా జగన్మోహన్‌రావు ఇబ్బందుల గురిచేశారు. లక్నో మ్యాచ్ సందర్భంగా విఐపి గ్యాలరీలకు జగన్మోహన్‌రావు తాళాలు వేశారని విజిలెన్స్ నివేధికలో ఉంది. ఎస్ ఆర్ ఎస్ ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా విజిలెన్స్ నివేదికలో నిర్ధారణ ఆధారంగా సిఐడి పోలీసులు జగన్మోహన్‌రావును అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

### డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించిన
## పిఎంఒ కార్యాలయ డైరెక్టర్ మన్మీత్ కౌర్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్‌లో నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పిఎంఒ కార్యాలయ డైరెక్టర్ మన్మీత్ కౌర్ సందర్శించారు. ఖైరతాబాద్ ఇందిరా నగర్, బన్సీలాల్ పేట్‌లలోని జివై రెడ్డి నగర్‌లో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించారు. ముందుగా ఇందిరా నగర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశించించి, లబ్ధిదారుల ఇంట్లోకి వెళ్లి వారితో స్వయంగా ఆమె మాట్లాడారు. మంజూరు కానప్పుడు ఎక్కడ ఉన్నారని లబ్ధిదారులను అడిగితెలుసుకున్నారు. ఇంతకు ముందు ఇదేస్థలంలో గుడిసెలు వేసుకొని ఒక్క రూమ్‌లో ఉండే వారమని లబ్ధిదారులు ఆమెకు తెలిపారు. సముదాయంలో సమస్యలపై, నిర్వహణ ఎలా చేసుకుంటున్నారని వాకబు చేశారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి మాట్లాడుతూ సముదాయంలో నిర్వహణ కోసం నిర్మించిన కమర్షియల్స్ షాపులు అద్దెకు ఇవ్వడం ద్వారా వచ్చే సొమ్ముతో సముదాయం లిఫ్ట్, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడి, బస్తీ దవాఖాన, పాఠశాల దగ్గరలో ఉన్నాయా అంటూ మహిళా లబ్ధిదారులను అడిగారు. అంగన్‌వాడి టీచర్ అందిస్తున్న సేవలు వివరించారు. ఇందిరా నగర్ కాలనీలో దగ్గరలోనే బస్తీ దవాఖానా, అంగన్‌వాడి, పాఠశాల అన్ని వసతులు ఉన్నాయని లబ్ధిదారులు ఆమేకు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలు అర్హులైనవారికి అందించేందుకు మేళాలు ఏర్పాటుకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. పెన్షన్, స్వయం సహాయక సంఘాలు ఆర్థికాభివృద్ధి పొందిన రుణాలు ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారని మన్మీత్ కౌర్ మహిళలను అడిగి తెలుసుకున్నారు. డైరెక్టర్ మన్మీత్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండి.గౌతం, జిహెచ్‌ఎంసి, హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్లు నిత్యానంద, చైతన్యకుమార్, ఎస్ఈ వెంకట రెడ్డి, నర్సింగ్‌రావు, ఈఈ పి.వి. రవీందర్, హైదరాబాద్ హౌసింగ్ పిడి పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి
సిఎం రేవంత్ రెడ్డికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు లేఖ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దివ్యాంపగల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుధవారం లేఖరాశారు. దివ్యాంగుల సంక్షేమం, అభివృద్ధి కోసం 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన కాంగ్రెస్ మేనిఫెస్టోలోని హామీలు ఆయా వర్గాల్లో ఆశలు రేకెత్తించాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడుస్తున్నా, ఆ హామీల అమలు చేయకపోవడంతో ఆయా వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6,000కి పెంచుతామని, 80 శాతం పైబడి వైకల్యం ఉన్న దివ్యాంగులకు రూ.15,000 ఆర్థిక సాయం అందిస్తామని, చేయూత కింద వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు ఇచ్చే నెలవారీ పెన్షన్ రూ.4,000కి పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్నారు. కానీ ఇప్పటికీ ఈ హామీలు అమలులోకి రాకపోవడంతో వారి జీవితాల్లో ఆర్థిక భద్రత కరువైందన్నారు. కొత్తగా దరఖాస్తు చేసిన దివ్యాంగుల పెన్షన్ల మంజూరులో జరుగుతున్న జాప్యం ప్రభుత్వ చిత్తశుద్ధిపై అనుమానాలకు తావిస్తోందని విమర్శించారు. 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, కానీ ఇప్పటివరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల ఆర్థిక, సామాజిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని, వాటి తక్షణ పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రొఫెసర్ రామేశ్వర్ దాస్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే నెల్లికంటి సత్యం

**హైదరాబాద్ :** హైదరాబాద్ కామినేని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ప్రొఫెసర్ రామేశ్వర్‌దాస్‌ను సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పరామర్శించారు. వారి భార్య, కుమారుడిని కలిసి ధైర్యం చెప్పారు. హైదరాబాద్‌లో ఎఐఎస్ఎఫ్ జాతీయ స్థాయి రాజకీయ తరగతులకు హాజరైన రామేశ్వర్ దాస్ అనారోగ్యంతో హాస్పిటల్‌లో చేరి కోలుకుంటున్నారు.

## మాసబ్ చెరువు నాలాలను నమూనాగా అభివృద్ధి చేస్తాం
హైడ్రా కమిషనర్ ఎవి.రంగనాథ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మాసబ చెరువు దిలావర్ఖాన్ పెద్దఅంబర్‌పేట్ చెరువులను అనుసంధానం చేసే నాలాను ఒక మోడల్‌గా తీర్చిదిద్దుతామని హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ అన్నారు. మాసబ్ చెరువు దిలావర్ఖాన్ చెరువుల మధ్య నాలా సరిగా లేక అనేక కాలనీలు నీట మునుగుతున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలో ఇబ్రహీం పట్నం ఎంఎల్ఏ మల్ రెడ్డి రంగారెడ్డితో కలసి పలు ప్రాంతాలను బుధవారం కమిషనర్ పరిశీలించారు. మాసబ్ చెరువు దిలావర్ఖాన్ చెరువుల మధ్య జాలికుంట పరిసరాల్లో కట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కమిషనర్ పరిశీలించారు. జాలికుంటలో కట్టడం వల్ల సెల్లార్‌లోకి నీళ్లు చేరడంతో ఆగిపోయిన నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మొత్తం 7.50 కిలోమీటర్ల విస్తరించి ఉన్న ఈ నాలా పొడుగునా చాలా అభివృద్ధి చెందాల్సిన పరిస్థితుల్లో ఇప్పుడు తగిన వెడల్పుతో నాలాను నిర్మిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవన్నారు. రెవెన్యూ, జిహెచ్‌ఎంసి, ఇరిగేషన్ ఇలా సంబంధిత శాఖలన్నిటితో సమావేశాన్ని ఏర్పాటు చేసి కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామన్నారు.

**పూర్తిస్థాయిలో నాలా అభివృద్ధి..** చెరువుల మధ్య అనుసంధానంగా ఉన్న వరద కాలువలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని రంగనాథ్ అన్నారు. ఇంకా పెద్దమొత్తంలో ఇళ్ళ నిర్మాణాలు జరగలేదన్నారు. కనుక భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నాలాను నిర్మించాల్సి ఉంటుందని సూచించారు. చెరువుల ఆక్రమణ జరగకుండా చూడాలన్నారు. చెరువులలో మట్టిపోసి నింపినవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల, నాలాలను మనం కాపాడుకుంటే, వరదలకు ఆస్కారం ఉండదన్నారు. మాసబ్ చెరువులో మట్టి పోసినవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కర్మాన్‌ఘాట్, బడంగ్ పేట ప్రాంతాల్లో నాలా విస్తరణకు ఉన్న ఆటంకాలను పరిశీలించారు. కర్మాంఘాట్ ప్రాంతంలోని ఉదయ్ నగర్ కాలనీలో నాలా విస్తరణ వెంటనే చేపట్టాలని సూచించారు.

# పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వీడియో, ఫోటో కాంటెస్ట్
ఎంట్రీలకు చివరి తేదీ ఈనెల 27
టిజిటిడిసి ఎండి క్రాంతి

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** తెలంగాణ అందాలను మంత్రముగ్ధులను చేసే ప్రాంతాలపై తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఫోటోగ్రఫి, వీడియో గ్రఫీ పో టీలను నిర్వహిస్తున్నామని టిజిటిడిసి ఎండి వల్లూరి క్రాంతి ఒక ప్రకటనతో తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, వారసత్వాన్ని ప్రోత్సహించేందుకు ఈ పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రకృతి సౌందర్యం, చారిత్రక కట్టడాలు, పండుగలు, ఆహారం, పర్యాటక ఆకర్షణలు మొదలైనవి ఈ పోటీలో ఉంటాయన్నారు. ఆగస్టు నెలలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న టూరిజం కాన్‌క్లేవ్‌కు సంబంధించి పోటీలో పాల్గొనడానికి ఉత్సాహభరితమైన ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల నుండి ఆహ్వానం పలుకుతున్నామని క్రాంతి తెలిపారు. పోటీలో గెలిచిన వారికి మొదటి బహుమతిగా రూ.10 వేలు, రెండవ బహుమతిగా రూ.5 వేలు, మూడవ బహుమతిగా రూ.3 వేలు అందజేస్తామని వెల్లడించారు. ఫోటోలు, వీడియోలను గూగుల్ డ్రైవ్, మెయిల్ డ్రైవ్ లింక్‌లో photo@tgtdc.inకు అప్‌లోడ్ చేయవచ్చు, ఇందులో పాల్గొనే పేరు, సంప్రదింపు వివరాలు, వర్గం, ఎంట్రీ శీర్షిక, స్థానం మరియు తీసుకున్న తేదీ ఉంటాయి.

పోటీలకు మార్గదర్శకాలు, నిబంధనలు మరియు షరతుల వివరాల కోసం, టూరిజం వెబ్‌సైట్‌ను https://tourism.telangana.gov.inని సందర్శించాలని కోరారు. పోటీలో పాల్గొనే వారు తమ ఫోటోలు, వీడియోలను ఈ నెల 27లోపు పంపించాలని తెలిపారు.

Telangana zarur Aana

## నియోజకవర్గ అభివృద్ధికి రూ.1.20కోట్ల నిధులు మంజూరు

**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** నియోజకవర్గ అభివృద్ధికి రూ.1.20కోట్ల నిధులు మంజూరైనట్లు షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బాబర్ ఖాన్ తెలిపారు. బుధవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాబర్‌ఖాన్ మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ సహకారంతో జిల్లా మినరల్ ఫౌండేషన్ ద్వారా రూ.1.20కోట్ల నిధులను మంజూరు చేయించారని వివరించారు. త్వరలోనే టెండర్లను పూర్తి చేసి నిర్మాణ పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఆదివాసి కాంగ్రెస్ గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల రాజ్ గౌడ్, కొందుర్గు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మైనార్టీ నేత మహ్మద్ ఇబ్రహీం, చౌదరిగూడ మండల అధ్యక్షుడు రాజు, కాంగ్రెస్ నేతలు ఐస్సం, పుల్లారెడ్డి, లింగారెడ్డిగూడ అశోక్, మురళీమోహన్ అప్పిలు పాల్గొన్నారు.

## పిచ్చికుక్కల దాడిలో 25 గొర్రెలు మృతి

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** గొర్రెల మందపై పిచ్చికుక్కలు వచ్చి దాడి చేయడంతో 25గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు ఎలిగపల్లి కృష్ణయ్య తెలిపారు. బుధవారం కేశంపేట మండలం చౌలపల్లి గ్రామ శివారులో ఉన్న గొర్రెల మందపై కుక్కలు దాడులు చేయడంతో అక్కడికక్కడే గొర్రెలు మృతి చెందాయి. ఈ సందర్భంగా రైతు కృష్ణయ్య మాట్లాడుతూ చౌలపల్లి గ్రామ చుట్టు పక్కల పౌల్ట్రి ఫాంలు ఉన్నాయని, వాటిలో మృతి చెందిన కోళ్లను వ్యవసాయ పంటపొలాల్లో వేయడంతో వాటికి రుచి మరిగిన కుక్కలు మంగళవారం రాత్రి ఉన్న ఫలంగా కుక్కల గుంపు వచ్చి గొర్రెల మందపై దాడి చేయడంతో అక్కడికక్కడే 25గొర్రెలు మృత్యువాత పడ్డాయని వివరించారు. మృతి చెందిన గొర్రెల విలువ సుమారు రూ.2.50లక్షలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఆదుకొని తనకు నష్ట పరిహారం ఇప్పించేందుకు కృషి చేయాలని రైతు కృష్ణయ్య కోరారు. మూగ జీవాలపైనే కాకుండా మనుషులపై సైతం కుక్కలు దాడులు చేస్తున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కుక్కల బారి నుండి తమను రక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇష్టారాజ్యంగా మృతి చెందిన కోళ్లను వేస్తున్న పౌల్ట్రి రైతులపై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## సోలార్ పవర్‌తో శాశ్వతంగా విద్యుత్ సమస్య పరిష్కారం

### చేవెల్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**ప్రజాపక్షం/షాబాద్ :** సోలార్ పవర్‌తో శాశ్వతంగా విద్యుత్ సమస్య పరిష్కారం అవుతుందని చేవెల్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసుదన్ రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్‌లో సోలార్ విద్యుత్ మ్యానుఫాక్చరింగ్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు, పరిశ్రమలకు విద్యుత్ సమస్యలు రాకుండ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జున్నా సోలార్ సిస్టమ్ లిమిటేడ్ కంపెనీ నిర్వహకులు, విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసిలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, నాయకులు జనార్దన్ రెడ్డి, దండు రాహూల్ గుప్త సోలార్ కంపెనీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



**ప్రజాపక్షం/సరూర్‌నగర్:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని టిపిసిసి ప్రధాన కార్యధర్శి, జహిరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. నాగోల్‌లోని ఉప్పల క్యాంపు కార్యాలయంలో బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా ఉప్పల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారిలో కందికంటి మహేందర్, కిరణ్, రమణయ్య, సునీల్‌కుమార్, గౌరీ, రంగారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రమీల, దీపక్, రమ్యలున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణగౌడ్‌పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** ఎల్‌బి నగర్ ఎంఎల్‌ఏ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సహకారంతోనే డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయించారని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎస్‌కేడి నగర్‌లో జరుగుతున్న డ్రైనేజీ పనులను కాలనీ సంక్షేమ వాసులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు టి.అమరేందర్‌రెడ్డి, సెక్రటరీ ఎన్.సుధాకర్‌రెడ్డి, లక్ష్మి నరసింహ స్వామి టెంపుల్ చైర్మన్ ఆర్. సోమారెడ్డి, సెక్రటరీ జానకిరామారావు, కన్వీనర్ వెంకటేశ్వరావు సభ్యులు వెంకటరమణ, జంగారెడ్డి, తులసిరెడ్డి పాల్గొన్నారు.

# చెరువులను పరిరక్షిస్తాం

### హైడ్రా కమిషనర్ రంగనాథ్

**ప్రజాపక్షం/తుర్కయంజాల్ :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఉన్న చెరువులు, కుంటలను పరిరక్షిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అభ్యర్థన మేరకు బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మునగనూరు, ఇంజాపూర్ చెరువులను కుంటలను, నాలలను ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తుర్కయంజాల్ మున్సిపాలిటి నుంచి పెద్దఅంబర్ పేట్ వరకు ఆక్రమణకు గురైన 7.5 కి.మీ నాలా నెట్ వర్క్ ను డ్రోన్ ద్వారా గుర్తించి, మోడల్ కేసుగా తీసుకుని నాలా ఆక్రమణలను గురైన ప్రాంతలను తొలగిస్తామని, అలాగే నాలాను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హైడ్రా కమీషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. నాలాలను కబ్జా చేసి అక్రమంగా వ్యాపార సముదాయాలు నిర్మించిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తొర్రూరు లో గత ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తిగా ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉండడంతో గతంలో కురిసిన వర్షాలకు ఇండ్లు మొత్తం నీటిలో ఉన్నాయని, హైడ్రా ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియపరచి వారి సూచన మేరకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నాలలపై అక్రమంగా నిర్మించిన వ్యాపార సముదాయాలను కూల్చివేసి, నిబంధన ప్రకారంగా పూడికతీత కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, స్థానిక నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, ఒక్క వంశీధర్ రెడ్డి, మాసబ్ చెరువు పరిరక్షణ సమితి అధ్యక్షులు బచ్చిగళ్ళ రమేష్, రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బిసిల మహాధర్నాకు తరలిరండి

**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించి, చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్‌చేస్తూ ఈ నెల 15న బిసి ప్రజాప్రతినిధుల ఫోరం (బిసిపిఎఫ్) ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ బిసిల మహాధర్నా కు తరలిరావాలని మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్,బిసి మేధావుల ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఎఎస్ టి.చిరంజీవులు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, ప్రధానకార్యదర్శి ప్రణీత్ చంద్ర, తెలంగాణ రాష్ట్ర ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథులుగా వారు విచ్చేసి, ఇతర బిసి సంఘాల నేతలతో మహాధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో బిసి సంఘం నేతలు ప్రణీత్ చౌదరి, బాలగోని బాల్‌రాజ్‌గౌడ్, కెవి.గౌడ్,పొన్నం దేవరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## చిన్నారి కిడ్నాప్ కథ సుఖాంతం

**ప్రజాపక్షం/శంషాబాద్:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో మంగళవారం సాయంత్రం జరిగిన ఆరేళ్ల చిన్నారి కిడ్నాప్ కథ సుఖాంతమైంది.స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని కంత్రమోని లక్ష్మీమమ్మ అనే మహిళ తన ఇద్దరు పిల్లలను తీసుకుని శంషాబాద్ కల్లు కంపౌండ్ లో కల్లు తాగుతుంది.అయితే అదే కల్లు కాంపౌండ్ లోకి వచ్చిన గుర్తుతెలియని మహిళ లక్షీమమ్మ కూతురు కీర్తన (06)కు మయమాటలు చెప్పి ఎత్తుకెళ్లాపోయింది.తన కూతురును ఎవరో గుర్తుతెలియని మహిళ మాటల్లో పెట్టి ఎత్తుకెళ్లిద్దంటూ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది.ఈ మేరకు శంషాబాద్ ఆర్‌జిఐ పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితురాలు కోసం ఆర్‌జిఐ ఇన్స్పెక్టర్ బాలరాజు ఆధ్వర్యంలో రాత్రంతా గాలింపు చర్యలు చేపట్టారు.దాదాపుగా వందల సిసిటివి ఫుటేజ్‌లు పరిశీలించి ఆచూకీ కనుగొన్న ఆర్జీఐ పోలీసులు చిన్నారిని సురక్షితంగా రక్షించారు.నిందితురాలైన రజిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.పోలీసులు సదరు మహిళ శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాల్లగూడ ఇందిరానగర్ దొడ్డికి చెందిన మహిళగా గుర్తించిన పోలీసులు కిడ్నాప్ కు గురైన చిన్నారిని తల్లిదండ్రులకు అప్పజెప్పారు.

## 23, 24న ఢిల్లీలో ఒబిసిల జాతీయ సదస్సు

### పోస్టర్ ఆవిష్కరించిన ఎంపి కృష్ణయ్య

**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** బిసిలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23, 24న ఢిల్లీలో ఒబిసి జాతీయ సదస్సులను నిర్వహించనున్నట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈ సదస్సుకు ఎపి, తెలంగాణ, కర్నాటక, ఒడిశా రాష్ట్రాల నుంచి బిసి నేతల తోపాటు వివిధ పార్టీల ఎంపిలు పాల్గొంటారని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, ఎపి బిసిసంక్షేమ సంఘం అధ్యక్షులు బోను దుర్గా నరేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సదస్సుకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిసిల చిరకాల కోరికను కేంద్రప్రభుత్వం గౌరవించి, కులగణనకు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు. బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ, విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలుతీసుకొంటారని ఆశాభావం వ్యక్తంచేశారు. సమావేశంలో కవిత హైందవి, శారద, విక్రమ్, శారద, అంజి, సతీశ్, రాందేవ్ పాల్గొన్నారు.



## దళితులపై దౌర్జన్యం, అక్రమాలు అపాలి : సిపిఐ

**ప్రజాపక్షం/షాబాద్ :** దళితుల భూముల పై దౌర్జన్యం, అక్రమాలు ఆపివేయాలని సిపిఐ చేవెళ్ల నియోజక వర్గ ఇంచార్జ్ రామస్వామి, రాష్ట రైతు సంఘం ఉపధ్యాక్షుడు ప్రభులింగంలు పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల నియోజక వర్గ పరిధిలోని మొహినాబాద్ మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో సర్వే నెం.180లో 99.14 గుంటల భూమి గత 70 సంవత్సరాల క్రితం బిసిలకు, దళిత రైతులకు అప్పటి ప్రభుత్వం సాగు చేసుకోమని భూమలు ఇచ్చింది. ఇటి భూమిని కాంగ్రేస్ ప్రభుత్వం దౌర్జన్యంగా భూములను లాకునేందుకు ప్రయత్నిచడం సరికాదని చేవెళ్ల నియోజకవర్గ సిపిఐ నాయకులు దళిత రైతులకు మద్దత్‌గా రైతుల పంట పోలాలను పరిశీలించి రైతులకు అండగా నిలబడ్డారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు రామ స్వామి, ప్రభులింగం మాట్లాడుతూ.. గతంలో రైతులకు ఇచ్చిన భూములను సాగు చేసుకుంటు సుమారుగా 500 కుటుంబాలు జీవిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు భూమి సాగుచేసుకునేందుకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మొహినాబాద్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, అంజయ్య, శంకరపల్లి మండల కార్యదర్శి సుధీర్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినులకు కరాటే విద్య అవసరం

**ప్రజాపక్షం/కొత్తూరు:** ఆత్మస్థైర్యం కోసం విద్యార్థినీలు కరాటే విద్యను నేర్చుకునేందుకు కృషి చేయాలని నాగర్‌కర్నూల్ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ పి.శైలజ సూచించారు. బుధవారం షాద్ నగర్ పట్టణ శివారులో ఉన్న గురుకుల కళాశాలలో నిర్వహించిన కరాటే పోటీల్లో విద్యార్థినీలు అత్యుతమ ప్రతిభ కనబరిచి 12వ సౌత్ ఇండియా నేషనల్ చాంఫియన్ షిఫ్ పోటీలకు కళాశాలకు చెందిన వి.గీత, కె.అశ్వర్యలు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినీలను గురుకుల కళాశాల అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపల్‌లు ప్రత్యేకంగా అభినంధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శైలజ మాట్లాడుతూ విద్యార్థినీలు విద్యతోపాటు ఆత్మ రక్షణ కోసం కరాటే విద్యను నేర్చుకునేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి.జ్యోతి, అధ్యాపకులు పిడి రేణుక, కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎతినే చెన్నయ్య పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాల్సిందే

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి డిమాండ్

### సార్వత్రిక సమ్మె విజయవంతం

**ప్రజాపక్షం/ఎల్‌బినగర్ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల నల్ల చట్టాలను రద్దు చేయాల్సిందేనని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి, ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం హయత్ నగర్ మండల కేంద్రంలో కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా హయత్ నగర్‌లోని విజయవాడ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులన్నిటిని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తుందన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న 43 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, కాంట్రాక్టు వ్యవస్థను పూర్తిగా రద్దుచేసి పెర్మనెంట్ ఉద్యోగాలు కల్పించాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్, ఇఎస్ఐని క్రమబద్ధీకరించాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు నెలసరి 6వేలు ఫించన్ ఇవ్వాలని, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర, కనీస మద్దతు ధర చట్టం తేవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శేషురాజుపల్లి శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా హర్సింగ్ నాయక్, బిజసి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శిసామిడి వంశీ వర్ధన్‌రెడ్డి, ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు కేతరాజు నరసింహ, అబ్దుల్లాపూర్‌మెంట్ మండల సహాయ కార్యదర్శి పబ్బతి లక్ష్మ ణ్, హయత్ నగర్ మండల నాయకులు మర్రి శోభన్, నాగరాజు, కృష్ణ, అరుణ, సరిత, మధు పాల్గొన్నారు.

ఎఐటియుసి ఆధ్వర్యంలో ఎల్‌బి నగర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన లేబర్ కోడ్‌కు వ్యతిరేకంగా దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఎఐటియుసి మున్సిపల్ ఆధ్వర్యంలో లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 చట్టాల గాను 29 కార్మిక చట్టాలు తొలగించి నాలుగు లేబర్ కోడులు చేస్తూ పనిగంటలు పెంచడం అంటే కార్మికుల సంఖ్య తగ్గించడమే అనేక మంది కార్మికులు నిరుద్యోగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే లేబర్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమవలో మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి మద్దిలేటి, గౌరవ అధ్యక్షులు సుధాకర్, యాదమ్మ, లక్ష్మ మ్మ, పద్మ్మ, శ్రీకాంత్, దయాకర్, లక్ష్మి, శ్రీరాములు, ఇందిరమ్మ, ఆంశమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

**గండిపేట :** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నార్సింగి చౌరస్తాలో ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎస్ మల్లేష్ ఆధ్వర్యంలో నార్సింగి చౌరస్తాలో, రాజేంద్రనగర్ సర్కిల్ ఆరంఘార్ చౌరస్తాలో రంగారెడ్డి జిల్లా మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ రంగాల కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాతం అశోక్‌యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్ మాజీ కౌన్సిలర్ ఉషారాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్, కిరణ్, సిపిఐ నాయకులు శంకరయ్య, బాబు, మాధవ్, రాజేంద్ర నగర్ మండల కార్యదర్శి టి.ఆనంద్, అధ్యక్షులు సాయిలు, శ్రీకాంత్ , రాజు, వెంకటేష్, ఎల్లప్ప, విక్రం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**కొందుర్గు:** ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రైవేటీకణ చేయడంతోపాటు కార్పోరేట్ సంస్థలకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం యత్నిస్తుందని, దీన్ని అడ్డుకునేందుకు కార్మిక లోకం ఏకం కావాల్సిన అవసరం ఉందని బికెఎంయు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య అన్నారు. బుధవారం జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కొందుర్గు మండల కేంద్రంలో సిపిఐ చౌదరిగూడ మండల కార్యదర్శి జిల్లెల వెంకటేష్ ఆధ్వర్యంలో మోటర్ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బికెఎంయు జిల్లా కోశాధికారి ఎం.కృష్ణ, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్‌నాయక్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు వీరేశం, గోపాల్, రమేష్, తిరుమలేష్, రాము, పాపయ్య, యాదయ్యలు పాల్గొన్నారు.

**తుర్కయంజాల్ :** కార్మిక హక్కులను కాపాడాలని, మోదీ తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి, ఓరుగంటి యాదయ్య, సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. కార్మిక హక్కులను కాపాడాలని బుధవారం కార్మిక సార్వత్రిక సమ్మెలో భాగంగా భాగంగా తుర్కయంజాల్ కూడలిలో ఎఐటియుసీ, సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు పాల్గొని నినాదాలతో సాగర్ హైవేపై ఆందోళన చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు డి.కిసాన్, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్, ఎఐటియుసి నాయకులు గొరిగే నర్సింహా, శ్రీశైలం గౌడ్, దేవా నాయక్ నాగేశ్వర్, శ్రీకాంత్, కృష్ణయ్య, కురుమూర్తి, రాములు, శ్రీను, ఏఐవైఎఫ్ నాయకులు శివ, శ్రీకాంత్, ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, ప్రకాష్ కారత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

**ఇబ్రహీంపట్నం :** బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ కార్మిక సంఘాలు బుధవారం చేపటిన సార్వత్రిక సమ్మె ఇబ్రహీంపట్నంలో విజయవంతం అయింది. వామపక్ష కార్మిక సంఘాలు, ఆశ వర్కలు, గ్రామ పంచాయతీ, ఆర్టిసి కార్మీకులు ర్యాలీలు నిర్వహించారు.

**శంషాబాద్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, మునుపటి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెల్లో భాగంగా శంషాబాద్ పట్టణంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ అనంతరం బస్టాండ్ కూడలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన చేపాట్టారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని, దీంతో కార్మికులు నష్టపోతున్నారు. నిత్యవసర ధరలు పెరుగుతుంటే జీతాలు పడిపోతున్నాయని, ఈ పరిస్థితులు కార్మిక వర్గాన్ని అగాధంలోకి నెట్టుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల శ్రమ ఫలితంగా నగరాలు,భావనలతో నిండుతున్నాయి.కానీ వారి హక్కులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం నైతికంగా వైఫల్యం చెందుతోందని విమర్శించారు. కనీస వసతులే లేని పరిస్థితిలో వారు దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని ఆయన వాపోయారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమం దిశగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.యాదగిరి, మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్, సత్యనారాయణ, కాజా పాండు, షఫీ పాల్గొన్నారు.





















## అభివృద్ధే లక్ష్యంగా 100 రోజుల ప్రణాళిక



**ప్రజాపక్షం/దమ్మాయిగూడః** 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన సూచన మేరకు బుధవారం దమ్మాయి గూడ మున్సిపాలిటీ పరిధిలోని కుందన్‌పల్లిలో కమిషనర్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో వైజాగ్ డిఫెన్స్ అకాడమీలో వేస్ట్ జనరేటర్‌ను గుర్తిం చారు. వీధి కుక్కలు, పెంపుడు కుక్కలపై అవగాహన కార్యక్రమం, రోజువారీ కార్యాచరణలో భాగంగా వాణిజ్య లైసెన్సులు పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భవన్ యాప్ ద్వారా నమోదును తనిఖీ చేశారు. ఆస్తుల నమోదు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్, డిఇ, శానిటరీ ఇన్‌స్పెక్టర్, లా సంఘాలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు చెక్కులు అందజేత



**ప్రజాపక్షం/చర్లపల్లిః** బోనాలకు అందించే అమౌంట్‌ను పెంచాలని ఉప్పల్ ఎంఎల్‌ఎ బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం చర్లపల్లి డివిజన్‌కు చెందిన బోనాలకు సంబంధించిన ఆలయాల చెక్కులను ఎంఎల్‌సి అద్దంకి దయాకర్, ఉప్పల్ ఎంఎల్‌ఎ బండారి లక్ష్మారెడ్డి కలసి చెక్కులను అందజేశారు. బోనాల పండుగకు ఆలయాలకు ఇచ్చే అమౌంట్ పెంచాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్‌క్లబ్‌కు నూతన కార్యాలయం ప్రారంభం

**ప్రజాపక్షం/శామీర్‌పేటః** ఉమ్మడి శామీర్‌పేట మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యాలయాన్ని బుధవారం మేడ్చల్ మార్కెట్ కమిటి చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహయాదవ్, జిల్లా ఆర్‌టిఎ మెంబర్ జైపాల్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌లు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు క్యాతం రవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి శామీర్‌పేట ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి స్థలం కేటాయించుటకు కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటు ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని సిఐ శ్రీనాథ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్‌రాజ్‌గౌడ్, జనరల్ సెక్రటరి వెంకట్రామ్‌రెడ్డి, జీనోమ్ వ్యాలీ సిఐ వెంకట్‌రెడ్డి, డిఐ రాజు, శామీర్‌పేట కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌గౌడ్, బిఆర్‌ఎస్ శామీర్‌పేట అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నాయకులు ఎఎంసి డైరక్టర్ శ్వేత, తుంకి రమేష్, శశిధర్‌రెడ్డి, బాలకృష్ణ, రవీందర్‌గౌడ్, ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## సెల్ టవర్ తొలగింపుకు వినతి

**ప్రజాపక్షం/దుండిగల్ :** ప్రజలకు హాని కలిగించే సెల్ టవర్‌ను తక్షణమే తీసివేయాలని దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అమురం గోపాల్ రెడ్డి, నాయకులు చినంగి వెంకటేశం ముదిరాజ్ అన్నారు. దుండిగల్ గ్రామం శ్రీనివాస్ నగర్ వివేకానంద విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సెల్ టవర్ ను తీసివేయాలని బుధవారం మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ల నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నంగి మల్లేష్, పండు గౌడ్, వి.నరేందర్, మోహన్ దాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలన్న డిమాండ్‌తో 13న మహాగర్జన సభ

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** వికలాంగులకు రాజకీయ విజర్వేషన్లు కల్పించాలని, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలన్న డిమాండ్లతో ఈ నెల 13న జరిగే మహాగర్జన సభను విజయవంతం చేయాలంటూ వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్.వినయ్ కోరారు. మంద కృష్ణ పిలుపు మేరకు విఎచ్‌పిఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి అనుబంధ సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు కేశపాగ, రాంచందర్ మాదిగ, విచ్‌పిఎస్ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి నర్సింహ, ఎంఆర్‌పిఎస్‌ఎంఎస్‌పి జాతీయ జిల్లా ఇన్‌చార్జి లక్ష్మణ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదిన్నర దాటినప్పటికి వికలాంగులు, వితంతువులు, వృద్దులు, ఒంటరి మహిళలకు ఇవ్వాల్సిన పెన్సన్లు పెంచుతామని హామీలిచ్చినా ఇప్పటి వరకు అమలు పరచలేదన్నారు. ఈ సమావేశంలో వడ్డేపల్లి శివకుమార్, తెలంగాణా రాష్ట్ర జర్నలిస్టు ఫోరమ్ మనోహర్, బండారి లక్ష్మి, రజిత, నర్సింహ ఈశ్వరయ్యలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిరంకుశత్వాన్ని ప్రతిఘటిద్దాం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో సిఐటియు, ఎఐటి



యుసి, ఎఐసిటియు ఆధ్వర్యంలో సమ్మె ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ ఎఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, ఐఎన్‌టియుసి జిల్లా నాయకులు విజయ చందర్, ఎఐసిటియు మండల నాయకులు దస్తగిరి మాట్లాడుతూ, కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రకటించాలని, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతం అయిందన్నారు. ఈ సమ్మెకు ప్రజలు, ప్రజాతంత్ర వాదులు బాసటగా నిలిచారన్నారు. లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికవర్గం, ఉద్యోగ వర్గం, కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, ఫెడరేషన్ లు, అసోసియేషన్లు సమ్మెలో పాల్గొన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ 282 జిఒని తీసుకొచ్చిందన్నారు. లేబర్ కోడ్స్ అమల్లో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వాలు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10 గంటల పనిదినాన్ని అమలు చేయడంతో పాటు రాత్రి పూటకూడా మహిళలు పనిచేయాలని నిర్ణయించిందన్నారు నాలుగు లేబర్ కోడ్ల సాగుతో కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ కఠినతరం చేశారనీ కార్మిక సంఘాల రద్దు చేసేందుకు చూస్తున్నారని కార్మిక శాఖ పూర్తిగా నిర్వీర్యం చేసి యాజమాన్యాలకు లబ్ధి చేకూర్చే విధంగా మార్చారన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక హక్కులను నిర్వీర్యం చేయటం, కార్మిక చట్టాలను సరళతరం చేయడం, కార్మిక సంఘాలు లేని భారతదేశాన్ని పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు బహుమానంగా ఇచ్చే దానికోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం తహతహలాడుతుందన్నారు. దశాబ్దాలపాటు కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ఆ బాధ్యత కార్మికవర్గంపై ఉందన్నారు. ప్రజల ఆస్తులను కార్పొరేట్స్‌కు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతకు విచ్ఛిన్నం చేసే చర్యలను ఈ సమ్మె జయప్రదం చేయటం ద్వారా తిప్పికొడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఎఐటియుసి,



ఎసిటియుఐ, ఎన్‌టిసి నాయకులు, కార్యకర్తలు ఎం. చంద్రశేఖర్ ఆశీ, యాదయ్య, దస్తగిరి విజయ చందర్ సుభాష్ రవి కిరణ్ రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్‌లోః** బుధవారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ రైల్వేస్టేషన్ వద్ద ఎఐటియుసి రాష్ట్ర నాయకులు కల్లూరి జయచంద్ర, సిఐటియు నాయకులు చింతల యాదయ్య, సిపిఐ మండల కార్యదర్శి లోట్టి ఈశ్వర్, సిపిఎం మండల కార్యదర్శి సబిత,ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సృజన, కార్మిక సంఘాల నాయకులు కార్మికులు పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించారు. కార్మికులచే జండాలు పట్టుకొని రైల్వేస్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.

**. ఆల్వాల్‌లో...** తెలంగాణా రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రవి చంద్రన్ ఆధ్వర్యంలో ఆల్వాల్ జిహెచ్‌ఎంసి సర్కిల్ కార్యాలయం నుండి మీసేవ మీదుగా కార్మికుల ప్రదర్శన నిర్వహించారు. ఎఐటియుసి జిల్లా కార్యదర్శి జి. మహేందర్, ఆల్వాల్ పట్టణ జిహెచ్‌ఎంసి అధ్యక్షుడు సయ్యద్ కౌసర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,తిరుపతి,





శేఖర్, సిపిఐ ఆల్వాల్ పట్టణ కార్యదర్శి అమరావతి బాబు, కె.సహదేవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఇసిఐఎల్‌లో...** మేడ్చల్ జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడి ఇతర మహిళా కార్మికులతో ఇసిఐఎల్ చౌరాస్తా నుండి కాప్రా జిహెచ్‌ఎంసి సర్కిల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసగా నినదించారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర సంఘీభావం వ్యక్తం చేస్తూ ధర్నాలో పాల్గొని కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడి ప్రభుత్వాన్ని గద్దె దించుతామన్నారు. కాప్రా మున్సిపల్ కార్మికుల జాక్ నాయకులు మిరియాల సాయిలు, జాన్, శివయ్య, అరవింద్, సాలయ్య, జంగయ్య, మధు కుమార్, సుదర్శన్, సాయి, ఆంజనేయులు, మహేష్, అనిల్, నాగమణి, మణెమ్మ, ఉప్పలమ్మ, సునీత, పుష్పలత, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి, ఉన్ని కృష్ణన్, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి రేవతి, శోభారాణి, అంగన్‌వాడి జిల్లా కార్యదర్శి రమేష్, రాంకీ యూనియన్ జనరల్ కార్యదర్శి దుర్గయ్య, బాబురావు, హేమ, సునీత, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**చర్లపల్లిలో :** ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని ఎఐటియుసి స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఎస్. శంకర్ రావు అన్నారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా ఎఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో చర్లపల్లి, నాచారం, మల్లాపూర్ పారిశ్రామికవాడలో ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాన్ని 26 వేలకు పెంచాలని, రోజుకు 8 గంట ల పని దినాలుగా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు సత్యప్రసాద్, ఎన్ నర్సింహ, జోషి, బాలకృష్ణ, మోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**చర్లపల్లి పారిశ్రామికవాడలో**

కేంద్ర కార్మిక సంఘాలు బుధవారం తలపెట్టిన దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మె విజయవంతం అయిందని హిందూస్థాన్ గ్యాస్, ఇండియన్ గ్యాస్ కంపెనీ కార్మిక నాయకులు అన్నారు. బుధవారం చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేస్2లోని హెచ్‌పిగ్యాస్ కంపెనీ కాంట్రాక్టర్ వర్కర్స్, డ్రైవర్లు, ఇండియన్ గ్యాస్ కాంట్రాక్టర్ లోడింగ్, అన్‌లోడింగ్ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు కొక్కొండ రాము, లింగం నవీన్, పోచయ్యగౌడ్, శ్రీరాములు, విఠల్, ఎం శ్రీనివాస్, లింగారరెడ్డి, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



వికారాబాద్‌లో: వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎంఆర్‌పి చౌరస్తా నుండి ఆర్‌డిఓ కార్యాలయం వారకు ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించి అనతరం ఆర్‌డిఎ కార్యాలయం ముందు అన్ని ప్రజాసంఘలన నాయకులు పాల్గొని మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే ందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో అన్ని కార్మిక సంఘలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో మహిపాల్ , వెంకటరములు , కృష్ణయ్య , వై,గీత, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు

### ఎమ్మెల్యే బండారు

**ప్రజాపక్షం/కాప్రా:** మల్లాపూర్ డివిజన్‌లోని మల్లాపూర్, ఎస్వీ నగర్, బాబానగర్ ప్రాంతాల్లో రూ.50లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి బుధవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలలో డ్రైనేజి పనులు పూర్తవగానే సిసి రోడ్లు వేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రాధాన్యతా పరంగా అభివృద్ధి కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి కాప్రా సర్కిల్ డిఇ రూప, వర్క్ ఇనస్పెక్టర్ రామారావు, కాలనీ అధ్యక్షులు నెమలి రవికుమార్, బిఆర్‌ఎస్ శ్రేణులు వాసు గౌడ్, కుంటి కృష్ణ, శ్రీశైలం, రవి, సాయికుమార్, శ్రీనివాసరెడ్డి, యాదగిరి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. మరో కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్‌కు చెందిన 58 మందికి ఎమ్మెల్యే కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కల్సి ఎమ్మెల్యే పంపిణీ చేసారు. తహసీల్దార్ వాణి రెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, ప్రభుదాస్, బన్నాల గీత, ప్రవీణ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బూత్ లెవల్ అధికారులకు శిక్షణా కార్యక్రమం

### అదనపు కలెక్టర్ సుధీర్

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** బూత్ లెవెల్ అధికారులు ,క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పరిశీలించాలని ,మార్పులు , చేర్పులపై అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. ఇందులో మండలంలోని ,మున్సిపల్ లోని బూత్ లెవల్ ఆఫీసర్స్‌కు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫారం 6,7,8 నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చన్నారు.

ఓటర్ జాబితాలో అవసరమైన చోట పాత పోటోలు తొలిగించి నూతన పోటోలు అప్లోడ్ చేయాలన్నారు. పేర్లను తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సవరించాలన్నారు.

ఫారం 6ద్వారా కొత్త ఓటర్లను నమోద చేయాలని తెలిపారు. మరణించిన వారి పేర్లను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మి నారాయణ, ట్రైనింగ్ అధికారి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగం

**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** ఖరీదైన వైద్యానికి నోచుకోలేని వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. భరత్‌నగర్ నివాసి శ్రీనివాసాచారికి సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.21వేల చెక్కును బుధవారం అందచేసారు.

## లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా సారా శ్రీనివాస్ గౌడ్

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్:** లయన్స్ క్లబ్ ఆఫ్ నూతన ఘట్‌కేసర్ అధ్యక్షులుగా సారా శ్రీనివాస్ గౌడ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జనరల్ సెక్రెటరీగా బచ్చు ప్రమోద్ గుప్తా, ట్రెజరర్‌గా సన్నిధి కృష్ణ ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్‌గా రేసు లక్ష్మారెడ్డి, ఉడుత హిమబిందు,క్లబ్ మెంబర్షిప్ చైర్మన్‌గా బచ్చు నాగేష్ గుప్త, ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సారా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నన్ను ఏకగ్రీవంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు నాపై ఇంత పెద్ద బాధ్యత పెట్టినందుకు మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలోనే మన లయన్స్ క్లబ్‌ను ప్రథమ స్థానంలో తీసుకపోవడానికి కృషి చేస్తానని నాకు సహకరించిన తోటి సభ్యులకు మిత్రులకు వేముల నాదం గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

ఈ కార్యక్రమంలో మేడిపల్లి లయన్స్‌క్లబ్ అధ్య



క్షులు వేముల నాదం గౌడ్, జనరల్ సెక్రెటరీ పల్లె బాలరాజు గౌడ్, శారదా గౌడ్,లావణ్య, సందీప్, నూతన సభ్యత్వం తీసుకున్న సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి

### కలెక్టర్ ప్రతీక్ జైన్

**ప్రజాపక్షం/నవాబుపేట్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. బుధవారం నవాబుపేట్ మండలంలోని స్థానిక ఎమ్మెల్యే యాదయ్య సొంత గ్రామం చించల్‌పేట్ ఎమ్మెల్యేతో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా సమస్యలను గుర్తిస్తూ ప్రజలకు అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ భై మండలంలోని సమస్త ప్రాణుల జీవన మనుగడకు చెట్లే ఆధారం అన్నారు. భవిష్యత్ తరాలకు ఇబ్బందులు రాకుండా ఉండాలని, అంటే మనిషికి ఒక మొక్క నాటడంతో పాటు మొక్కలను సంరక్షిస్తూ పెంపకాల బాధ్యతలను తీసుకోవాలన్నారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి యూనిఫార్మ్స్,టెక్స్ట్ బుక్స్, పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధిని అందజేశారు. అనంతరం అక్నాపూర్,అత్తాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. పేదవారికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూస్తానని అన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులు ఉంటే తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ రాథోడ్ గీతసింగ్, రాంరెడ్డి, ఎంపి



డిఒ అనూరాధ, తహసీల్దార్ బుచ్చయ్య, ఎండి ఖదీర్, రాజశేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పిల్లల హక్కులను కాపాడటం మన అందరి బాధ్యతః** వికారాబాద్ జిల్లాలోని తహసీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తహసీల్దార్ ప్రతి మంగళవారం,శుక్రవారం పాఠశాలలను సందర్శించి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేయాలి, చెంచు కుటుంబాలు ఉన్నట్లయితే స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడి ప్రతి ఇంటికి చదరపు గజాలు భూమిని కేటాయించుటకు ప్రతిపాదనలు పంపించాలన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లో రిజెక్ట్ చేయరాదని, ఇకె వైసి చేస్తే, లాగిన్ లోకి వెళ్తుంది అన్నారు. భారత దేశం బాల కార్మికుల సంరక్షణకు, వారి హక్కుల పరిరక్షణకు స్పష్టమైన చట్టాలను అమలు చేస్తోందన్నారు. 14 సంవత్సరాల లోపల ఉన్న పిల్లలను ఎలాంటి వృత్తులలో అయినా నియమించడం నేరంగా పరిగణించబడుతుందని వారు ఏ విధమైన వాణిజ్యరంగాలల్లోనైనా పనిచేయించడం నేరం అని అన్నారు. 14 నుండి 18సంవత్సరాలలోపు పిల్లలను ప్రమాదకరమైన వృత్తులలో పెట్టడం నేరం అన్నారు. చట్టం అమలు చేయాలని సూచించారు. బాలల హక్కులను పరిరక్షించేందుకు, సమగ్ర అవగాహన కార్యక్రమాలు, స్కూళ్లలో ప్రచారాలు , గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర లింగ్యానాయక్, సుధీర్, ట్రైనింగ్ కలెక్టర్ హర్స్‌చౌదరి, డిడబ్ల్యుఒ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

**ఇవిఎం గోడౌన్‌ను సందర్శన :** వికారాబాద్ జిల్లా కేంద్రాంలోని తహసీల్దార్ కార్యాలయంలోని ఇవిఎం గోడౌన్ సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో సందర్శన జరిపారు. ఇవిఎం గోడౌన్‌కు వేసిన సీళ్లను పరిశీలించి, సిసి టీవీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి పట్లు, ఇతర ఎన్నికల సమాగ్రిని భద్రపరిచిన తీరును పరిశీలించారు. రిజిస్టర్లను పరిశీలించి సంతకాలు చేశారు. తహసీల్దార్ కార్యాలయంలోని మరమ్మతు పనులు పూర్తి అయిన వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తహసీల్దార్ లక్ష్మి నారాయణ , నేమత్ హాలి, తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ నౌకరీ రావాలంటే ప్రభుత్వ బడుల్లోనే చదువు

### ఘనంగా విద్యార్థి తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం

### ఆధ్యాత్మిక వేత్త, విద్యావేత్త డాక్టర్ భాస్కరయోగి

**ప్రజాపక్షం/కొడంగల్‌ః** జీవితంలో సర్కార్ నౌకరి రావాలంటే సర్కార్ బడుల్లోనే విద్యనభ్యసించాలని ఆధ్యాత్మిక వేత్త, విద్యావేత్త డాక్టర్ భాస్కర యోగి అన్నారు. బుధవారం కొడంగల్ నియోజక వర్గంలోని బోంరాస్‌పేట మండల పరిధిలోని ఎన్కెపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతు న్న విద్యార్థినీ విద్యార్థులకు బల భీమా న్యూస్ చానెల్ మరియు మాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా బ్యాగులు, ఐడి కార్డులు, పలకలు, టై, బెల్టులు, షూస్‌లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేష్‌రెడ్డి, జిల్లా డిప్యూటి డిఎంహెచ్ఒ డాక్టర్ రవీంద్రయాదవ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌లు విద్యార్థుల ను, విద్యార్థి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడు తు ప్రభుత్వ బడులలో చదివిన విద్యార్థులకు, ప్రైవేట్ బడులలో చదివిన విద్యార్థులకు ఉన్న తేడాలను తెలియజేశారు. ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులకు స్వేచ్ఛతోపాటు సమాజంపై అవగాహన పెరుగుతుందని, ప్రైవేట్ బడులలో చదివే పిల్లలకు చదువు తప్ప మరొకటి తెలియదన్నారు. అందుకు ప్రభుత్వాలు కూడా ప్రభుత్వ బడులను బలోపేతం చేసే దిశగా కార్యాచరణలు రూపొందించి ముందుకు సాగుతున్న నేపథ్యం లో బల భీమా





న్యూస్ చానెల్ ద్వారా ఇలాంటి పిల్లలకు చేయూతనివ్వడం ఎంతో హర్షణీయమన్నారు. ప్రభుత్వ బడులలో విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనంతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, డ్రస్సులు వంటి అనేక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో కార్పోరేట్ స్థాయిలో విద్యార్థులకు విద్యాబోధనలు నేర్పించేందుకు డిజిటల్ (ఎల్ఈడి)క్లాసులు, ఫర్నిచర్‌లను ఏర్పా టు చేయడం శుభపరిణామమన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థినీవిద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్కెపల్లి గ్రామంలో నూతన పాఠశాల భవనంతో పాటు ప్రహరీ గోడ మంజూరు కావడం జరిగింద ని మండలంలోనే ఎన్కెపల్లి పాఠశాల ముందుస్తు లో ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిపరమేశ్వరిని అభినందించారు. బల భీమా న్యూస్ చానెల్ మరియు మాస్ స్వచ్ఛంద సంస్థకు తోడుగా నిలిచిన గ్రామ మహిళా సంఘాల మహిళలు ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలు చదవాలనే సంకల్పంతో తీర్మానాలు చేసి ప్రతి పిల్లవాడిని గ్రామంలోని బడికి పంపించే విధంగా కార్యాచరణ రూపొందించిన మహిళలను, సమావేశానికి వచ్చిన అతిథులతో పాటు గ్రామస్థులకు భోజనాలు వడ్డించిన కృతజ్ఞతతో మహిళలను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముందుగా అటవీ శాఖ రేంజ్ అధికారి సవిత, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పూజారి నర్సిములు సమక్షంలో వనమహోత్సవాన్ని నిర్వహించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ శ్రీధర్‌రెడ్డి, బోంరాస్‌పేట, కొడంగల్ మండలాల ఎంఇఒలు రాం రెడ్డి, హరిలాల్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, గౌరారం గోపాల్, పాఠశాల సిహెచ్‌ఎం, ఎపిఎం సాయన్న, పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములు గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ మల్లేషం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింములు గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, పెద్ద కుర్వ శేఖర్, మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువజన సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# క్రీడ

## హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అరెస్ట్



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అరెస్ట్ అయ్యారు. సన్‌రైజర్స్ హైదరాబాద్, హెచ్‌సిఏ వ్యవహారంలో సిఐడి చర్యలు చేపట్టింది. జగన్మోహన్‌రావుతో పాటు మరో వ్యక్తిని సిఐడి అరెస్టు చేసింది. ఐపిఎల్ టికెట్ల వ్యవహారంలో వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టిన సిఐడి అధికారులు.. తాజాగా ఇద్దరిని అరెస్ట్ చేశారు. విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఇటీవల కేసు సిఐడి కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. గత ఐపిఎల్ సీజన్‌లో ఎస్‌ఆర్‌హెచ్–హెచ్‌సిఏ మధ్య టికెట్ల వివాదం చెలరేగింది. మ్యాచ్ టికెట్లు కేటాయించలేదంటూ కార్పొరేట్ బాక్స్‌కు హెచ్‌సిఏ తాళం వేసింది. ఈ ఘటనతో ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం హైదరాబాద్‌ను వీడిపోతామని హెచ్చరించింది. అధ్యక్షుడు జగన్మోహన్‌రావుపై ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలే చేసింది. ఘటనపై గతంలో ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఎస్‌ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై హెచ్‌సిఏ అధ్యక్షుడు ఒత్తిడి తీసుకువచ్చినట్లుగా విజిలెన్స్ విచారణలో తేలింది. టికెట్ల కోసం ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురి చేశారని నిర్ధారణ అయ్యింది. వాస్తవానికి ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సిఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు తీవ్రంగా వేధిస్తున్నాడని సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ ఆరోపించింది. ఇలాగే చేస్తే తాము హైదరాబాద్ నుంచి వెళ్లిపోతామని హెచ్చరించింది. ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సిఏ అధికారులు, అధ్యక్షుడి నుంచి వేధింపులు తీవ్రమయ్యాయని.. ఇలాంటి ప్రవర్తనను సహించమని స్పష్టం చేసింది. ఇలాగే కొనసాగితే తాము వేదికను మార్చుకునేందుకు వెనుకాడబోమని.. ఉప్పల్ స్టేడియాన్ని హోం గ్రౌండ్‌గా ఎంచుకుని మ్యాచ్‌లు ఆడటం వారికి ఇష్టం లేనట్లుగా ఉందంటూ హెచ్‌సిఏ కోశాధికారికి లేఖ సైతం రాసింది. లిఖితపూర్వకంగా చెబితే హైదరాబాద్ నుంచి వెళ్లిపోతామని.. ఈ విషయంపై బిసిసిఐకి, తెలంగాణ ప్రభుత్వం, జట్టు యాజమాన్యానికి తెలుపనున్నట్లు చెప్పింది. గత 12 సంవత్సరాలుగా హెచ్‌సిఏతో కలిసి పని చేస్తున్నామని.. గత సీజన్ నుంచి మాత్రమే ఈ సమస్యలు, వేధింపులు ఎదుర్కొంటున్నట్లుగా పేర్కొంది. ప్రతి సీజన్‌లో 50 కాంప్లిమెంటరీ టికెట్లు (F12A బాక్స్) ఇస్తున్నామని.. ఈ ఏడాది వారు అదనంగా మరో 20 టికెట్లు అడుగుతున్నారని ఆరోపించింది. ఎస్‌ఆర్‌హెచ్, హెచ్‌సిఏ వివాదం తీవ్ర స్థాయికి చేరడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే.




### భారత్ X శ్రీలంక వన్డే సిరీస్..
## కోహ్లి, రోహిత్ రీఎంట్రీ!

ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ ముగిసిన వెంటనే టీమిండియా.. శ్రీలంక పర్యటనకు వెళ్లే అవకాశం ఉంది. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు టెస్ట్‌ల అండర్సన్‌సచిన్ ట్రోఫీ ఆగస్టు తొలి వారంలో ముగియనుంది. ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఇంగ్లాండ్ పర్యటన అనంతరం టీమిండియా బంగ్లాదేశ్ టూర్‌కు వెళ్లాల్సి ఉంది. అక్కడ ఆ జట్టుతో వన్డేతో పాటు టీ20 సిరీస్ ఆడాల్సి ఉంది. కానీ అనూహ్యంగా ఈ పర్యటన 2026కి వాయిదా పడింది. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితుల కారణంగా టీమిండియా పర్యటించలేదని బిసిసి భావించింది. దాంతోనే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుతో చర్చలు జరిపి ఈ పర్యటనను వాయిదా వేసింది.

అనూహ్యంగా ఈ పర్యటన వాయిదా పడటంతో ఆటగాళ్లకు విశ్రాంతి దక్కుతుందని అందరూ భావించారు. మరోవైపు శ్రీలంకలో జూలై, ఆగస్టులో జరగాల్సిన లంక ప్రీమియర్ లీగ్ వాయిదా పడింది. దాంతో ఆ జట్టుకు కూడా ఈ విండో ఖాళీగా మిగిలిపోనుంది. ఈ గ్యాప్‌లో అంతర్జాతీయ సిరీస్‌లు నిర్వహించాలని శ్రీలంక క్రికెట్ బోర్డు భావిస్తోంది. ఈ క్రమంలోనే భారత్‌తో మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్ నిర్వహించాలని ప్రయత్నిస్తోంది.

ఇరు దేశాల క్రికెట్ బోర్డుల ఈ ద్వైపాక్షిక సిరీస్‌లకు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఆగస్టులో భారత్, శ్రీలంక మధ్య మూడు టీ20లు, మూడు వన్డేల సిరీస్‌లు జరగనున్నాయి. త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది. ఈ సిరీస్‌లు జరిగితే అంతర్జాతీయ టెస్ట్, టీ20లకు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి రీఎంట్రీ ఇవ్వనున్నారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు కేవలం వన్డే క్రికెట్‌లో మాత్రమే కొనసాగుతున్న విషయం తెలిసిందే.

## గెడ్డం తెల్లబడింది.. ఇంకేం ఆడమంటావ్: కోహ్లి



టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలకడంపై టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'గెడ్డం తెల్లబడింది.. ఇంకేం ఆడమంటావ్'అని నవ్వులు పూయించాడు. ప్రస్తుతం కోహ్లి వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఐపిఎల్ 2025 సీజన్ సందర్భంగా విరాట్ కోహ్లి టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా హోస్ట్ గౌరవ్ కపూర్.. విరాట్ కోహ్లిని స్టేజీపైకి ఆహ్వానించాడు. మైదానంలో విరాట్ కోహ్లిని ప్రతీ ఒక్కరు మిస్సవుతున్నారని, రిటైర్మెంట్ ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించాడు. అందుకు కోహ్లి సరదా వ్యాఖ్యలతో నవ్వులు పూయించాడు. 'రెండు రోజుల క్రితమే నా గడ్డానికి కలర్ వేసుకున్నాను. ఇంకేం ఆడమంటావ్. ప్రతీ నాలుగు రోజులకు ఒకసారి గెడ్డానికి రంగు వేసుకోవాల్సి వచ్చిందంటే.. ఆటకు వీడ్కోలు పలకాల్సిన సమయం ఆసన్నమైందని అర్థం' అని నవ్వుతూ బదులిచ్చాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి. ఈ సందర్భంగా విరాట్ కోహ్లి.. రవి శాస్త్రికి ధన్యావాదాలు తెలిపాడు. తన టెస్ట్ కెరీర్‌ను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారని, ఆయనే లేకుంటే టెస్ట్ క్రికెట్‌లో తాను సాధించిన ఘనతలను అందుకునేవాడిని కాదన్నాడు.

# కళారంగం

ఫోకస్







### కర్నాటకలో నాటకాలకు
## పునరుజ్జీవనం

కర్నాటక రాష్ట్రంలో నాటకాల పునరుజ్జీవన ప్రక్రియ అటు కళాకారులు, ఇటు ప్రేక్షకులకు కొత్త ఉత్సాహాన్నిస్తున్నది. ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ బుకర్స్ ప్రైజ్‌కు ఎంపికైన బాను ముష్తాక్ రచన 'అదెయ హనాతే' (హృదయ దీపం లేదా హార్ట్ ల్యాంప్) ఆధారంగా, అదే పేరుతో రూపుదిద్దుకున్న నాటక ప్రదర్శనలకు మంచి స్పందన ఉంటుందని నిర్వాహకులు అంటున్నారు. 55 నిమిషాల ఈ నాటకను, ఈనెల 5న హెగ్గోడులో ప్రదర్శిస్తారు. కథలో భావోద్వేగాలు పుష్కలంగా ఉండడంతో, నటీనటులు తమ అద్భుత నటనతో ప్రేక్షకులను ఆకట్టుకోవడం ఖాయం. 2019లో 'హృదయాద', 'తీర్పు' పేర్లతో ప్రదర్శితమైన నాటకం, ఇప్పుడు కొత్త రూపాన్ని సంతరించుకొని, ప్రదర్శనకు సిద్ధంగా ఉంది. బాను ముష్తాక్ స్వస్థలమైన హసన్‌లో ఈనెల 12న నటకాన్ని ప్రదర్శిస్తారు. అదే విధంగా మైసూరులోని కిరు రంగ మందిర ఆడిటోరియంలో ఈనెల 19న ప్రదర్శన ఉంటుంది. ఈ నాటకం మొత్తాన్ని కవిత్వాత్మకంగా ప్రదర్శించనుండడం విశేషం. రచయిత్రి కథలోని భావోద్వేగ భావనలను, నటీనటులు, సాంకేతిక బృందం వేదికపై దృశ్య రూపంలో ఆవిష్కరిస్తారు. ఇందులో మొత్తం 7 పాత్రలు ఉంటాయి. కథ, సాహిత్య విలువలను సమపాళ్లలో రంగరించి, ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా తీర్చిదిద్దినట్టు నిర్వాహకులు అంటున్నారు. ఇలావుంటే, బాను ముష్తాక్ స్వస్థలం హెగ్గోడులో 'నీలకంఠేశ్వర నాట్య సేవా సంఘ' (నినసం)ను 1949లో స్థాపించారు. కన్నడ గ్రామీణ నాటకాలకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిపెట్టడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తున్నది. ఇది నాటకాలను ప్రదర్శించే ఓ నాటక సమాజం మాత్రమేకాదు... ఇక్కడ డ్రామా ఇన్‌స్టిట్యూట్ ఉంది. అందులోనే నాటక రంగానికి సంబంధించిన ఎన్నో విభాగాల్లో ఔత్సాహికులకు శిక్షణనిస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే, రంగస్థల కళకారులు, సాంకేతిక విభాగాల్లో సేవలు అందించే వారికి ఈ సంస్థ శిక్షణనిస్తున్నది. అదే సమయంలో, మన దేశంలోగాక, ప్రపంచంలోని వివిధ దేశాల్లోనూ నాటక ప్రదర్శనలను నిర్వహిస్తున్నది.



## చిత్రకళకు కొత్త రూపం



ప్రముఖ చిత్రకారుడు జార్జ్ స్టబ్స్ పేరు వింటే ముందుగా అద్భుతమైన చిత్రాలు... ఆ వెంటనే గుర్రాలు స్ఫురణకు వస్తాయి. 18వ శతాబ్దానికి చెందిన స్టబ్స్ చిత్ర కళనకు కొత్త రూపాన్నిచ్చాడు. కొత్త పుంతలు తొక్కించాడు. 1724 ఆగస్టు 25న జన్మించిన స్టబ్స్, 1806 జులై 10న తుదిశ్వాస విడిచాడు. జీవిత కాలంలో అరుదైన చిత్రాలతో చరిత్రలో తన పేరును చిరస్థాయిగా లిఖించుకున్నాడు. అతని చిత్రాల్లో ముఖ్యంగా గుర్రాలు, జంతువులు, వేట, ఖగోళం నేపథ్యాలున్న జీవితాంతపు చిత్రాలు ఉన్నప్పటికీ, అతని శైలి, శాస్త్రీయ అధ్యయనం, నిర్మాణంలో ఉన్న ఖచ్చితత్వం అతనికి చిత్రకళలో ప్రత్యేక స్థానాన్ని కల్పించాయి. స్టబ్స్ ఎక్కడా చిత్రలేఖనం నేర్చుకోలేదు. స్వయంగా తనను తాను చిత్రకారుడిగా మలచుకున్నాడు. చిహ్నశాస్త్రం, శరీర నిర్మాణ శాస్త్రాలపై చిన్నతనం నుంచే ఆసక్తి ఉండేది. అదే విషయం అతని చిత్రాల్లో వివిధ రూపాల్లో ప్రతిఫలిస్తుంది. అతను ప్రారంభంలో మానవ శరీర నిర్మాణాన్ని అధ్యయనం చేస్తూ అనేక రేఖాచిత్రాలు వేశాడు. తరువాత ఇది అతని జంతు చిత్రలేఖనానికి మలుపుతిప్పింది. 'ది అనాటమీ ఆఫ్ ది హార్స్' (1766) స్టబ్స్‌కు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చింది. ఇది కేవలం కళా సంపద మాత్రమే కాక, శాస్త్రీయంగా గుర్రం శరీర నిర్మాణాన్ని విశ్లేషించిన ప్రముఖ గ్రంథం. అతను మూడు సంవత్సరాలు గుర్రాల శరీర నిర్మాణాన్ని అధ్యయనం చేశాడు. వాటిని శస్త్రచికిత్స ద్వారా విభజించి, ప్రతి భాగాన్ని ఖచ్చితంగా చిత్రీకరించాడు. అందుకే, దీనిని ఒక విప్లవాత్మకమైన అధ్యయనంగా పేర్కొంటారు. దీనివల్ల స్టబ్స్ చిత్రాల్లో ఉన్న శాస్త్రీయ ప్రామాణికత బలపడింది. గుర్రాలే అత్యధిక శాతం స్టబ్స్ చిత్రాల్లో కీలకంగా కనిపిస్తాయి. వాటి రూపం, కదలిక, శరీర నిగూఢత, వాతావరణంలో వాటి ప్రవర్తన వంటి సున్నితమైన అంశాలను అతను ఎంతో చక్కగా చిత్రీకరించాడు. 'విజిల్ జాకెట్' (1762) అతని అత్యంత ప్రఖ్యాత చిత్రం. ఇందులో గుర్రాన్ని స్వేచ్ఛా స్వరూపంగా, నేపథ్యం లేకుండా చూపించాడు. 'మేర్స్ అండ్ ఫోల్స్', 'హార్స్ అటాక్డ్ బై ఎ లయన్' వంటి చిత్రాలు స్టబ్స్ కుంచె నుంచి జాలువారిన అద్భుత కళాఖండాలు. వాస్తవికత, స్పష్టత, ఖచ్చితత్వం అతనిని ఇతరులకంటే భిన్నంగా నిలబెట్టాయి. ఆ రోజుల్లో బ్రిటన్ శాస్త్రసాంకేతిక రంగాల్లో పురోగమిస్తున్నది. కొత్తకొత్త పరిశోధనలు జోరందుకున్నాయి. సాంస్కృతిక ముఖచిత్రం కూడా వేగంగా మారుతున్నది. అలాంటి నేపథ్యంలో, జంతువులను చిత్రాల్లో ప్రధాన వస్తువుగా చూపించడం కొత్త గవాక్షాన్ని తెరిచింది. స్టబ్స్ ఎక్కువగా జంతువుల చిత్రాలు వేశాడు, వాటిలో మానవ సంబంధాలు ప్రత్యక్షంగా లేకపోయినా పరోక్షంగా అనేక తత్విక అంశాలు ఉన్నాయి. ఉదాహరణకి 'గొరిల్లా అండ్ జూకీపర్' వంటి చిత్రాల్లో మానవ, జంతు సంబంధాన్ని అద్భుతంగా ఆవిష్కరించాడు. 'ది మూస్', 'ది జీబ్రా', 'ది కంగారూ' వంటివి బ్రిటిష్ సామ్రాజ్యవాదం వలన యూరోప్‌కు వచ్చిన విదేశీ జంతువుల చిత్రాలు. స్టబ్స్ సమకాలీన విమర్శకులు ఆయన చిత్రాలను 'ప్రకృతికి నకలు' అంటూ కొట్టిపారేసినప్పటికీ, 20వ శతాబ్దంలో కళా చరిత్రకారులు అతని శైలి లోతును, శాస్త్రీయతను గుర్తించారు. ప్రఖ్యాత విమర్శకులు అనేక మంది అతనిని 'బ్రిటిష్ లియోనార్డో'గా అభివర్ణించారు. అతని కళ సుసంపన్నమైన, శాస్త్రీయంగా బలమైనదిగా, అదే సమయంలో భావోద్వేగాలను ఆవిష్కరించేదిగా ఉందని పేర్కొన్నారు. గుర్రం మాత్రమేకాదు.. ఎత్తుగా ఎగిరే క్షణాన్ని ఫ్రీజ్ చేసినట్టుగా శరీర నిర్మాణం శాస్త్రీయంగా ఖచ్చితంగా ఉండేలా చిత్రాలు గీయడం స్టబ్స్ సామర్థ్యానికి ప్రతీక. స్టబ్స్ చిత్రాలు వాస్తవికత, శాస్త్రీయత, మరియు భావోద్వేగాల అనన్య కలయిక. అతను జంతువులను చిత్రీకరించడంతోపాటు, ప్రకృతి జీవ వైవిధ్యం, శక్తి, సామాజిక సంబంధాలు, మానవపు మౌలిక ప్రశ్నలను ఛాయల రూపంలో వ్యక్తీకరించిన తత్త్వవేత్త. అందుకే అతను చిత్రకారులకు నిత్యస్మరణీయుడు.





# లీల

### సితార హ్యాట్రిక్ చిత్రం
## బ్యాడాస్



'కృష్ణ అండ్ హిజ్ లీల' చిత్రంతో ఆకట్టుకున్న స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు రవికాంత్ పేరెపు కలయికలో మరో సినిమా రాబోతుంది. ఈసారి వారు 'బ్యాడాస్' అనే విభిన్న చిత్రం కోసం చేతులు కలిపారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. 'బ్యాడాస్' సినిమాకి రవికాంత్ పేరేపుతో పాటు సిద్ధు జొన్నలగడ్డ రచయితగా వ్యవహరిస్తున్నారు. రవికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. 'బ్యాడాస్' చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సిద్ధు జొన్నలగడ్డతో 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి ఘన విజయాల తర్వాత వారి నిర్మాణంలో వస్తున్న ముచ్చటగా మూడో చిత్రమిది. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని నిర్మాత వంశీ తెలిపారు.



### ఆర్‌కె నాయుడు కంటే పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్

### సాగర్ 'చిట్ చాట్'

'ది 100' సినిమాలో బుల్లితెర నటుడు ఆర్కే సాగర్ హీరోగా నటించాడు. పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషించిన సాగర్ ఈ సినిమాపై భారీగానే ఆశలు పెట్టుకున్నారు. బుల్లితెర నుంచి పెద్ద తెరకు ప్రమోట్ అవుతున్న సాగర్ తాను నటించిన ది 100 సినిమా ఈనెల 11వ తేదీన విడుదల అవుతున్న సందర్భంగా మీడియాతో చిట్ చాట్ చేశారు.

*** ఈ సినిమాకి 'ది 100' టైటిల్ పెట్టడానికి కారణం?**

'ది 100' అనే టైటిల్ వచ్చిన తర్వాత సినిమాకి ఒక ఎమోషన్ వచ్చింది. సొసైటీకి ఏదైనా మంచి చేయాలి అనే తపనతో పెట్టిన టైటిల్ ఇది. లక్కీగా కథకి ఈ టైటిల్ పర్ఫెక్ట్‌గా కుదిరింది. సినిమా చూసిన తర్వాత ఈ సినిమాకి 100 అనే టైటిల్ ఎందుకు పెట్టామో మీకు తెలుస్తుంది. ప్రతి యుగంలో దీనులను కాపాడడానికి ఒక ఆయుధం పుడుతుంది. త్రేతాయుగంలో రామ బాణం, ద్వాపర యుగంలో సుదర్శన చక్రం, కలియుగంలో 'ది 100'. ఈ సినిమాకి అంత పవర్ ఉంది. వెరీ టచింగ్ పాయింట్‌తో తీసిన సినిమా.

*** ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇప్పటివరకు చాలా పోలీస్ క్యారెక్టర్స్ వచ్చాయి కానీ ఇందులో క్యారెక్టర్ మాత్రం ప్రతి పోలీస్ ఆఫీసర్ గర్వంగా ఫీల్ అయ్యేలా ఉంటుంది. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత వాళ్లే ఈ విషయం చెప్తారు.

*** మొగలిరేకులు సీరియల్‌లో ఆర్ కె నాయుడు క్యారెక్టర్ చాలా మంచి పేరు తీసుకొచ్చింది కదా.. మళ్ళీ అలాంటి క్యారెక్టర్‌తో సినిమా ఎందుకు చేయలేదు?**

దాదాపు ఆరు సంవత్సరాలు నేను ఆర్కే నాయుడు క్యారెక్టర్‌లోనే ఉన్నాను. సినిమాల్లో చేసినప్పుడు ఆ క్యారెక్టర్ కి భిన్నమైన క్యారెక్టర్స్ ఇంకా డిఫరెంట్ క్యారెక్టర్స్ చేయాలని ఆలోచనతో మాన్ అఫ్ ది మ్యాచ్, సిద్ధార్థ, షాదీ ముబారక్ లాంటి సినిమాలు చేశాను. పోలీస్ క్యారెక్టర్ చేయాలంటే మళ్ళీ ఒక బలమైన కథ కుదరాలి. అలాంటి కథ 100లో కుదిరింది. ఈ క్యారెక్టర్ ఆర్కే నాయుడు కంటే పవర్ ఫుల్ గా ఉంటుంది

*** ఈ కథ ఎలా పుట్టింది?**

ఇది ఒక రియల్ పోలీస్ ఆఫీసర్ చెప్పిన ఆలోచన సినిమాగా తీసుకోవచ్చా అని అడిగాను. పేరు పెట్టకుండా తీసుకోవచ్చు అని చెప్పారు. దాదాపు ఆలోచనని నాలుగు సంవత్సరాలు పాటు నా బుర్రలో మోసాను. ఒక సారి సుకుమార్ దగ్గరికి లంచ్ కి వెళ్ళాను. కథల గురించి డిస్కషన్ వచ్చింది. అప్పుడు ఈ కథ చెప్పాను. ఆయన చాలా ఎక్సైట్ అయ్యారు. ముందు ఇలాంటి కథ చేయాలని చెప్పారు. వాళ్ళ టీంతో కొన్ని రోజులు జర్నీ జరిగింది. తర్వాత ఆయన వేరే ప్రాజెక్ట్స్ లో బిజీ అయ్యారు. ఈ కథ చేసుకుంటానని ఆయనకి చెప్పాను. తర్వాత కథని పూర్తిస్థాయిలో సిద్ధం చేశాం. 100% కాన్ఫిడెన్స్ వచ్చిన తర్వాత సెట్స్ పైకి తీసుకెళ్లాం.

*** మిషా, ధన్య క్యారెక్టర్స్ ఎలా ఉంటాయి?**

మిష క్యారెక్టర్‌లో చాలా డెప్త్ ఉంటుంది. ఆ క్యారెక్టర్ చూస్తే కళ్ళల్లో నీళ్లు ఆగవు. మిషా, ధన్య, విష్ణు ప్రియ.. ఈ మూడు క్యారెక్టర్ లో సినిమాలో చాలా కీలకంగా ఉంటాయి.

*** మీకేమైనా డ్రీమ్ క్యారెక్టర్స్ ఉన్నాయా ?**

నాకు ఇష్టమైన సినిమా నాయకుడు. ఎన్నోసార్లు ఆ సినిమాని చూశాను. అలాంటి ఒక క్యారెక్టర్ చేయాలని ఉంది. నా తరువాతి ప్రాజెక్టు కు ఇంత గ్యాప్ ఉండదు. అది తొందరలోనే వస్తుంది. అలాగే 'ది 100' సినిమాకి సీక్వెల్ చేసే ఛాన్స్ కూడా ఉంది.







### తెలంగాణ నేపథ్యంలో
## మోతెవరి లవ్ స్టోరీ


తెలంగాణ నేపథ్యంలో సాగే ఓ ప్రేమ కథను జీ5కోసం నిర్మించారు. మధుర ఎంటర్‌టైన్మెంట్ పతాకంపై శివ క్రిష్ణ దర్శకత్వంలో నిర్మించిన ఈ వెబ్ సీరీస్ మోతెవరి లవ్ స్టోరీ. ఈ వెబ్ సీరీస్ ను ఆగస్టు 8వ తేదీ నుంచి జీ5లో ప్రసారం కానుంది. ఈ వెబ్ సీరీస్ కు సంబంధించి ఫస్ట్ లుక్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు. మై విలేజ్ షో నడిపిస్తున్న నటీ నటులు ఇందులో నటించారు. బలగం జనార్దన్ గౌడ్ తదితరులు నటించారు. మధుర ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై తెరకెక్కించిన ఈ వెబ్ సీరీస్ తొలి సారిగా తెలంగాణ గ్రామీణ యాసతో తెరకెక్కించామని దర్శకుడు శివ క్రిష్ణ తెలిపారు.

## 'రాజు గాని సవాల్' టీజర్ రిలీజ్



లెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి హీరో హీరోయిన్ లుగా నటిస్తున్న సినిమా 'రాజు గాని సవాల్'. ఈ చిత్రాన్ని లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆగస్టు 8న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. 'రాజు గాని సవాల్' సినిమా టీజర్‌ను నటుడు జగపతి బాబు రిలీజ్ చేశారు. అనంతరం ఫిల్మ్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ప్రముఖ నిర్మాత దామోదర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

### యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణలో
## ది పారడైజ్



నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న 'ది పారడైజ్' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం ఈ సినిమా కోసం రామోజీ ఫిలిం సిటీలో భారీ యాక్షన్ ఎపిసోడ్ ను చిత్రీకరిస్తున్నారు. ఎస్ఎల్‌వీ సినిమా బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రత్యేకంగా వేసిన మ్యాసీవ్ సెట్ లో ఫైట్ మాస్టర్ రియల్ సతీష్ సారధ్యంలో భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ హైఇన్‌టెన్సిటీ యాక్షన్ సీక్వెన్స్ కోసం రియల్ సతీష్ మాస్టర్‌తో పాటు ఫారిన్ స్టంట్ మాస్టర్స్ కూడా వర్క్ చేస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో హైలెట్‌గా ఉండనుంది. 'ది పారడైజ్' సినిమాను పాన్ ఇండియా స్థాయిలో నిర్మిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ 8 భాషలలో 2026 మార్చి 26వ తేదీన ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేయనున్నారు.

## నిర్మాతగా.. కిరణ్ అబ్బవరం



షార్ట్ ఫిలింస్ స్థాయి నుంచి హీరోగా తనకొక స్థాయి సంపాదించుకునే వరకు ఎదిగారు కిరణ్ అబ్బవరం. ఈ క్రమంలో ఫిలింమేకింగ్ లో ఆయన ఎన్నో ఇబ్బందులు, కష్టాలు చూశారు. ఎవరి సపోర్ట్ లేకుండా గుర్తింపు తెచ్చుకున్నారు. స్ట్రాంగ్ కంటెంట్, ఇన్నోవేటివ్ మేకింగ్ తో మూవీస్ చేస్తున్నారు. ఒక్క ఛాన్స్ కష్టాలు తెలిసిన హీరో కాబట్టే తనలా ఏ బ్యాక్‌గ్రౌండ లేకుండా ఇండస్ట్రీలో పేరు తెచ్చుకోవాలని ఆశపడే ఔత్సాహిక నటీనటుల, సాంకేతిక నిపుణులకు అండగా నిలుస్తానని దిల్ రూబా సినిమా ఈవెంట్స్ లో చెప్పారు కిరణ్ అబ్బవరం. చెప్పినట్లే తన మాట మీద నిలబడుతూ కొత్త వాళ్లతో తన సొంత బ్యానర్ పై మూవీ ప్రొడ్యూస్ చేస్తున్నారాయన.

తన గత సినిమాల్లో కెమెరా అసిస్టెంట్‌గా పనిచేసిన సాయి తేజ్ ను హీరోగా పరిచయం చేస్తూ సినిమా నిర్మిస్తున్నారు కిరణ్ అబ్బవరం. తన మూవీస్ కు ఆన్ లైన్ ఎడిటింగ్ చేసిన టెక్నీషియన్ ముని కి దర్శకుడిగా అవకాశం కల్పిస్తున్నారు.

## 'ఓ భామ.. అయ్యో రామ' ప్రీ రిలీజ్ ఈవెంట్



సుహాస్ హీరోగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో పరిచయమైన నటి మాళవిక మనోజ్ ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆరట్స్ బ్యానర్‌పై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రిలక్ రిలీజ్ కానుంది. కాగా ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు రాకింగ్ స్టార్ మంచు మనోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో మంచు మనోజ్ బిగ్ టికెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ 'సుహాస్ ఎటువంటి నేపథ్యం లేకుండా హీరోగా ఎదిగాడు. నేపో కిడ్స్ అయినా సినిమా పరిశ్రమలో కష్టపడాల్సిందే. కష్టపడితేనే విజయం. నేను ఈ విషయాన్ని ఓ నెపో కిడ్‌గా చెబుతున్నా. యూట్యూబ్ నుంచి హీరోగా ఎదిగిన సుహాస్ జర్నీ ఎంతో ఇన్‌స్పిరేషన్. తమిళంలో విజయ్‌సేతుపతిలా తెలుగులో సుహాస్ కూడా అలాంటి స్టారే.. అన్ని తరహా సినిమాలను చేస్తాడు. ఇండస్ట్రీలో సక్సెస్ కావడం కష్టమే. కాని కష్టపడితే సక్సెస్ సాధిస్తాం. ఈ సినిమా విజయం సాధించి నిర్మాతలకు, దర్శకుడికి బ్రేక్ నివ్వాలన్నారు. హీరో సుహాస్ మాట్లాడుతూ 'ఈ సినిమా కోసం టీమ్ అంతా ఎంతో కష్టపడ్డారు. అందరూ ఈ సినిమా చూసిన తరువాత మాళవిక ప్రేమలో పడిపోతారు. అలీ, అనిత, పృథ్వీ లాంటి సీనియర్ ఆర్టిస్టలతో నటించడం ఎంతో హ్యాపీగా ఉంది. ప్రతి అబ్బాయి సక్సెస్‌ఫుల్ లైఫ్‌లో తల్లి, భార్యలు ఇద్దరూ ఎంతో కీలకంగా ఉంటారు.



# స్థానికం
REGIONAL NEWS
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రి, గద్వాల

## సిసి కెమెరాలు ప్రారంభం



**ప్రజాపక్షం/చందంపేట:** చందంపేట మండలం పోలేపల్లి స్టేజి వద్ద వ్యాపారస్తులందరు కలిసి సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడంతో బుధవారం ఎఎస్‌పి మౌనిక ముఖ్యఅతిధిగ సిసి కెమెరాలను ప్రారంభించారు. అనంతరం వారు మట్లాడుతూ సిసి కెమెరాల ద్వారా దొంగలను పట్టుకోవచ్చని, ఆసాంఘీక కార్యక్రమాలు జరుగకుండా, వ్యాపారస్తుల ఆస్తులను కాపాడానికి ఉపయోగపడతాయని ఆమె అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిండి సిఐ బీసన్న, చందంపేట లోకేష్, తిరుపతి రెడ్డి, రవీందర్‌రెడ్డి, హరీష్, ఆంజనేయులు, నరేష్, జనార్ధన్, శ్రీను గౌడ్ పాల్గొన్నారు.



## సూర్యాపేట పోలీస్ పనితీరు బేష్

### మల్టిజోన్-2 ఇన్‌ఛార్జి ఐజిపి తప్సీర్ ఇక్బాల్

**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా పోలీసుల పనితీరు బేష్‌గా ఉందని మల్టిజోన్2 ఇన్‌ఛార్జి ఐజిపి తప్సీర్ ఇక్బాల్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. అనంతరం జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో చేపట్టిన పోలీస్ ప్రజాబరోసా కార్యక్రమం మంచి ఆలోచన అని అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. పిల్లల అక్రమ రవాణా, మహిళల వేధింపులు, ర్యాగింగ్ లను నిరోధించాలని, అక్రమ కార్యకాలపాలు, గంజాయి సరఫరా సమూలంగా నిర్మూలించాలని అన్నారు. అనంతరం జిల్లా ఎస్‌పి కె.నర్సింహా మాట్లాడుతూ ఉన్నతాధికారుల అదేశానుసారం జిల్లాలో పోలీస్ పటిష్టతను పెంచుతామని చెప్పారు. దీనికి ముందు పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు. మొదటిసారిగా వచ్చిన ఐజిపికి పోలీసులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి లు రవీందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సూర్యాపేట, కోదాడ డిఎస్‌పిలు ప్రసన్నకుమార్, శ్రీధర్‌రెడ్డి, ఎఆర్ డిఎస్‌పి నర్సింహాచారి, ఎవో మంజుభార్గవి, డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ హరిబాబు, సిసిఎస్ ఇన్స్‌ఫెక్టర్ శివకుమార్, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రంజీత్‌రెడ్డి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు రాజశేఖర్, వెంకటయ్య, నర్సింహారావు పాల్గొన్నారు

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలంలోని సిరిపురం, కొమ్మాయిగూడెం, రామన్నపేట మండల కేంద్రం, దుబ్బాక, మునిపంపుల, ఎన్నారం, కుంకుడుపాముల గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. అర్హులైన ప్రతి పేదవారికి ఇండ్లు కట్టించాలనే చిత్తశుద్ధితో ప్రభుత్వం ఉందని, ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల సొంత ఇంటి కల నేరవేరుతుందని అన్నారు. గడిచిన ప్రభుత్వంలో ఇండ్లు కట్టించలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలు లేవని ప్రతి పేదవారికి మేలు చేయడమే లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి, ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మల్లారెడ్డి, నాయకులు గంగుల రాజిరెడ్డి, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, పున్నా జగన్, నర్సిరెడ్డి, జెల్లా వెంకటేశం, అక్రమ్, రేహాన్, పృధ్వీరాజ్, జమీర్, పున్నా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా ఇంటి నిర్మాణాలు

### ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం/వలిగొండ** : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకొని (బేస్మెంట్ లెవెల్, పిల్లర్ లెవెల్, స్లాబ్ లెవల్) పూర్తి అయిన లబ్ధిదారులకు విడతల వారీగా రూ.5 లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో ప్రతి సోమవారం డబ్బులు జమ చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం వలిగొండ మండలంలోని నాతాళ్లగూడెం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుతో కలెక్టర్ మాట్లాడుతూ వేగంగా తమ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్‌లలో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. మేస్త్రీతో మాట్లాడి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## అన్ని రకాల ఎరువులు ఆన్‌లైన్‌లోనే

**ప్రజాపక్షం/చిట్యాల/నార్కట్‌పల్లి:** నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం చిట్యాల, నార్కట్‌పల్లి మండలాలలో ఆకస్మిక తనిఖీని చేపట్టారు. చిట్యాలలో రైతులు పండించిన ఆర్గానిక్ కూరగాయల మార్కెటింగ్ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న రైతు బజార్‌కు కావల్సిన స్థలాన్ని ఆమె పరిశీలించారు. నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆమె సందర్శించి కార్యాలయ పనితీరును అడిగి తెలుసుకున్నారు. మీ సేవ కేంద్రంలో రేషన్ కార్డుల కొరకు ఆన్‌లైన్ దరఖాస్తు విధానాన్ని పరిశీలించారు. భూభారతి రెవిన్యూ సదస్సులలో భాగంగా మండలంలో వచ్చిన దరఖాస్తుల విచారణను అధికారులు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. అలాగే స్థానిక మిత్ర ట్రేడర్స్ ఎరువు దుకాణాన్ని తనిఖీ చేశారు. అన్ని రకాల ఎరువులను ఆన్‌లైన్‌లోనే అమ్మకాలు చేయాలని, ప్రభుత్వం నిర్ధేశించిన ధరల ప్రకారమే ధరలను అమ్మాలని లేనట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని యజమాన్యానికి తెలిపారు. ఆమె వెంట తహసిల్ధార్ కృష్ణానాయక్, రెవిన్యూ అధికారులున్నారు.

## ఆయిల్‌పామ్ సాగుకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** జిల్లాలో ఆయిల్ ఫాం పంట సాగుకు ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని అలంపూర్ ఉద్యాన శా అధికారి పి ఇమ్రాన్ తెలిపారు. పంట సాగు, సబ్సీడీ పొందేందుకు భూమి పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డ్, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్ బుక్, ఆధార్ కార్డ్, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఒక్కొక్కటి మూడు కాపీల చొప్పున సంబంధిత అధికారికి సమర్పించాలన్నారు. అలంపూర్, మానవపాడు ఏరియా ఆఫీసర్ 977714296 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలన్నారు. వడ్డేపల్లి మండల ఆయిల్ ఫాం విస్తరణ అధికారి ఫోన్ నెంబర్ 9030677515 , ఇటిక్యాల, ఉండవల్లి, ఎర్రవల్లి మండలాల ఏరియా ఆఫీసర్ 9515241250 ఫోన్ నెంబర్లలో సాగు పై ఆసక్తి గల రైతులు సంప్రదించాలన్నారు.

# 4కోడ్‌లు కార్మికులకు వ్యతిరేకం

## సిపిఐ,ఎఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సక్సెస్



**ప్రజాపక్షం/దేవరకొండ :** కేంద్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో సిపిఐ ప్రజా సంఘాలు, ఎఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలుండగా 29 కార్మిక చట్టాలను పూర్తిగా తొలగించి 4 కోడ్‌లుగా తీసుకువచ్చిందని ఇది కార్మికులకు పూర్తిగా వ్యతిరేకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, ఏఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శులు దేపా సుదర్శన్ రెడ్డి, ఉప్పునూతల వెంకటయ్య, గుమ్మకొం వెంకటేశ్వర్ రెడ్డి, కుంభం జయ రాములు, సిపిఐ నాయకులు జూలూరి వెంకట్రాములు, పల్లా రంగారెడ్డి, మైనోద్దీన్, నీల వెంకటయ్య, జూలూరు జ్యోతిబసు, అలమోని మల్లయ్య, రామేశ్వరమ్మ, శారద పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్‌లో జరిగిన నిరసన ర్యాలీలో ఎర్రజెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యల్లావుల రాములు,ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ యావత్ భారతదేశ ప్రజలు,ఆల్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు,కార్యకర్తలు ఈ సార్వత్రిక సమ్మెలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన,సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండు వెంకటేశ్వర్లు,మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లీశ్వరీ,యల్లావుల రమేష్,ఇందిరాల వెంకటేశ్వర్లు,జెట్టి ప్రసాద్,మామిడి వెంకయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా కోదాడ ఎఐటియుసి, సిఐటియు, ఐఎన్‌టియుసి, ఐఎఫ్‌టియు, బిఆర్‌ఎస్‌కెవి ఆధ్వర్యంలో కోదాడ ఆర్టీసీ బస్టాండ్ నుండి రంగా ధియేటర్ చౌరస్తా వరకు వేలాదిమంది కార్మికులు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముల్కలపల్లి రాములు, ఎఐకెఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి వక్కంతుల కోటేశ్వరరావు, బిఆర్‌ఎస్‌కెవి జిల్లా కార్యదర్శి షేక్ నయీం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ లతీఫ్, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు పాల్గొన్నారు.






**ప్రజాపక్షంశ్రీ/చండూరు :** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం చండూరు మండల కేంద్రంలో నిరసన తో పాటు సిపిఐ ఏఐటియూసి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నల్పరాజు రామలింగయ్య ,సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ ,ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న, ఏఐటియూసి జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల వెంకటేశ్ ,భవన నిర్మాణ సంఘం మండల అధ్యక్షుడు భైతరాజు శ్రీను పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/అడ్డగూడూరు:** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏఐటియుసి ఆశా వర్కర్స్ కార్మికుల ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెడే చంద్రయ్య, సీపీఐ మండల కార్యదర్శి రేఖల శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతికుమార్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెడిపల్లి రవీందర్, ఏఐటియుసి నాయకులు సుధాకర్ తరుణ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు చిప్పలపల్లి వంశీ, ఉప్పుల వంశీ, ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు పసల మగ్దలీన, ప్రధాన కార్యదర్శి ఎడ్ల అమృత, సభ్యులు సిహెచ్ మంగమ్మ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో భారీ ర్యాలి నిర్వహించారు. స్థానిక సుందరయ్య పార్క్ నుంచి బస్టాండ్ , రాజీవ్ చౌక్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు







ఎండి.సయాద్, దళిత హక్కుల పోరాట సమితి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సైదులు, వల్లంపట్ల వెంకన్న, వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతంరెడ్డి, తిరుపతి రామ్మూర్తి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ఏఐటీయూసీ, సిఐటియు, సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్డీవోకు వినతి



పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్, సిపిఐ సిపిఎం నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, పల్లె శేఖర్ రెడ్డి, ఏఐటియుసి, సిఐటియు నాయకులు పిల్లి శంకర్, ఎండి పాషా, గంగాదేవి సైదులు, పంపగల శంకరయ్య, బెడద రమేష్, ఉడత రామలింగం, టంగుటూరి రాములు, కొండూరు వెంకటేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చింతపల్లి :** సార్వత్రిక సమ్మెలో భాగంగా సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు నాగార్జునసాగార్ జాతీయ రహదారిపై బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి



పోలే వెంకటయ్య, ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావు, ఎఐటియుసి మండల అధ్యక్షుడు మాదుగుల సైదులు, వేముల బుచ్చయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మాడ్గులపల్లి:** కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను



వెంటనే రద్దు చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో ప్రజా సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రొండి శ్రీనివాస్, దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, నాగమణి, పుల్లెంల శ్రీకర్, నర్సయ్య, యాదమ్మ, రేణుక, సరిత, సునీత, జానకమ్మ, పుష్ప, పావని, ఎల్లయ్య, సయ్యద్, బాలయ్య, చిరంజీవి, నాగరాజు, నరేష్, దేవిరెడ్డి మల్లారెడ్డి, బొంగర్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/డిండి:** డిండి మండల కేంద్రంలో బుధవారం జాతీయ రహదారిపై ఏఐటియూసి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.డి మైనోద్దీన్ పాల్గొన్నారు. సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకచారి, సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, ఎఐటియుసి మండల అధ్యక్షులు బూసిపాక లింగయ్య, గ్రా. కార్మిక సం. మండల అధ్యక్షులు రామావత్ జవహర్‌లాల్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎలిమినేటి దేవయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మునుగోడు:** కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం



అవలంబిస్తున్న విధానాలను తిప్పికొట్టాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురిజ రామచంద్రం పిలుపునిచ్చారు. బుధవారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో ఎఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు రైతులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను,దళిత కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ గోస్కొండ లింగయ్య, ఎఐటియుసి అధ్యక్షుడు దుబ్బ వెంకన్న,కార్యదర్శి బెల్లం శివయ్య, కార్మిక సంఘం నాయకులు మాలాద్రి,భీమనపల్లి స్వామి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన జాతీయ సార్వత్రిక సమ్మె విజయవంతం అయిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గొని గాలయ్య అని అన్నారు. బుధవారం నారాయణపురం మండల కేంద్రంలో ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెకు మద్దతుగా నారాయణపురం సిపిఐ ఆధ్వర్యంలో సంఘీభావం ప్రకటించి ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిఐటియు నాయకులు దోనూరు నర్సిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస చారి, సిపిఎం మండల కార్యదర్శిదోడ యాదవ రెడ్డి, ఏఐటీయూసీ, మండల కార్యదర్శి చిలువేరు అంజయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వలిగొండ :** కార్మిక వ్యతిరేక విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బిజెపి పాలనపై ప్రజలు తిరగబడాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, రైతు సంఘం జిల్లా నాయకులు ఎలగందుల అంజయ్యలు మద్దతు తెలుపగా కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు వెంకటేశం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/మోత్కూర్ :** కార్మికుల వ్యతిరేకి నరేంద్ర మోడీ నశించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి జంగా నరసయ్య అన్నారు. బుధవారం మోత్కూరు పట్టణంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మికులు భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై యూనియన్ అధ్యక్షులు పురుగుల రవి, మండల పార్టీ కార్యదర్శి అన్నెపు వేంకట్, గీత పని వాళ్ళ సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బుష్పక నరసింహ, మోత్కూరు పట్టణ కార్యదర్శి బోయిన్ ఉప్పలయ్య, మండల సహాయ కార్యదర్శి పులకరం మల్లేష్, ప్రజా నాట్యమండలి మండల అధ్యక్షుడు గొలుసుల యాదగిరి, బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు పెండెం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సార్వత్రిక సమ్మెలో వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, రచ్చ గోవర్ధన్, సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి మహ్మద్ నయీమ్, సిఐటి యు మండల అధ్యక్షులు కూరెల్ల కిష్టయ్య పాల్గొన్నారు.





# స్థానికం
REGIONAL NEWS

మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్

## మొక్కలు నాటుదాం.. కాపాడుకుందాం

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**ప్రజాపక్షం/వంగూర్ :** మానవాళి మనుగడ ముందుకు కొనసాగాలంటే చెట్లుచాలా ముఖ్యమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం–హైదరాబాద్ ప్రధాన రహదారి కోనేటిపూర్‌గేట్ సమీపంలో మహిళలతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలునాటడంతోపాటు వాటిని కాపాడాల్సిన బాధ్యత గ్రామస్తుల అందరిపై ఉందన్నారు. ప్రతి ప్రాణి బతకాలన్న ప్రాణవాయువు ఎంతో అవసరమని అందుకు ప్రతి ఒక్కరుచెట్లు నాటి కాలుష్యాన్ని నివారించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్‌గౌడ్, మాజీసర్పంచులు రంగారావు, వెంకటరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సింగిల్ విండోచైర్మన్ సురేందర్‌రెడ్డి, కడారి వెంకటయ్య యాదవ్, శివశంకర్, మనోహర్‌యాదవ్, హర్షిత్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపిడిఓ బ్రహ్మచారి, ఇజిఎస్ ఏపిఓ శివశంకర్‌గౌడ్, ఆయాగ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ ప్రతినిధి :** కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తసమ్మెలోభాగంగా నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని గాంధీ పార్కునుండి మహాప్రదర్శన కొనసాగింది. అనంతరం సాయిగార్డెన్‌లో సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి పొదిలరామయ్య అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మికచట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చి కార్మికులను ప్రశ్నించేహక్కునుండి దూరం చేయడానికి కేంద్రప్రభుత్వం ఆడిన దుర్మార్గపు ఆట అన్నారు.ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజారైతువ్యతిరేక విధానాలను విడనాడకపోతే కార్మికపోరాటాలకు తలవంచక తప్పదన్నారు. కార్యక్రమంలో సిపిఐరాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎం.నర్సింహ్మా, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధంపర్వతాలు, సిపిఐరాష్ట్ర నాయకులు ఆనంద్‌జి, ఎఐటియూసి జిల్లాప్రధాన కార్యదర్శి శివశంకర్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిలరామయ్య పాల్గొన్నారు.

## నాఫోన్ ట్యాపింగ్‌పై సిట్‌కు ఫిర్యాదు చేస్తా

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** నాఫోన్‌ను ట్యాపింగ్ చేశారని, దీనిపై సిట్‌కు ఫిర్యాదు చేస్తానని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు, 2018 నా ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన దివంగత మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డితో ఫోన్‌లో సంభాషిస్తుంటే నా ఫోన్‌ను ట్యాపింగ్ చేసినట్లు తెలిపారు. నేను సామాన్య వ్యక్తి ఆయన నా ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. అప్పట్లో అందరి సమక్షంలో మాజీ మంత్రి నన్ను అవమానపరిచి మానసిక శోభకు గురి చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో అధికార, ప్రతిపక్షాలు ఉండడం సహజమని, గత ప్రభుత్వం అవి మరిచి ఇతరులను ఇబ్బందులు పెట్టడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన వారిని ప్రజలు తిరస్కరించాలని కోరారు. సమావేశంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ గౌడ్, నాయకులు సిరాజ్ ఖాద్రీ, సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తం



ఎస్ఐ అశోక్ బాబు

**ప్రజాపక్షం/మాగనూర్ :** మాగనూరు ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు బుధవారం రోజు మాగనూరు టౌన్‌లో ప్రజలకు, యువతకు సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, రోడ్డు భద్రత నియమాలు, నూతన పోలీస్ చట్టాలు, బాల్యవివాహాలు, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంవగా ఉండాలని పలు సామాజిక అంశాలపై మాగనూరు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్‌బాబు మాట్లాడుతూ ప్రస్తుత ఈడిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీసు శాఖ సూచిస్తోందన్నారు. సైబర్ మోసాల నుంచి తమను తాము రక్షించుకోవాలని ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించిన వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మాగనూరు పోలీసులు ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



**ప్రజాపక్షం/జడ్చర్ల:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మ పేట మున్సిపల్ ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం మహిళా సంఘాల మహిళలు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రకాల పిండి వంటలు, ప్లాస్టిక్ నివారణ కోసం వివిధ పద్ధతులు, ఒట్ట సంచులు, అల్లికలు, మొదలైనవి మెప్మా సిబ్బంది స్టాల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోనేటి పుష్పలత చైర్ పర్సన్, జి.లక్ష్మారెడ్డి కమిషనర్, పాలది సారిక వైస్ చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు డా.సతీష్ కుమార్, కుమ్మరి రాజు, చైతన్య చౌహాన్, ఉమా శంకర్ గౌడ్, బుక్క మహేష్ గుంటికాడి చైతన్య, జ్యోతి కృష్ణారెడ్డి, సుంకసారి రమేష్, రహీం, కోట్ల ప్రశాంత్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్స్ బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. మహిళా మణులు వివిధ రకాల రుచికరమైన వంటకాలను ప్రజాక్షేత్రంలో ప్రజలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ వీధి వ్యాపారులు, ప్రోత్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోపు నిర్మాణ పనులు పూర్తి

కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ప్రజాపక్షం/నారాయణపేట జిల్లా :** నారాయణపేట జిల్లాలోని కొత్త మండలాలైన గుండుమాల్, కొత్తపల్లి ఇంటిగ్రేటెడ్ మండల కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను బుధవారం కడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ఒక్కో మండల కాంప్లెక్స్ భవన నిర్మాణాన్ని రూ.8.80 కోట్ల వ్యయంతో చేపట్టనుండగా గుండుమాల్‌లో పిహెచ్‌సి పక్కన గల రెండు ఎకరాల స్థలంలో నిర్మించే మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే ఉన్నాయని వేగంగా పనులు చేయించాలని అధికారులను ఆమె ఆదేశించారు. తర్వాత కొత్తపల్లి మండల కేంద్రానికి సమీపంలోని వేయి గజాల స్థలంలో కొనసాగుతున్న కొత్తపల్లి మండలం ఇంటిగ్రేటెడ్ మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే ఉన్నాయని వేగంగా పనులు చేయించాలని అధికారులను ఆమె ఆదేశించారు. తర్వాత కొత్తపల్లి మండల కేంద్రానికి సమీపంలోని వేయి గజాల స్థలంలో కొనసాగుతున్న కొత్తపల్లి మండలం ఇంటిగ్రేటెడ్ మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులను సైతం కలెక్టర్ పరిశీలించారు. మండల కాంప్లెక్స్ బేస్ మెంట్ కంటే ఇటీవల వేసిన బిటి రోడ్డు ఎత్తు కావడంతో కాంప్లెక్స్ భవనం కిందకు అవుతుందని, రోడ్డుకు సమాన ఎత్తులో కాంప్లెక్స్ భవన బేస్‌మెంట్‌ను పెంచాలని అధికార పార్టీ నాయకులు కలెక్టర్, కడ ప్రత్యేక అధికారికి కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ బేస్‌మెంట్ ఎత్తు పెంచడం వీలవుతుందా అని పంచాయితీరాజ్ అధికారులు అడిగారు. నిబంధనల ప్రకారం ఎత్తు పెంచడం కుదరదని అధికారులు స్పష్టం చేశారు. సమీపంలో చెరువు ఉందని, ఆ చెరువు నీళ్లు కూడా మండల కాంప్లెక్స్ ఆవరణలోకి వచ్చే అవకాశం ఉందని నాయకులు చెప్పడంతో స్పందించిన కలెక్టర్ ఇరిగేషన్ అధికారుల రిపోర్టు తీసుకోవాలని, పంచాయితీరాజ్ ఉన్నతాధికారులతో ఈ విషయాన్ని తెలిపి పరిష్కార మార్గం చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై కలెక్టర్ సంతృప్తి గుండుమాల్ మండల పరిధిలోని ముదిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితోకలిసి పరిశీలించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఫైలెట్ గ్రామమైన ముదిరెడ్డిపల్లికి మొత్తం 129 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, దాదాపు 40 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. వాటిలో ఆరు ఇండ్ల నిర్మాణాలు స్లాబ్ దశ కూడా పూర్తయ్యాయి.

జూనియర్ కళాశాల నిర్మాణ పనుల పరిశీలన కొత్తపల్లి మండలం భూనేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న కొత్తపల్లి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులను



కూడా కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెరగాలని, నిర్ణిత గడువు లోపు కళాశాల భవన నిర్మాణం పూర్తి కావాలని ఆమె ఆదేశించారు. భూనేడు జెడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉందా? లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆరా తీశారు. పాఠశాలలో గతేడాది ఉత్తీర్ణత శాతం కంటే ఈ సారి మెరుగు పరచాలని హెచ్‌ఎంకు సూచించారు. పాఠశాలలో ఈసారి విద్యార్థుల సంఖ్య ఎంత పెరిగిందని ప్రశ్నించగా గతేడాది 426 మంది విద్యార్థులు ఉండగా ఈసారి 438 మంది విద్యార్థులు ఉన్నారని హెచ్‌ఎం కలెక్టర్‌కు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కొత్తపల్లి, గుండుమాల్ తహసీల్దార్లు జయరాములు, భాస్కర్ స్వామి, గుండుమల్ ప్రత్యేక అధికారి రెవహమాన్, పీఆర్‌డీఈ విలోక్, ఆయా మండలాల ఎంపీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు

**ప్రజాపక్షం/నారాయణపేట్ :** నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలి. ఫిర్యాదుదారులకు, బాధితులకు పోలీసులు న్యాయం చేస్తారనే నమ్మకం, భరోసా కల్పించాలి. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, ఐపిఎస్ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల బాధితులకు పోలీస్ అండగా ఉన్నారనే నమ్మకం, భరోసా కల్పిస్తూ వారి పట్ల అధికారులు, సిబ్బంది మార్యాదపూర్వాకంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. బుధవారం రోజు వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ దామరగిద్ద పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న ఎస్పీకి స్టేషన్ పోలీస్ అధికారులు పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను తెలుసుకొని పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. 24/7 నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు పోలీస్ శాఖ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తారనే నమ్మకాని, భరోసా కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వా



సాన్ని పెంపొందిచాలి అని ప్రతి ఒక్కరు క్రమ శిక్షణతో విధులు నిర్వహించాలి. ప్రజలకు సామాజిక విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ ఎన్.లింగయ్య, సీఐ శివ శంకర్, ఎస్సై రాజే, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## సార్వత్రిక సమ్మె జయప్రదం



**ప్రజాపక్షం/అచ్చంపేట/కోస్గి:** దేశవ్యాప్తంగా వామపక్షాలు ఇచ్చిన పిలుపు మేరకు సార్వత్రిక సమ్మె పట్టణంలో బుధవారం జయప్రదమైంది. ఈసందర్భంగా కార్మికసంఘాలన్ని ఎంపిపి కార్యాలయం ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి అచ్చంపేట సిపిఐ డివిజన్ కార్యదర్శి పెరుములగోపాల్, ఎఐటియూసి జిల్లా అధ్యక్షుడు సామమల్లేష్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన నాలుగులేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని, కార్మికహక్కులని కాపాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా దేశంలో ఎఐటియూసి అండ ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎఐటియూసి జిల్లాప్రధాన కార్యదర్శి శివ శంకర్, మహిళా సంఘం జిల్లానాయకురాలు తిరుపతమ్మ, వంటకార్మికుల నాయకురాలు జ్యోతి, పార్వతమ్మ, పారిశుద్ధ్య నాయకురాలు మంగమ్మ, నర్సమ్మ పాల్గొన్నారు.




కోస్గిలో బుధవారం 9న కోస్గి ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు సిహెచ్‌సి నుండి శివాజీ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించిన తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నేతృత్వంలో కోస్గి కార్మికుల నిరసన కోస్గి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం కాంట్రాక్టు యూనియన్ సార్వత్రిక సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు చాడాపూర్ శ్రీనివాసులు, ఆసుపత్రి కార్మికుల, సంతోష్ క్రిష్ణ, వెంకటేష్, సంజీవ్, సత్యం, భీమమ్మ, గౌసియబేగం, కిష్టమ్మ, నవీనా లక్ష్మీ పాల్గొన్నారు.

# నాబార్డు ఆధ్వర్యంలో ప్రాంతీయ రుణ అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలపై బ్యాంకులకు, అనుబంధ సంస్థలకు అవగాహన సదస్సు మహబూబ్ నగర్‌లో నిర్వహించబడింది. నాబార్డు సీజీఎం ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలు చాలా అందుబాటులో ఉన్నాయని రైతులకు వీటి మీద అవగాహన కల్పించి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. అలాగే సబ్సిడీ స్కీమ్స్ అన్ని రంగాల వారికి అనగా కూరగాయాల సాగు, డ్రిప్పులు, డ్రోన్లు, సూక్ష్మ, చిన్న తరహా మధ్య తరహా పరిశ్రమలకు ఋణ సదుపాయం ఉందని సబ్సిడీ కూడా అందుబాటులో ఉందని వీటి పై అన్నీ బ్యాంకులకు అవగాహన కల్పించారు. అలాగే గవర్నమెంటు పథకాలైన పిఎంజీపి, పీఎం కుసుమ, అగ్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్, పశు సంవర్ధకమ, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్, సోలార్ ఫెన్సింగ్ స్కీమ్ , ఇతర స్కీమ్ లపై వచ్చే సబ్సిడీ గురించి బ్యాంకు రుణాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు జనరల్ మేనేజర్ గణపతి, డిప్యూటీ జరరల్ మేనేజర్ శ్రీకాంత్ జాంబ్రే, యూబీఐ డిప్యూటీ జనరల్ మేనేజన్ సత్యనారాయణ, జుడీ అగ్రికల్చర్ వెంకటేశ్, జేడీ ఎనిమల్ హస్బెండ్రీ ప్రతాప్, మహబూబ్ నగర్ డీసీసీబీ సీఈఓ పురుషోత్తమ రావ్, నాబార్డు ఏజీఎం ఆర్య రవీంద్రన్, మేనేజర్ పాండురంగ, ఏడీ ఫిషరీస్ రాధా రోహిణీ, డీఆర్‌డిఓ నరసింహులు, ఎల్‌డీఎం భాస్కర్, బ్యాంకు కంట్రోలరస్ సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులు, నాబార్డు ఏజీఎం షణ్ముఖా చారి, మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

# సాంకేతికతతో నేరాల నియంత్రణకు అడ్డుకట్ట

సామాజికభద్రత మనందరి బాధ్యత

జిల్లా ఎస్‌పి వైభవ్ గైక్వాడ్, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

**ప్రజాపక్షం/బిజినేపల్లి :** సాంకేతికతద్వారా నేరాల నియంత్రణకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. బిజినేపల్లి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం జిల్లా ఎస్‌పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి ఎమ్మెల్యే సిసి కెమెరాలు ప్రారంభించారు. ఎన్ఆర్ఐ తిప్పిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో రూ.6లక్షల50వేల రూపాయలతో బిజినేపల్లి తిమ్మాజిపేట మండలాల్లో 29వైర్‌లెస్ సిసి కెమెరాలు ఏర్పాటుచేసినట్లు పోలీసు అధికారులు వివరించారు. ప్రజల సురక్షిత జీవనానికి పోలీసుశాఖ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, ఈసిసి కెమెరాలు భద్రతను మరింత బలోపేతం చేస్తాయన్నారు. సమాజినికి భద్రత కల్పించడంతోపాటు నేరనివారణ, నేరపరిశోధనలో సిసికెమెరాలపాత్ర పోషిస్తున్నట్లు సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు, దాతలు ముందుకురావాలని, ప్రజలభద్రతకు ఇది ఒక నూతన అడుగు అన్నారు. జిల్లా ఎస్‌పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ సామాజిక భద్రత మనందరి బాద్యత ఇదే స్పూర్తితో ముందుకునడిస్తే సామాజిక భద్రత సంకల్పం నెరవేరుతుందని అన్నారు. భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలను ఇదే విధంగా ముందుండి వ్యాపారులు, ప్రజలు నడిపించాలన్నారు. నేటి సాంకేతిక పరి





జ్ఞానంతో నేరాలనియంత్రణ, కేసులచేధనలో సిసి కెమెరాలు పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నేరస్థులు సిసి కెమెరాల నిఘాల్లో ఉన్నారని తెలిస్తే నేరాలకుపాల్పడే అవకాశం తగ్గుతుందన్నారు. ఒక్క సిసికెమెరా వందమమంది పోలీసులతో సమానమని తెలిపారు. రూ.6.50లక్షల రూపాయలు అందించిన ఎన్ఆర్ఐ తిప్పిరెడ్డిరామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటిచైర్మన్ రమణరావు, నాగర్‌కర్నూల్ సిఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐలు శ్రీనివాస్, గోవర్ధన్, గురుస్వామి, హరిప్రసాద్‌రెడ్డి, నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రాంరెడ్డి, వివేక్‌రెడ్డి, శ్రీనివాస్‌బహదూర్, రాంచందర్, మల్లయ్యగౌడ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే పీఆర్‌టియు ధ్యేయం



నారాయణపేట జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్ రెడ్డి

**ప్రజాపక్షం/కృష్ణ:** కృష్ణ మండలంలో మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వై.జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గణేష్ సింగ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మాధవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నరేందర్, ముఖ్య అతిథులుగా వచ్చి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తున్నందున యన్ఎఎస్ 2025 విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన ర్యాంకు సాధించిందని గుర్తు చేశారు. కావున ప్రభుత్వం పెండింగులో ఉన్న 5 డిఏలను, పీఆర్సీ, ఈహెచ్ఎస్ బదిలీలతో కూడిన ప్రమోషన్ ఇవ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దండు శేఖర్, గౌరవ అధ్యక్షులు యన్.శివరాజ్, ప్రధాన కార్యదర్శి యం.ఆర్.అజయ్ అసోసియేట్ అధ్యక్షులు అనిల్‌కుమార్, ఉపాధ్యాక్షులు తిరుమల రావు, కార్యదర్శి వి.రామకృష్ణ, రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు ముదుమాల, గుడెబల్లూరు, మురహరి దొడ్డి, కున్సి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అండగా నిలుద్దాం

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** వృద్ధులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని జిల్లా న్యాయసేవని అన్నారు. హైకోర్టు ఆదేశానుసారం జిల్లాన్యాయసేవ అధికార సంస్థ నాగర్‌కర్నూల్ సెక్రటరీ నసీం సుల్తానా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఓల్డ్ ఏజ్ హోమ్‌ను సందర్శించారు. ఈసందర్భంగా వృద్ధులతో మాట్లాడుతూ వారియొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరిని స్వయంగావారి వివరాలు, వారికి కల్పిస్తున్న వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వృద్ధులకు వండిన ఆహారపదార్థాలను పరిశీలించారు. వంటగదిని, వంటసరుకులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు పి.వెంకటయ్య, వృద్ధాశ్రమ కోఆర్డినేటర్ బి.పద్మ, వృద్ధులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని సబ్‌జైలును జిల్లాన్యాయసేవ అధికారసంస్థ సెక్రటరీ నసీంసుల్తానా సందర్శించారు. ఖైదీలతో వారియోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను వంటగదిని, వంటలను పరిశీలించారు. కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరిండెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# కోస్గి పట్టణ సమగ్రాభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

**ప్రజాపక్షం/కోస్గి:** నారాయణపేట జిల్లాలోని కోస్గి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన, చేపట్టబోయే అభివృద్ధి పనుల కార్యాచరణపై కడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోస్గి మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం పబ్లిక్ హెల్త్, మున్సిపల్ అధికారులతో సమీక్ష జరిపారు. కోస్గి పట్టణ సమగ్ర అభివృద్ధికి రూ.305 కోట్లు మంజూరు కాగా ఆ నిధులతో పట్టణంలో సీసీ రోడ్డు, వీధి దీపాలు, హై మాస్ట్ లైట్లు, జంక్షన్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, చెరువుల సుందరీకరణ తదితర అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఆయా పనులపై కలెక్టర్



అధికారులతో చర్చించారు. ముఖ్యంగా కోస్గి పట్టణంలో చేపట్టే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (మురుగు నీటి వ్యవస్థ) పనులపై కలెక్టర్ పబ్లిక్ హెల్త్, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, ఎంపీడీవోలతో సుదీర్ఘంగా చర్చించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని మూడు జోన్లుగా విభజించి చేపడుతున్నట్లు పబ్లిక్ హెల్త్ ఈ ఈ విజయ్ భాస్కర్ గూగుల్ మ్యాప్‌తో కోస్గి పట్టణ స్వరూపం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించే మూడు జోన్ల గురించి చిత్ర పటం ద్వారా కలెక్టర్‌కు క్లుప్తంగా వివరించారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఇంజనీర్ జ్ఞానేశ్వర్, ఎంపీడీవో శ్రీధర్, గ్రంథాలయ చైర్మన్ల వార్ల విజయకుమార్, మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, మేనేజర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో ప్రసవం... తల్లీ బిడ్డ క్షేమం

**ప్రజాపక్షం/వీపనగండ్ల :** ప్రసవ వేదనతో బాధపడుతున్న ఓ మహిలను 108 అంబులెన్స్ వాహనంలో వీపనగండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే అంబులెన్స్‌లో మహిళా సుఖ ప్రసవం జరిగిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామానికి చెందిన జ్యోతికి పురిటి నొప్పులు రావడంతో కాన్పు కోసం ఆసుపత్రికి తీసుకువెళ్లడానికి 108 అంబులెన్స్ వాహనానికి కుటుంబ సభ్యులు సమాచారం అందించారు. వీపనగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న 108 అంబులెన్స్ సమయానికి లేకపోవడంతో చిన్నంబావి నుండి వచ్చిన 108 అంబులెన్స్ వాహనంలో ప్రసవ వేదనతో బాధపడుతున్న మహిళను వీపనగండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువస్తుండగా మార్గమధ్యంలోనే మహిళకు సుఖ ప్రసవం జరిగి పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చినట్లు టెక్నీషియన్ సాయికుమార్, పైలెట్ రవికుమార్ తెలిపారు. అనంతరం మహిళను పుట్టిన బిడ్డను ఆసుపత్రిలో చేర్చినట్లు వారు తెలిపారు. 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మందులు మింగి ఆసుపత్రి పాలైన చిన్నారి

**ప్రజాపక్షం/వీపనగండ్ల :** జ్వరంతో బాధపడుతున్న ఓ చిన్నారి ఇంట్లో ఉన్న మందులను ఎక్కువగా మింగటంతో ఆపస్మారక స్థితిలోకి వెళ్లడంతో ఆసుపత్రి పాలైన ఘటన ఉమ్మడి మండలంలో చోటు చేసుకుంది. ఉమ్మడి చిన్నంబాయి మండల పరిధిలోని పెద్దమారురు గ్రామానికి చెందిన గంగన్న రాధాల కూతురు దీక్షిత చిన్నంబావిలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతుంది. గత నాలుగు రోజుల క్రితం పాఠశాలలో జ్వరం రావడంతో ఆ అమ్మాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సమాచారం అందించి ఇంటికి పంపించారు. ఇంటి వద్ద జ్వరంతో బాధపడుతున్న దీక్షిత తాను ఏ మందులు వేసుకోవాలని ఇంటి బయట పనిలో ఉన్న తల్లిని అడగగా పలాన చోట టాబ్లెట్లు ఉన్నాయని అవి వేసుకోవాలని చెప్పడంతో దీక్షిత జ్వరం టాబ్లెట్‌తో పాటు అక్కడే ఉన్న మరికొన్ని మందులు వేసుకోవడంతో పస్మారక స్థితిలోకి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు వెంటనే 108 వాహనానికి సమాచారం అందించి చికిత్స నిమిత్తం వీపనగండ్ల ఆసుపత్రికి తీసుకువచ్చారు. చిన్నారి దీక్షితకు ఆసుపత్రి సిబ్బంది ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్సకు అంబులెన్స్‌లో వనపర్తి ఆసుపత్రికి తరలించారు.


ఖమ్మం


భూపాలపల్లి...


నిర్మల్...


కొత్తగూడెం...



మేడ్చల్...



జగిత్యాల...

# కదంతొక్కిన కార్మికలోకం

## సార్వత్రిక సమ్మె సంపూర్ణం, ప్రశాంతం


వరంగల్...

**ప్రజాపక్షం/ఖమ్మం :** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతు సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు మేరకు బుధవారం జరిగిన సార్వత్రిక సమ్మె ఉమ్మడి ఖమ్మంజిల్లాలో సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది. బంద్ సందర్భంగా సిపిఐ, సిపిఎం, సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్, సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ, ఎఐటియుసి, సిఐటియు, ఐఎన్‌టియుసి, టియుసిఐ, బిఆర్‌టియు తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అగ్రభాగాన సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మినారాయణ, తోట రామాంజనేయులు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, టియుసిఐ నాయకులు కె.రామయ్య నేతృత్వం వహించారు.

**మంచిర్యాల :** 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని మంచిర్యాలలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల దాసు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భోపాల్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి టి శ్రీనివాస్, టియుసిఐ జిల్లా కార్యదర్శి దేవరాజ్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఖలీందర్ ఆలీఖాన్, ముస్కె సమ్మయ్య, మిట్టపల్లి పౌలు, దాగం మల్లేష్, రేగుంట చంద్రశేఖర్, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి తోకల సరస్వతి, రామ, సురేఖ, అరుణ, కుసుమ పాల్గొన్నారు.

**హనుమకొండ :** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లు రద్దు అయ్యేంత వరకు ఉద్యమాలు ఆగవని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి హంస రెడ్డి, సిపిఐ(ఎంఎల్) జిల్లా నాయకులు గంగుల దయాకర్, ఆర్ఎస్‌పీ జిల్లా నాయకులు కౌడగాని శివాజీ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో సార్వత్రిక సమ్మెకు మద్దతుగా వామపక్ష పార్టీల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం కలెక్టరేట్ వద్ద మహాధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అదరి శ్రీనివాస్, ఎన్ఎ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కర్రె లక్ష్మణ్, జక్కు రాజ్ గౌడ్, నాయకులు బత్తిని సదానందం, నేదునూరి వెంకట్రాజం, కొట్టేపాక రవి, నేదునూరి రాజమౌళి, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, ధర్ముల రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ అర్బన్ :** జాతీయ సార్వత్రిక సమ్మె పిలుపుమేరకు నిజామాబాద్ జిల్లా జెఎసి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం వద్ద సభ జరిపి, ధర్నా చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జిల్లా సహాయ కార్యదర్శి అనిల్, సిఐటియు జిల్లాకార్యదర్శి నూర్జహాన్, టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడారు. సమ్మెలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు, సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య పాల్గొన్నారు.

**పెద్దపల్లి:** కార్మిక చట్టాలను కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, సింగరేణి కాంట్రాక్టు కార్మికులు దేశవ్యాప్త సార్వత్రికసమ్మెలో పాల్గొనారని సింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. సార్వత్రిక సమ్మె సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించిన అనంతరం ఆ యన తుమ్మల రాజారెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, పి.ధర్మపురి, కట్ల విశ్వనాథంతో కలిసి మాట్లాడారు.

**సూర్యాపేట:** కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోడి ప్రభుత్వానికి గద్దె దించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఎఐటియుసి జిల్లా ఆఫీస్ నుండి కొత్త బస్టాండ్ వరకు ఆశావర్కర్లు, టైలరింగ్‌యూనియన్, రిక్షా కార్మికులు, సివిల హమాలీ యూనియన్, కార్మికులు, యువజన సంఘం నాయకులు, ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఎఐటియుసి ప్రాంతీయ అధ్యక్షులు దంతాల రాంబాబు, ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, నాయకలు పెంద్ర కృష్ణ, ధీకొండ శ్రీనివాస్, శ్రీకాంత్, బూర సైదులు, పున్నం రమేష్, ధీకొండ రవి, వాడపల్లి వెంకన్న, ఆశావర్కర్లు కవిత, అరుణ, హుస్సేన్, గోవర్ధనమ్మ, రాధ, సైదమ్మ పాల్గొన్నారు.

**వరంగల్ :** కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఎఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్ కార్మిక రైతు సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ నుండి వరంగల్ చౌరస్తా వరకు మహా ర్యాలీని నిర్వహించారు. ర్యాలీకి సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, న్యూడెమోక్రసీ పార్టీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు, రైతు సంఘాల నాయకులు సోమిడి శ్రీనివాస్, సుధమల్ల భాస్కర్ సంఘీబావం తెలిపారు. కార్యక్రమంలో ఎఐటియూసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకుబ్, సహాయ కార్యదర్శి గుండె భద్రి సుంచు జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్ :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కరీంనగర్ జిల్లాలో విజయవంతమైంది. జిల్లా కేంద్రంలో తెలంగాణ చౌరస్తా నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సమ్మెలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు బుచ్చన్న యాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శులు రామ్మోహన్ రావు, వామన్ రావు, బ్యాంకింగ్ నాయకులు వెల్దండి దామోదర్, నిఖిల్, మెడికల్స్ సేల్స్ రిప్రజెంటేవ్స్ రాష్ట్ర అధ్యక్షుడు చీకోటి శ్రీధర్, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు, హరిత బయో ప్రొడక్ట్స్ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మడిపల్లి మహేందర్, హమాలీ యూనియన్ అధ్యక్షుడు సతీష్, రైల్వేహమాలీ కాశెట్టి లక్ష్మయ్య, దాసరి ప్రభాకర్, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు రాజేందర్, ఆర్టీసీ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు పోశయ్య, మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ నాయకులు బుర్ర మంజుల, ఆటో యూనియన్ నాయకులు రాజేందర్, సంపత్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాములు, ఎల్లయ్య తదితరులున్నారు.

**ఆదిలాబాద్ :** కార్మిక చట్టాలను కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సమ్మె ఆదిలాబాద్ జిల్లాలో విజయవంతం అయింది. సమ్మెలో ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్, నాయకులు దేవేంధర్, రాజు, కాంతరావు తదితరులు పాల్గొన్నారు.


తాండూరు..

**జయశంకర్ భూపాలపల్లి :** కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదాని, అంబానీలకు దేశ సంపదను బడా పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకే నాలుగు నల్ల లేబర్ కోడ్ లను తెచ్చిందని జాతీయ సంఘాల జెఎసి నాయకులు కొరిమి రాజ్ కుమార్, మధుకర్ రెడ్డి, బడితల సమ్మయ్య, కంపేటి రాజయ్య లు ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన దేశవ్యాప్త సమ్మె భూపాలపల్లి జిల్లాకేంద్రంలో విజయవంతంగా ముగిసింది. భూపాలపల్లి ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లు, ఏరియా హాస్పిటల్, వర్క్ షాప్‌లలో సమ్మె విజయవంతంగా కొనసాగింది. జెఎసి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాతంగి రామచందర్, గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, గంగ సరపు శ్రీనివాస్ మధు గాని విజేందర్, ఆసిఫ్ పాషా, జోగబుచ్చయ్య, బందు సాయిలు, కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, జిల్లా సమితి నాయకులు క్యాతరాజ్ సతీష్, కొరిమి సుగుణ, నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, మండల కార్యదర్శి కుడుదల వెంకటేష్, వెలిశెట్టి రాజయ్య పాల్గొన్నారు.

**నల్లగొండ :** కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన సమ్మెతో కేంద్ర ప్రభుత్వానికి కను విప్పు కలగాలని వెంటనే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతు సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు మేరకు బుధవారం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్‌రెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మొయినుద్దీన్, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకట్‌రెడ్డి, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్, దండంపల్లి సత్తయ్య, ఎఐటియుసి జిల్లా కోశాధికారి దొనకొండ వెంకటేశ్వర్లు, పి.వెంకట్‌రావు, అవుట రవీందర్ , సుంకిశాల వెంకన్న, బొంగురాల ఈశ్వర్ ,అలీముద్దీన్ ,మిట్టపల్లి నందం శ్యామ్‌సుందర్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం నుండి గాంధీ చౌరస్తా మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అధ్యక్షుడు అజ్జ వేణు, సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పంతం రవి, మీసం లక్ష్మణ్, సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, రామయ్య ఐఎన్టిసి గొట్టె రుక్మిణి, గోనెల్లప్ప,ఆకుల రాములు,జిందం ప్రసాద్, సోమిశెట్టి దశరథం, వెంగళ శ్రీనివాస్ సజిత పాల్గొన్నారు.

**నిర్మల్ టౌన్ :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎఐటియూసి ఆధ్వర్యంలో భగత్ సింగ్ భవన్ నుంచి ఆర్‌డిఓ కార్యాలయం వరకు కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ ఆచారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్ల రాజన్న మాట్లాడారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర నాయకులు శ్రీనివాస చారి, నిర్మల్ జిల్లా కార్యదర్శి బుక్యా రమేష్, అధ్యక్షుడు పద్మకుమారి, నాయకులు ఎస్.లక్ష్మి, వి.మహేందర్, కిరణ్, గంగామని, కిషన్, పోశెట్టి, రాజన్న, రాజు, భూమేష్, రమేష్ కార్మికులు పాల్గొన్నారు.

**తొర్రూరు :** సార్వత్రిక సమ్మెలో భాగంగా పట్టణ కేంద్రంలో కార్మికులు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్ మానవహారం నిర్వహించారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఓమ బిక్షపతి, సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్, ముంజంపల్లి వీరన్న, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు వెంకటాచారి, ఎఐకెఎస్ జిల్లా సహాయకార్యదర్శి ఉడుగుల లింగన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రామచంద్రు పాల్గొన్నారు.

**పిట్లం :** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఎఐటీయుసి ఆధ్వర్యంలో బుధవారం కామారెడ్డి జిల్లా పిట్లంలో సార్వత్రిక ఒకరోజు సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు బుర్రెం బాలరాజ్ మాట్లాడారు. అనంతరం బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కిరణ్మయికు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్ రాములు, శంకర్ పాల్గొన్నారు.

**కొత్తగూడెం టౌన్ :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా హక్కులను కాలరాస్తూ పాలనా సాగిస్తోందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు అన్నారు. కేంద్రప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేఖ విధానాలు, కార్మికచట్టాల సవరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు, ఫడరేషన్ల ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటీ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులు బుధవారం స్వచ్ఛందంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా పట్టణంలోని ఓల్డ్ డిపో సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ, ఎఐటియుసి నాయకులు నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్రకుమార్, కంచర్ల జమలయ్య, వంగ వెంకట్,గెద్దాడ నగేష్, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, రమణమూర్తి పాల్గొన్నారు.

**మేడ్చల్ :** మేడ్చల్ జిల్లాలో బుధవారం దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె నేపథ్యంలో కార్మిక లోకం కదలింది. జీడిమెట్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఎఐటియుసి, సిఐటియుసి, టియుసిల బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసూఫ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు అశోక్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు కె.స్వామి. సిఐటియు మండల కార్యదర్శి కె.లక్ష్మణ్, ఎఐటియుసి నేతలు నరసింహారెడ్డి, సాయిలు, సదానంద్, బక్కరి మల్లేష్, శ్రీనివాస్, సుంకిరెడ్డి, మహేందర్, కనకయ్య, చంద్రకాంత్, భీమేష్,జార్గ్ పాల్గొన్నారు. మల్లాపూర్‌లో ఎఐటియుసి, సిపిఐ, ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్ర, సిపిఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి.సత్యప్రసాద్, ఎఐటియుసి నేతలు గిరిబాబు, గడ్డం ప్రతాప్, రమేష్, నర్సింహారావు, సిపిఐ నేతలు రమణయ్య, రాము, శేఖర్, అజీమ్, పాషా, సమీర్, రాజు పాల్గొన్నారు.

**షాబాద్ :** రైతులను, కార్మికులను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. బుధవారం సార్వత్రిక సమ్మెలో భాగంగా చేవెళ్ల మండల కేంద్రంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో హైదరాబాద్ – బీజపూర్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ప్రభలింగం, కౌన్సిల్ సభ్యులు సుధాకర్, సుభాన్ రెడ్డ, కార్యదర్శులు, సత్తి రెడ్డి, శ్రీనివాస్, సుధీర్, శ్రీశైలం, మక్బుల్, అంజయ్య, వడ్ల మంజుల, మీనాక్షి, గోపాల్ రెడ్డి, ప్రభాకర్, యాదగిరి, లలిత పాల్గొన్నారు.

**జనగామ :** జనగామలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల పిలుపు మేరకు ఎఐటియుసి, సిఐటియు, బిఆర్‌టియు ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో కార్మికుల పెద్ద ఎత్తున మహా ప్రదర్శన నిర్వహించారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు వేముల నర్సింగం అధ్యక్షత వహించగా ఎఐటియుసి గౌరవాధ్యక్షులు, జనగామ మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు చామకకూర యాకుబ్, మరికుక్కల సాయిలు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చందు పాల్గొన్నారు.

**జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లాలో కార్మిక, ఉద్యోగవర్గం ర్యాలీ నిర్వహించారు. ఎఐటియుసి నాయకులు ఎం.డి.ముక్రం, సూతరి రాములు, సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సూరెష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల సురేష్ పాల్గొన్నారు.

**తాండూర్ :** ఎఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో మున్సిపాల్ కార్మికులు జిల్లా నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి పండిత్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి రవీందర్, నాయకులు గోపాల్, మనీర్, సిపిఐ పివిల్ జనరల్ సెక్రెటరి దస్తప్ప, మీనాజుద్దీన్, అశోక్, నర్సిములు, అబ్దుల్లా, వేంకటప్ప, దేవి, విజయలక్ష్మి , పెన్నా దస్తప్ప పాల్గొన్నారు.

**కొత్తగూడెం సింగరేణిలో...** కార్మిక సంఘాల జెఎసి పిలుపు మేరకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఎఐటియుసి, ఐఎన్టీయూసీ, సీఐటీయూ, టీబీజీకేఎస్, ఇఫ్టు నాయకులు పాల్గొని ప్రసంగించారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తరపున యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదశి ఎస్‌వి. రమణ మూర్తి, ఎఐటియుసి, సిపిఐ పక్షాన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబిర్ పాషా, కె.జమలయ్య తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ...


రాజన్న సిరిసిల్ల...


తొర్రూర్...


కామారెడ్డి...


షాబాద్...


జనగామ..



సూర్యాపేట...


కొత్తగూడెం సింగరేణి...


కరీంనగర్...


ఆదిలాబాద్...


మంచిర్యాల...


హన్మకొండ..



నిజామాబాద్...



పెద్దపల్లి...

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com